: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
తిరుపతి
Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

2-8-2026
ఆదివారం
సంపుటి: 32
సంచిక: 183
పేజీలు: 10+4
వెల: 8.00



భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఓవర్‌వ్యూ

# ఉత్తరాంధ్ర ఇక ఉత్తమాంధ్ర

## ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణం సఫలం

### భోగాపురం విమానాశ్రయంతో కొత్త దిశ

### వంశధార, గోదావరి నదులను అనుసంధానిస్తాం: సిఎం చంద్రబాబు

**భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశదిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారంచుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్యసమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జిఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, ప్రస్తుతం కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు >>2



# వికసిత్ ఆంధ్ర సాకారం

## అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోడీ

## నాడు కొబ్బరికాయ కొట్టాం నేడు గుమ్మడికాయ కట్టాం..

### భోగాపురం ఎయిర్‌పోర్టుపై సిఎం చంద్రబాబు

## చంద్రబాబు కృషితో పెట్టుబడుల వెల్లువ - ప్రధాని ప్రశంస

**భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సిఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, >>2



శనివారం భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీకి బొబ్బిలి వీణను బహూకరిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రులు రామ్మోన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, గవర్నర్ అబ్దుల్ నజీర్, డి.సిఎం పవన్, మంత్రి లోకేష్ తదితరులు

## సెమి కండక్టర్ యూనిట్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన

**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్ తయారీ రంగానికి చిరునామాగా మార్చే క్రమంలో మరో ప్రతిష్టాత్మక అడుగు పడింది. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆసిప్) సంస్థ, దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కో లిమిటెడ్ భాగస్వామ్యంతో జిల్లాలో ఆనందపురం >>2

# వృద్ధి ఇంజిన్‌గా ఏపి

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి 'భోగాపురం' లాంచ్‌ప్యాడ్

### ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు భేష్: ప్రధాని మోడీ

### రూ. 18 వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**విశాఖపట్నం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, స్వర్ణాంధ్ర - వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు నేటి రోజు ఎంతో కీలకమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి, శ్రీకూర్మం కూర్మనాథస్వామి, పైడితల్లి అమ్మవారికి నమస్కారాలు తెలుపుతూ ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని, విమానాశ్రయం ప్రారంభంతో పాటు రాష్ట్రంలో సుమారు రూ.18 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. భోగాపురం విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరుపెట్టడం ఆనందంగాఉందని పేర్కొన్న మోడీ, ఉత్తరాంధ్ర యువతకు ఈ >>2

## మోడీ విధానం 'నేషన్ ఫస్ట్' -సిఎం చంద్రబాబు

**భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రపంచం ఐటీ నుంచి ఎఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోడీ లాంటి సమర్థ నాయకుడు అవసరం ఉందని సిఎం అన్నారు. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నాలుగో స్థానానికి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు మోడీనేనని అన్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతన్న యుద్ధాల వల్ల భారత దేశంపై ఆ ప్రభావం పడకుండా చూడడంలో ప్రధాని మోడీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో.. భారత దేశానికి మోడీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని.. ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్ట కాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోడీఒక్కరి వల్లే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి >>2



## ఎగతాళి చేసినవారి నోటికి తాళం - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్ర బస్సు రాని చోట ఎయిర్‌బస్సా అని ఎగతాళి చేసిన వారికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణమే గట్టి సమాధానం" అని అన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో మూడు పార్టీల కూటమి ఏర్పడాలని తాను పట్టుదలగా కృషి చేసిన కారణం అభివృద్ధేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి భారీ పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు పేరు విమానా >>2



## మోడీ, చంద్రబాబు విజన్‌కు నిదర్శనం - మంత్రి నారా లోకేష్

**భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, "ఎర్రబస్సు రాని ఊరికి విమానాశ్రయం ఎందుకని ప్రశ్నించిన వారికి భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయమే సమాధానం. ఎర్రబస్సు రాదన్న చోట ఎయిర్‌బస్సు వచ్చింది.. ఇదే ఉత్తరాంధ్ర దెబ్బ" అని అన్నారు. ఇది కేవలం ఒక విమానాశ్రయం ప్రారంభం మాత్రమే కాదని, ప్రధాని మోడీ 'వికసిత్ భారత్' సంకల్పం, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ కలిసిన చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ విమానాశ్రయం కీలక మలుపు అవుతుందని, రైతుల త్యాగం, కార్మికుల కష్టం, ప్రభుత్వ >>2

## రైతు బజార్లలో చౌక బియ్యం

**విజయవాడ.ఆగస్టు 1.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం నిత్యావసరాలను తక్కువ ధరలకే అందుబాటులోకి తెచ్చేందుకు పలు నిర్ణయాలు తీసుకుంటోంది. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు భారీగా పెరగటంతో.. సామాన్యులకు రిలీఫ్ ఇచ్చేలా కొత్త విధానం అమలు చేయనుంది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లలో తక్కువ ధరలకే బియ్యం అమ్మకాలు ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరకు బియ్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం డిసైడ్ అయింది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైస్ మిల్లర్ల ప్రతినిధులతో చర్చలు జరిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను >>2

## ఎపి అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం

### కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



**విజయనగరం(భోగాపురం) ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఎపికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై ప్రధాని నరేంద్ర మోడీకి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు పర్యటించడం నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భోగాపురంలో నిర్మించిన అత్యాధునిక అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారనుందని శ్రీనివాస వర్మ అన్నారు. సుమారు రూ.5,000కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ విమానాశ్రయం రాబోయే రోజుల్లో లక్షలాది మంది ప్రయాణికులకు సేవలు అందించ >>2

# ఉధృతంగా గోదావరి

### ధవళేశ్వరం వద్ద తొలి ప్రమాద హెచ్చరిక

### 12.60 అడుగులకు చేరిన నీటిమట్టం

### కోనసీమ లంక గ్రామాలకు రాకపోకలు నిలిపివేత



శనివారం ధవళేశ్వరం వద్ద ఉధృతంగా గోదావరి

**రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు1(ప్రభాత వార్త):** ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో గోదావరి నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. భద్రాచలం నుంచి భారీ వరద ప్రవాహం ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి చేరుతుండటంతో గోదావరి ఉధృతి మరింత పెరిగింది. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు తొలి ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం 12.60 అడుగులకు చేరుకుంది. బ్యారేజీకి వస్తున్న భారీ వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని దిగువకు 10,94,162 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. పరిస్థితిని బట్టి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశమూ ఉందని వెల్లడించారు. గోదావరి ఉధృతి కారణంగా కోనసీమ జిల్లాలోని పలు లంక గ్రామాలతో భూసంబంధ రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరద ఉధృతికి కాజ్‌వేలు నీట మునగడంతో కొన్ని చోట్ల దెబ్బతిన్నాయి.

దీంతో లంక గ్రామాల ప్రజలు అత్యవసర అవసరాల కోసం బోట్ల ద్వారానే ప్రయాణాలు సాగిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరే అవకాశం ఉండటంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, విపత్తు నిర్వహణ శాఖల అధికారులు సంయుక్తంగా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచారు. సహాయక శిబిరాలు, ఆహారం, తాగునీరు, వైద్య సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్దకు వరదను వీక్షించేందుకు ప్రజలు, పర్యాటకులు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని పోలీసులు హెచ్చరించారు. సెల్ఫీలు, వీడియోలకోసం బ్యారేజీపైకి వెళ్లడం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. గోదావరిలోస్నానాలు, చేపల వేట, పడవ >>2

## డిప్యూటీ స్పీకర్‌పై సిబిఐకి ఫిర్యాదుచేసిన మాజీ ఐపిఎస్

**విజయవాడ,ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనసభ డిప్యూటీ స్పీకరు రఘురామపై మాజీ ఐపిఎస్ అధికారి పివి సునీల్ కుమార్ సిబిఐకి ఫిర్యాదు చేసారు, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కోరిన రికార్డుల విషయంలో రఘురామకృష్ణరాజు తనను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారని, తనప్రాణాలకు ముప్పుఉందని మాదల శ్రీనివాస్ అనేవ్యక్తి పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఓ పత్రికలో వచ్చినకథనాన్ని సునీల్‌కుమార్ తన ఫిర్యాదులో ప్రస్తావించారు. వేల కోట్ల రూపాయల ఆర్థిక నష్టానికి సంబంధించిన రెండు సిబిఐ కేసుల నేపథ్యంలో ఈ సంఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించాలని ఆయన పేర్కొన్నారు. 2019లో నమోదైన కేసులో రూ.947.71 కోట్లు, 2021 నాటి మరో కేసులో రూ.237.84 కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం >>2



# ఏవియేషన్ హబ్‌గా ఉత్తరాంధ్ర

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయనగరం,ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఒకప్పుడు అవకాశాల కోసం ప్రపంచం వైపు ఉత్తరాంధ్ర చూసేదని.. ఇప్పుడు ప్రపంచం మనవైపు చూసేలా భోగాపురం విమానాశ్రయం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం ప్రధాని మోడీ చేతుల మీదుగా జరిగిన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు నాయుడు, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లతో పాటుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత విమానాశ్రయానికి చేరుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి ప్రధాని మోడీకి స్వాగతం పలికారు. విమానాశ్రయం పరిసరాలను, టెర్మినల్ భవనాన్ని చూపించి.. అందులోని విశేషాలను వివరించారు. అతిథుల ప్రసంగాల అనంతరం వేదికపై నుండే భోగాపురంతో పాటు 18వేల కోట్ల నిధులతో వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలను చేశారు. అనంతరం ప్రారంభోత్సవ వేదికపై అతిథులతో కలసి రామ్మోహన్ నాయుడు భాగస్వామ్యం అయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. ఏడాదికోమారు, పుష్కరానికి ఒకసారిజరిగే వేడుకకాదు ఇదిఅని.. యుగానికి ఒకసారి జరిగే పండగఅని రామ్మోహన్ నాయుడు అన్నారు. అవకాశాలనిధి.. భోగా పురం విమానాశ్రయం.. ప్రధాని మోడీ చేతుల >>2

## రాష్ట్రానికి పన్నువాటా రూ. 4,597 కోట్లు విడుదల

**విజయవాడ,ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాల ఆర్థిక స్థితిని మరింత బలపరిచేందుకు, మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులకొరత లేకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర పన్నుల వాటా కింద దేశంలోని అన్ని రాష్ట్రాలకు కలిపి ఒక్కసారిగా రూ.1,09,019 కోట్లను విడుదల చేసింది. పన్నుల వాటా కింద ఏపీకి రూ. 4,597 కోట్లు విడుదలయ్యాయి. తెలంగాణ రాష్ట్రానికి రూ. 2,370 కోట్లు కేటాయించారు. మూలధన వ్యయం పెంచడానికి, >>2



శనివారం ప్రధాని భోగాపురం రాక సందర్భంగా ధింసా స్వాగత నృత్యం దృశ్యం



కళాత్మకంగా రూపొందించిన భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఇన్నర్ వ్యూ



శనివారం భోగాపురంలో ప్రధాని మోడీకి వీడ్కోలు పలుకుతున్న మంత్రి లోకేష్

## మోడీ విధానం 'నేషన్ ఫస్ట్'

>> చెప్పారు. మోడీని విమర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి... దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోడీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుణ్ని చూడలేదని, 'రైట్ టైమ్... రైట్ ప్లేస్... రైట్ మ్యాన్' మోడీయేనని వ్యాఖ్యానించారు.

## పెట్టుబడుల వెల్లువ

>> రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్‌లో కీలక భాగస్వాములుగా ఉన్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. పెట్టుబడులు-ఉపాధి-అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఎపిలో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకు పోతోందని ప్రధాని మోడీ ప్రశంసించారు.

## చౌక బియ్యం

>> ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ధరకే బియ్యాన్ని విక్రయించేలా ప్రభుత్వానికి సహకరిస్తామని ఆయనకు మిల్లర్లు హామీ ఇచ్చారు. బిపిటి, కెన్‌ఎమ్ స్టీమ్ రైస్ కేజీ రూ.52, ముడి బియ్యం కెజి రూ.50 చొప్పున విక్రయించాలని ధరలను ఖరారు చేసారు. రాష్ట్రవ్యాప్తంగా 130 రైతు బజార్లు, మరో 500 ప్రత్యేక విక్రయ కేంద్రాల ద్వారా నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## సిబిఐకి ఫిర్యాదుచేసిన మాజీ ఐపిఎస్

>> చేశారనే ఆరోపణలపై రఘురామపై సిబిఐ కేసులు నమోదయ్యాయని సునీల్ కుమార్ తెలిపారు. ఈ కేసుల దర్యాప్తు కొనసాగుతుండగా, సాక్షులను ప్రభావితం చేయడం, రికార్డులను మాయం చేయడం వంటివి దర్యాప్తు సమగ్రతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో చంద్రబాబుతో పాటు ఇతర నేతలపై అవినీతి ఆరోపణలతో కేసులు నమోదు చేసిన సమయంలో సునీల్ కుమార్ సిఐడి చీఫ్‌గా ఉన్నారు. 2024లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన్ను ప్రాధాన్యం లేని పోస్టుకు బదిలీ చేశారు. ఆ తర్వాత ఆయన సర్వీసు నుంచి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు.

## రూ. 4,597 కోట్లు విడుదల

>> సంక్షేమ కార్యక్రమాలను నిరంతరాయంగా అమలు చేయడానికి ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని కేంద్రం తెలిపింది. అనుకున్న రోజుకంటే ముందే ఈ అదనపు వాటాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాల వద్ద తగినంత నిధుల లభ్యత పెరిగి, అభివృద్ధి ప్రాజెక్టులు మరియు సంక్షేమ పథకాలు మరింత వేగంగా ముందుకు సాగే అవకాశం కలుగుతుంది.

## వివేకానంద ఆశయాల సాధనకు యువత ముందుకు రావాలి - ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు

### మైసూరులో వివేక స్మారకాన్ని ప్రారంభించిన ప్రధాని

**మైసూరు, ఆగస్టు 1:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం కర్ణాటకలోని మైసూరులో స్వామి వివేకానంద సాంస్కృతిక యువజన కేంద్రంవివేక స్మారకను ప్రారంభించారు. రామకృష్ణ మిషన్ బోధనలు తన జీవితంపై ఎంతో ప్రభావం చూపాయని, సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన తన ప్రయాణం నుంచి ప్రధానమంత్రి పదవికి చేరుకునే వరకు రామకృష్ణ మిషన్ విలువలు తనకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. మైసూరు పవిత్ర భూమిపై అపూర్వమైన ఆధ్యాత్మిక శక్తిని చవిచూస్తున్నానని అన్నారు. మైసూరును భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చిరస్మరణీయ కేంద్రంగా అభివర్ణించిన ప్రధాని, రాజప్రాసాదాలు, ఉత్సవాలు, చారిత్రక వారసత్వాన్ని ఈ నగరం ఎంతో గొప్పగా పరిరక్షించిందని కొనియాడారు. భారతీయ సంస్కృతి ఈ నగరం లోని ప్రతి అణువులోనూ ప్రతిబింబిస్తోందని అన్నారు. వివేకానందకు మైసూరు మహారాజు అందించిన ప్రోత్సాహం చిరస్మరణీయంస్వామి వివేకానంద జీవితంలోని ఓ చారిత్రక ఘట్టాన్ని ప్రధాని గుర్తు చేశారు. సుమారు 130 ఏళ్ల క్రితం ప్రపంచానికి అంతగా పరిచయం లేని యువ సన్యాసిగా ఉన్న సమయంలో మైసూరు మహారాజు ఆయన ప్రతిభను గుర్తించి అండగా నిలిచారని తెలిపారు. అనంతరం అమెరికాలో ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి పొందిన తర్వాత కూడా స్వామి వివేకానంద ఆ సహకారాన్ని కృతజ్ఞతతో గుర్తు చేసుకున్నారని చెప్పారు.ఒక సాధకుడిని అతని సాధన దశలో గుర్తించి ప్రోత్సహించే వ్యక్తి, అతని విజయానికి భాగస్వామి అవుతాడని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇతరుల కోసం జీవించడమే నిజమైన జీవితంస్వామి వివేకానంద బోధించిన "ఇతరుల కోసం జీవించేవారే నిజంగా జీవిస్తారు" అనే సిద్ధాంతాన్ని ప్రస్తావించిన ప్రధాని, అదే భావజాలంతో రామకృష్ణ ఆశ్రమం శతాబ్దకాలంగా విద్య, వైద్యం, ప్రకృతి విపత్తుల సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు. కొత్తగా ప్రారంభమైన వివేక స్మారక యువతలో దేశభక్తి, సేవా భావాన్ని పెంపొందించే కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలను, పేదల సంక్షేమాన్ని జీవిత లక్ష్యంగా భావించే యువతను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని నడిపిస్తున్న భారత యువశక్తిస్వామి వివేకానంద కాలంలో బానిసత్వంలోఉన్న భారత యువత, నేడు ప్రపంచ అభివృద్ధికి నాయకత్వం వహిస్తున్నారని ప్రధాని అన్నారు.

# వృద్ధి ఇంజిన్‌గా ఎపి

>> విమానాశ్రయం రన్‌వే, లాంచ్‌ప్యాడ్‌లా మారి అభివృద్ధికి కొత్త అవకాశాలు కల్పిస్తుందని అన్నారు.గతంలో దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 166కు పెరిగిందని, ఉడాన్ పథకం ద్వారా సామాన్య ప్రజలకు కూడా విమాన ప్రయాణం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.కేంద్రం కోస్టల్ ఎకనామిక్ కారిడార్, బ్లూ ఎకానమీ, పోర్టుల ఆధునీకరణ, జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, పిఎం గతిశక్తి మాస్టర్‌ప్లాన్ వంటి కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశ అభివృద్ధిలో కీలక రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. విశాఖ-రాయపూర్ ఎక్స్‌ప్రెస్‌వే, మూలపేట, రామాయపట్నం పోర్టులు, రూ.1 లక్ష కోట్లతో రైల్వే ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని వివరించారు.విశాఖలో సెమీకండక్టర్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయడం, గూగుల్ డేటా సెంటర్‌తో పాటు అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం రాష్ట్ర యువతకు భారీ ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. నక్కపల్లిలో దేశంలోనే అతిపెద్ద ఫార్మా పార్కు ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోందని, రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులు రానున్నాయని తెలిపారు.డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని రెండింతల వేగంతో ముందుకు తీసుకెళ్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ప్రధాని కొనియాడారు.గత మూడు సంవత్సరాల పర్యటనల్లో ఆంధ్రప్రదేశ్‌లో రూ.2 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు గుర్తు చేసిన మోదీ, పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి, ఎగుమతులు, ఉపాధి పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ఆసియాలోనే కీలక ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, నేడు ప్రారంభించిన అన్ని ప్రాజెక్టులు స్వర్ణాంధ్ర - వికసిత్ భారత్ సంకల్ప సాధనలో మైలురాయిగా నిలుస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్ర ఇక ఉత్తమాంధ్ర

>> ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగా పురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఉత్తరాంధ్రకే వలస వచ్చే రోజులొచ్చాయి..**

ప్రధాని మోడీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోడీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సిఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 యేళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార-గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్‌ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రధాని చేతుల మీదుగానే పోలవరం... అమరావతి..**

విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోడీకి సిఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

## కేంద్రం పూర్తి సహకారం

>> నందని తెలిపారు. విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్రలో పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయనిఅన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే వ్యవసాయ, ఆక్వా, వాణిజ్య ఉత్పత్తులను దేశ, విదేశీ మార్కెట్లకు వేగంగా తరలించేందుకు విమానాశ్రయం కీలకమైన రవాణా కేంద్రంగా మారుతుందని తెలిపారు.యేటా సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల కార్గోను నిర్వహించే సామర్థ్యంతో ఈ ప్రాంతంలోని ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునే అవకాశం మరింత పెరుగుతుందని చెప్పారు.

**దేశంలో మౌలిక వసతులకు పెద్దపీట :**

2014లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేశారని శ్రీనివాస వర్మ అన్నారు. రహదారులు, రైల్వేలు, జలమార్గాలు, విమాన మార్గాలద్వారా దేశవ్యాప్తంగా కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి మెరుగైన కనెక్టివిటీ అత్యంత కీలకమని, ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశ అభివృద్ధికి కొత్త ఊపునిస్తున్నాయని పేర్కొన్నారు.

**ఉడాన్‌తో సామాన్యుడికి విమాన ప్రయాణం**

విమానయాన రంగంలో విప్లవాత్మక మార్పులకు 2016లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఉడాన్ పథకం నాంది పలికిందని భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. విమాన ప్రయాణం కేవలం సంపన్నులకే పరిమితం కాకుండా సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలన్నదే ఉడాన్ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 'హవాయి చెప్పులు వేసుకునే సామాన్యుడు కూడా విమానంలో ప్రయాణించాలి' అన్న ప్రధాని మోడీ ఆకాంక్షకు అనుగుణంగా దేశంలో విమానయానరంగం వేగంగా విస్తరిస్తోందన్నారు. 2014కు ముందు దేశంలో ఉన్న విమానాశ్రయాల సంఖ్యతో పోలిస్తే ప్రస్తుతం విమానాశ్రయాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, దేశంలోని చిన్న నగరాలు, పట్టణాలకు కూడా విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వస్తోందని చెప్పారు. దీంతో ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి మరింత ఊతం లభిస్తోందన్నారు.

**భోగాపురం విమానాశ్రయం కొత్త అభివృద్ధి అధ్యాయానికి నాంది :**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర చరిత్రలో ఒక కీలక ఘట్టమని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన విమాన కనెక్టివిటీ అందడంతో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, లాజిస్టిక్స్, హోటల్ రంగం, ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తే ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దవచ్చని శ్రీనివాస్ వర్మఅన్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర భవిష్యత్తుకు గగనద్వారంగా నిలుస్తుందని, ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త శకం ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు.

## ఏవియేషన్ హబ్‌గా ఉత్తరాంధ్ర

>> మీదుగా ప్రారంభోత్సవం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఏవియేషన్ హబ్‌గా ఉత్తరాంధ్ర మారిన నేపథ్యంలో మెంటినెన్స్ వ్యవస్థతో సహా.. అన్ని ఇక్కడ అందుబాటులో ఉండటంతో ప్రపంచం నలుమూలల నుండి విమానాలు ఇక్కడకు వచ్చి చేరుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం భోగాపురం అని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని రైల్వే జోన్, విమానాశ్రయం, స్టీల్ ప్లాంట్‌లను అభివృద్ధి చేసిన ఘనత ఎన్డీయే సర్కారుకు దక్కుతుందని స్పష్టం చేశారు. తాను కేంద్ర మంత్రిగా బాధ్యత తీసుకున్న తరువాత ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో 16కి పైగా విమానాశ్రయాలను ప్రారంభోత్సవం చేసుకున్నామని వాటికన్నా ఎక్కువ తృప్తి భోగాపురం విమానాశ్రయం ఇచ్చిందని, 2 లక్షలకు పైగా స్థానిక ప్రజానీకంతో ఘనంగా ఈ కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం అనంతరం ప్రధాని ప్రసంగానికి సైతం తెలుగు అనువాదాన్ని రామ్మోహన్ నాయుడు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జిఎంఆర్ ప్రతినిధులు, అధికారులు, విశేషంగా ప్రజలు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

02-08-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, పుష్యమి కార్తె
తి.చవితి రా.11.12
న.పూర్వాభాద్ర రా.9.34
వర్జ్యం లేదు.
దు.సా.4.52-సా.5.43
రాహు. సా.4.30-సా.6.00
శుభ సమయం లేదు.

### వార్తాఫలం

**మేషం :** సకుటుంబ సమేతంగా దూర ప్రాంత ప్రయాణాలు చేస్తారు. మొండితనం కన్నా సర్దుకు పోవటమే మేలు.

**వృషభం :** వ్యక్తిగత సమస్యల నుండి బయట పడతారు. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వస్త్ర లాభం.

**మిథునం :** నూతన ప్రయత్నాలు లాభిస్తాయి. ఎదుటివారి విషయంలో జోక్యం వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** ఉద్యోగంలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**సింహం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల లోని వారు ప్రభుత్వ పరంగా ఆహ్వానాలు అందుకుంటారు. ధనలాభం.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు ముమ్మరంగా చేస్తారు. వస్తు కొనుగోలు.

**తుల :** ప్రముఖులను కలుసుకొని ముఖ్య విషయాలపై చర్చిస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు.

**వృశ్చికం :** దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి. జీవిత భాగస్వామి సలహాలు స్వీకరిస్తారు. నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు :** ఉద్యోగులకు పదోన్నతులు, విదేశీ పర్యటనలు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహన సౌఖ్యం.

**మకరం :** నూతన వ్యక్తులతో పరిచయాలు మిత్రత్వానికి దారి తీస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం :** చేపట్టిన పనులు సాఫీగా సాగుతాయి. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటారు. సోదరుల కలయిక.

**మీనం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శభాష్...లోకేష్!

## మంత్రి నారా లోకేష్ భుజం తట్టిన ప్రధాని మోడీ

**విజయనగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నువ్వు చాలా బాగా పని చేస్తున్నావు.. శభాష్..లోకేష్ అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భుజం తట్టారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం చేసిన అనంతరం బయలు దేరిన ప్రధానికి నారా లోకేష్ వీడ్కోలు పలికారు. ఆప్యాయంగా భుజం తట్టిన ప్రధాని.. బాగా పని చేస్తున్నావు..ఇదే వేగం, స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. గతంలోనూ ఎపిలో ప్రధాని మోడీ పాల్గొన్న కార్యక్రమాలు విజయవంతం చేయడం, యోగాంధ్ర రికార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన లోకేష్ కృషిని అప్పట్లో ప్రధాని మెచ్చుకున్నారు. లోకేష్ పనితీరుకు ప్రధాని అభినందించడంలో ముఖ్యమైనఘట్టం థింసా నృత్యంకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్. సభలు సమావేశాలు సజావుగా నడపడంలో ఆయనకు అందవేసిన చేయి. ఒక ప్రాజెక్టు దిగ్విజంగా సాగాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగడంలో లోకేష్ నిష్ణాతుడు అని చెప్పవచ్చు. అందుకే ప్రధాని మనసును నచ్చారు.

## ఎగతాళి చేసినవారి నోటికి తాళం

>> శ్రయానికి పెట్టడం గర్వకారణమని పేర్కొన్న పవన్ కల్యాణ్, రాష్ట్ర అభివృద్ధికి ఇది నూతన అధ్యాయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా రూ.17,435 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ద్వారా రహదారులు, విద్యుత్, పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.దేశం ప్రకటనలతో కాదు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో ముందుకు సాగుతుందని పేర్కొన్న ఆయన, వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలతో ప్రధాని మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖలో రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులు, అమరావతి నిర్మాణం, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రాయలసీమ అభివృద్ధి ప్రాజెక్టులు, సౌత్ కోస్ట్ రైల్వే జోన్ వంటి కార్యక్రమాలు రాష్ట్ర పురోగతికి బలమైన పునాదులుగా నిలుస్తాయని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోడీ దేశం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నారని, బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా దేశాభివృద్ధికి అంకితభావంతో కృషి చేశారని పవన్ కల్యాణ్ అన్నారు.

## మోడీ, చంద్రబాబు విజన్‌కు నిదర్శనం

>> దూరదృష్టికి ఇది ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు.రాష్ట్ర విభజన తర్వాత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అండగా నిలిచిందని, పోలవరం, అమరావతి, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు పరిరక్షణ, కర్నూలులో హైకోర్టు బెంచ్, గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, ఎఎంసిఎ ఫైటర్ జెట్ ప్రాజెక్టు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర సహకారంతోనే సాధ్యమయ్యాయని అన్నారు. మోడీ విజన్, చంద్రబాబు అమలు సామర్థం కలిసి ఉత్తరాంధ్రను అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాయని పేర్కొన్న ఆయన, భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రను ప్రపంచ పటంలో నిలబెడుతుందని చెప్పారు. రాజాంకు చెందిన పారిశ్రామికవేత్త జిఎంఆర్ గ్రంధి మల్లికార్జునరావు రికార్డు సమయంలో విమానాశ్రయాన్ని పూర్తి చేసి జన్మభూమి రుణం తీర్చుకున్నారని ప్రశంసించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలో పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, హాస్పిటాలిటీ రంగాలకు కొత్త ఊపు వస్తుందని, ఇది ఎగుమతులు-దిగుమతులకు ప్రధాన కేంద్రంగా మారుతుందని అన్నారు. రోడ్డు, రైలు, విమాన, సముద్ర రవాణా అనుసంధానంతో ఉత్తరాంధ్ర ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజిన్గా అవతరిస్తుందని తెలిపారు.ఒకప్పుడు ఉత్తరాంధ్ర అంటే వలసలు, వెనుకబాటుతనం అనే అభిప్రాయం ఉండేదని, ఇప్పుడు ఉద్యోగాలు, ఉపాధి, పెట్టుబడులకు కేంద్రంగా మారుతోందన్నారు. ఇకపై ఉత్తరాంధ్ర యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, అవకాశాలే ఉత్తరాంధ్రకు వస్తాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## యూనిట్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన

>> మండలం, తార్లువాడ గ్రామంలో ఏర్పాటు చేయనున్న సెమికండక్టర్ ప్యాకేజింగ్ ఫెసిలిటీ భూమిపూజ కార్యక్రమానికి శనివారం ఉదయం భారత ప్రధాని నరేంద్ర మోడీ విజయనగరం జిల్లా భోగాపురంలో నూతనంగా నిర్మితమైన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, సమాచార సాంకేతిక శాఖ (ఐటీ) మంత్రి నారా లోకేష్ తదితరులు పాల్గొన్నారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆసిప్ ) సంస్థ ఎండీ, సిఇఒ వెంకట సింహాద్రి మాట్లాడుతూ, ఇండియా సెమికండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) ఆమోదం పొందిన దక్షిణ భారతదేశపు మొట్టమొదటి అవుట్‌సోర్స్డ్ సెమికండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఓసాట్ ) ఫెసిలిటీ ఇది అన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కో . తో సాంకేతిక భాగస్వామ్యం కుదుర్చుకున్నామని, దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్ సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' మరియు 'మేక్ ఇన్ ఇండియా' ఆశయాలకు అనుగుణంగా రూపుదిద్దుకుందని, దక్షిణ భారతదేశంలో సెమికండక్టర్ తయారీకి ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన కేంద్రంగా మారుస్తుందన్నారు. నేను సిలికాన్ వ్యాలీలో ఏఎండిలో చేరినప్పుడు, కంపెనీలు సొంతంగా డిజైన్ చేసుకుని, తయారు చేసి, ప్యాకేజింగ్ చేసి, టెస్ట్ చేసేవి. కానీ కాలక్రమేణా, ఆ పరిశ్రమ క్వాల్కామ్, బ్రాడ్‌కామ్ , ఎన్విడియా వంటి అనేక సెమీకండక్టర్ కంపెనీలకు అవకాశాలను కల్పిస్తూ ఒక ప్రత్యేకమైన పర్యావరణ వ్యవస్థగా మారింది. ఈ మార్పు మాలాంటి ఎంతో మంది వ్యవస్థాపకులకు అవకాశాలను సృష్టించిందని తెలిపారు. నేడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, ఇండియా సెమీకండక్టర్ మిషన్ ద్వారా భారతదేశం మరోసారి బోల్డ్ విజన్‌ను ప్రదర్శిస్తోంది. గత కొన్ని ఏళ్లలో, మేము వేలాది మంది ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చాము మరియు ఆ ఇంజనీర్లు ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమకు సహకరిస్తున్నారని నేను గర్వంగా చెప్పగలనని, నేడు భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద సెమీకండక్టర్ డిజైన్ ప్రతిభను కలిగి ఉన్న దేశాలలో ఒకటి. భారతదేశపు అత్యంత విజయవంతమైన సెమీకండక్టర్ వెంచర్‌లలో ఒకటిగా మారుతుందని నమ్మే సంస్థను ప్రారంభించడం నాకు చాలా సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ రెండు దశల్లో మొత్తం రూ.2,387.81 కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకోనుంది. తొలిదశ రూ.542.19 కోట్లు, రెండో దశ రూ.1,845.61 కోట్లు పెట్టుబడి పెట్టడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాబోయే రోజుల్లో 1,000 కంటే ఎక్కువ ప్రత్యక్ష నైపుణ్య ఉద్యోగాలు 1,600 పైగా పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయన్నారు.. ఈ పరిశ్రమ ద్వారా సెమికండక్టర్ ప్యాకేజింగ్ రంగంలో విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గడమే కాకుండా, దేశీయంగా ఆధునిక ఎలక్ట్రానిక్స్ తయారీ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కో లిమిటెడ్ సిఇఒ ఎస్.డి. లీ మాట్లాడుతూ, ఎఫెక్ట్ ఆఫ్ కొరియా ప్రారంభోత్సవంలో పాల్గొన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉందిని, ఈ రోజు సెమీకండక్టర్ రంగంలో ఒక కొత్త అధ్యాయం. భారతదేశ సెమీకండక్టర్ పరిశ్రమకు, ముఖ్యమైన మైలురాయి. నేటి ఆధునిక ప్రపంచంలో సెమీకండక్టర్లు చాలా అవసరం. ఏఐ , డేటా సెంటర్లు, కార్లు, స్మార్ట్ పరికరాల పెరుగుదల కారణంగా, వీటి ప్యాకేజింగ్, టెస్టింగ్ ప్రపంచవ్యాప్తంగా చాలా ముఖ్యమైనవి. అందుకే ఈ ప్రాజెక్ట్ చాలా అవసరమన్నారు.

# ఉధృతంగా గోదావరి

>> వాక ప్రాంతాల ప్రజలు పుకార్లను నమ్మకుండా అధికారుల సూచనలను మాత్రమే పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక అధికారులను లేదా అత్యవసర సేవల నంబర్ 112ను సంప్రదించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. వరద పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. గోదావరి, శబరి నదులు ఉప్పొంగి ఉగ్రరూపం దాల్చాయి. రెండు జాతీయ రహదారులు ఎన్ హెచ్. 30,ఎన్. హెచ్. 320 నీట మునగటంతో ఎపి, తెలంగాణ, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ మధ్య రాకపోకలు స్తంభించాయి. వరద గోదావరి ముంపు మండలాను చుట్టూముట్టింది. రహదారులన్నీ నీటమునిగి రవాణా మొత్తం స్తంభించింది. తెలంగాణలోని భద్రాచలం, ఏపి సరిహద్దులను కలిపే ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం భద్రాచలం పట్టణాన్ని వరద ముంపు నుంచి కాపాడుకోవటం కోసం కరకట్ట నిర్మించింది. ఒక్క జాతీయ రహదారి తప్ప మొత్తం కరకట్ట పూర్తి అయినా వరద నీరు జాతీయ రహదారిని ముంచేత్తి భద్రాచలం పట్టణంలోకి వరద నీరు ప్రవేశించింది.

# బ్రిటన్ ప్రధాని బర్న్‌హామ్‌కు ప్రధాని మోడీ ఫోన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బ్రిటన్ కొత్త ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఇటీవల ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన బర్న్‌హామ్‌కు ప్రధాని మోడీ అభినందనలు తెలియజేస్తూ, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భారత్ – యూకే ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించే అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోడీ సోషల్‌మీడియా ఖాతాలో వెల్లడించారు. భారత్, యూకే మధ్య ఇటీవల అమలులోకి వచ్చిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి కలిసి పనిచేయాలని ఇరువురు నేతలు అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా వాణిజ్యం, పెట్టుబడులు మరింత విస్తరించడంతో పాటు ఇరు దేశాల ప్రజలకు కొత్త ఆర్థిక అవకాశాలు లభిస్తాయని మోడీ అభిప్రాయపడ్డారు. ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

# గుడ్ జాబ్.. ఎక్సలెంట్ టీం వర్క్!

• థింసాతో స్వాగతం నుంచి సభ వరకు అన్నీ గ్రాండ్ సక్సెస్ • భోగాపురం ప్రారంభం వైభోగంగా జరిగింది! • ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యారు.. ఓన్ చేసుకున్నారు

• సభ సక్సెస్‌పై మంత్రులు, అధికారులకు సిఎం చంద్రబాబు అభినందనలు



**విశాఖపట్నం, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం గ్రాండ్ సక్సెస్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం వైభోగంగా జరిగిందని సిఎం చెప్పారు. థింసాతో స్వాగతం నుంచి సభ వరకు అన్నీ అద్భుతంగా నిర్వహించారని సిఎం చెప్పారు. సభను విజయవంతం చేయడంలో మంత్రులు, అధికారులు ఎంతో సమన్వయంతో పనిచేశారని సిఎం అభినందించారు. సభ అనంతరం విశాఖ నుంచి అమరావతి వచ్చిన ముఖ్యమంత్రి కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన మంత్రులు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సభకు ఉత్తరాంధ్ర సమాజం నుంచి ప్రజల నుంచి వచ్చిన స్పందన తాను ఎప్పటికీ మరిచిపోలేనని అన్నారు. ఒక మంచి పని చేస్తే ప్రజా స్పందన ఎలా ఉంటుంది అనేది మరోసారి నిరూపితం అయ్యిందని సిఎం అన్నారు. కార్యక్రమం ఆసాంతం ఎంతో ఆహ్లాదంగా, ఉత్సాహంగా సాగిందని సిఎం చెప్పారు. బస్సుల ఏర్పాటు ద్వారా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలను క్షేమంగా తీసుకువచ్చి ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పని చేశారని సిఎం అధికారులను అభినందించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు అందిన భోజనం, రవాణా సౌకర్యంపై సంతృప్తి వ్యక్తం అవుతుందని మంత్రులు వివరించారు. ఏ పెద్ద కార్యక్రమం పెట్టుకున్నా టీం వర్క్‌గా మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు కలిసి పని చేయడం మంచి పరిణామం అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల్లో వచ్చిన స్పందన నిజంగా తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని సిఎం అన్నారు. ప్రధాని పర్యటన ఎంతో ఆహ్లాదంగా, ఎంతో ఉత్సాహంగా సాగడం, అన్ని వర్గాలు స్పందించి తమ ఇంట్లో పండుగగా భాగస్వాములు అవ్వడం గొప్పవిషయం అని సిఎం ప్రశంసించారు. సభ సక్సెస్ కావడానికి శ్రమించిన అధికారులను ప్రత్యేకంగా కలిసి అవార్డులు ఇచ్చి ప్రోత్సహిద్దాం అన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్య ప్రసాద్, వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, సీనియర్ అధికారులు, కృష్ణబాబు, వీరపాండ్యన్, ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ విశ్వనాథ్‌తో పాటు సిఎంఒ అధికారులు పాల్గొన్నారు.

# నీట్ యుజి కౌన్సెలింగ్ షెడ్యూల్ ఖరారు

• డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి పులాల చంద్రశేఖర్

• ఆగస్టు 4 నుంచి తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** నీట్ యుజి 2026 ప్రవేశాలకు సంబంధించి అఖిల భారత కోటా, డీమ్డ్ యూనివర్సిటీలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర కోటా కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్ ఖరారైందని డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి పులాల చంద్రశేఖర్ తెలియజేశారు. విద్యార్థులు, తల్లి దండ్రులు కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన తేదీలను గమనించి, నిర్దేశిత గడువులో అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. నీట్ యుజి 2026లో తొలి విడత అఖిల భారత కోటా కౌన్సెలింగ్ ఆగస్టు 4 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నారన్నారు. అఖిల భారత కోటాలో చేరిన అభ్యర్థుల వివరాల ధ్రువీకరణ ఆగస్టు 23న జరుగుతుందన్నారు. రాష్ట్ర కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 13 నుంచి 22వ తేదీ వరకు కొనసాగనుండగా, చేరిన అభ్యర్థుల వివరాల రాష్ట్రస్థాయి ధ్రువీకరణ ఆగస్టు 29న నిర్వహించనున్నారన్నారు. తొలి విడత అఖిల భారత కోటా కౌన్సెలింగ్‌లో చేరేందుకు ఆగస్టు 22 చివరి తేదీ కాగా, రాష్ట్ర కౌన్సెలింగ్‌కు సంబంధించి చేరికకు ఆగస్టు 28 చివరి తేదీగా నిర్ణయించారన్నారు. రెండో విడత కౌన్సెలింగ్ అఖిల భారత కోటాలో ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 2 వరకు, రాష్ట్ర కోటాలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించనున్నారన్నారు. రెండో విడతలో చేరేందుకు అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 8, రాష్ట్ర కోటాలో సెప్టెంబర్ 14 చివరి తేదీలుగా నిర్ణయించారన్నారు. మూడో విడత కౌన్సెలింగ్ అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 10 నుంచి 18 వరకు, రాష్ట్ర కోటాలో సెప్టెంబర్ 16 నుంచి 26 వరకు నిర్వహించనున్నారన్నారు. మూడో విడతలో చేరేందుకు అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 26, రాష్ట్ర కోటాలో అక్టోబర్ 1 చివరి తేదీలుగా ఉన్నాయన్నారు. స్ట్రే వేకెన్సీ రౌండ్ అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 3 వరకు, రాష్ట్ర కోటాలో అక్టోబర్ 3 నుంచి 5 వరకు నిర్వహించనున్నారు. ఈ రౌండ్‌లో కేటాయించిన అభ్యర్థులు అక్టోబర్ 10లోపు చేరాల్సి ఉంటుంది. నీట్ యుజి 2026 ద్వారా యుజి కోర్సుల్లో విద్యా సంవత్సరం సెప్టెంబర్ 8 నుంచి ప్రారంభం కానుందన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియకు సమయం పరిమితంగా ఉన్నందున, షెడ్యూల్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శని, ఆదివారాలు, గెజిటెడ్ సెలవు దినాలను కూడా పని దినాలుగా పరిగణించాలని అన్ని సంబంధిత వైద్య కళాశాలలు, సంస్థలకు సూచించినట్లు ఉప కులపతి పి. చంద్రశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు కౌన్సెలింగ్‌కు సంబంధించిన ప్రతి దశలోనూ నిర్దేశిత తేదీలను తప్పనిసరిగా పాటించాలని, గడువు ముగిసిన తర్వాత అవకాశాలు పరిమితమయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రధాని సభ సక్సెస్ చేసినందుకు అభినందనలు

• పిఎం, సిఎంతో వేదిక పంచుకున్నందుకు ఆనందం • మంత్రులు, అధికారులు, ప్రజలకు కృతజ్ఞతలు • మంత్రి శ్రీనివాస్



**విజయనగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఎంతో కాలంగా ఉద్విగ్నంగా ఎదురు చూసిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ హరిత విమానాశ్రయం ప్రారంభ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోదీ సభను విజయవంతం చేసినందుకు ఉత్తరాంధ్ర ప్రజానీకానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్టు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం అశేష ప్రజానీకం హర్షధ్వానాల మధ్య ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా మార్చే అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, యువనాయకులు నారా లోకేష్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించడం ఈ ప్రాంత భవిష్యత్తు అభివృద్ధికి పునాదులు వేసినట్లైందని మంత్రి తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా సుందరంగా విమానాశ్రయం నిర్మించిన ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, జిఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జున రావుకి, అలాగే విమానాశ్రయానికి శ్రీకారం చుట్టిన అశోక్ గజపతిరాజుకి, ఈ ప్రాంత అభివృద్ధి కోసం భూములు త్యాగం చేసిన రైతన్నలకు ఈ ప్రాంత ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. అలాగే ప్రధానమంత్రికి స్వాగతం పలకడానికి విచ్చేసిన గిన్నీస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కిన ఉత్తరాంధ్ర ఐకాన్ కళ అయిన గిరిజన థింసా నృత్య కళాకారులకు, గురువులకు, ప్రజలను ఉత్తేజపరచడానికి తప్పెట గుళ్ళు, కూచిపూడి భరతనాట్యం, జానపద గేయాలు, గరగ నృత్యం చేసిన కళాకారులకు కూడా మంత్రి అభినందనలు తెలిపారు. గత పది రోజులుగా విమానాశ్రయ ప్రారంభోత్సవం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఏర్పాట్లు పర్యవేక్షించిన ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, కూటమి పార్టీల నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో చాకచక్యంగా విధులు నిర్వహించిన అధికారులు అందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బహిరంగ సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజానీకానికి చేయూతగా నిలిచి, సమస్త ఏర్పాట్లు దగ్గరుండి నిర్వహించి, ముఖ్యంగా పకడ్బందీగా భోజన ఏర్పాట్లు చేసిన కూటమి నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**ప్రధానితో వేదిక పంచుకోవడం ఆనందంగా ఉంది:** ఉత్తరాంధ్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన విమానాశ్రయ ప్రారంభవేదికలో మహామహులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి వేదిక పంచుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. తనకు అంతటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉత్తరాంధ్ర ప్రజల తరపున మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 'ఇంటింటికి టిడిపి' వస్తే బిసిల సమస్యలు చెప్పండి

**తాడేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించేందుకు ఇంటింటికి వస్తున్న టిడిపి పెద్దలకు, బిసిల ప్రధాన సమస్యలను ప్రతి ఒక్క బిసి కుటుంబం తెలియజేసేలా విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. మంగళవారం స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇంటింటికి వచ్చే టిడిపి బృందానికి ప్రతి బిసి కుటుంబం సాదరంగా స్వాగతించి, కుటుంబ సభ్యులందరి సంతకాలతో 'ఇంటింటికి టిడిపి... ప్రతి బిసి కుటుంబ విన్నపం' అంటూ విజ్ఞాపన పత్రాలు సమర్పించాలన్నారు. రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలకు పంపే విజ్ఞాపన పత్రంలో, బిసిలకు చట్టసభలలో 33శాతం, స్థానిక సంస్థలలో 34శాతం రిజర్వేషన్లు ఇస్తామని చేసిన ఎన్నికల వాగ్దానాన్ని ప్రభుత్వానికి గుర్తు చేశామన్నారు. ఇంకా 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు ఉప కోటా కేటాయించాలన్నారు. బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం, 50 యేళ్లు నిండిన ప్రతి బిసికి వృద్ధాప్య పెన్షన్, 18-60 మధ్య వయస్కులైన మహిళలకు రూ.1500లు స్త్రీ నిధి అమలుపర్చాలన్నారు. జాతీయస్థాయి జనగణనతో పాటే సమగ్ర కుల గణన చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు పరచాలని, అన్ని రకాల రాజకీయ రిజర్వేషన్లను ఎబిసిడిలుగా వర్గీకరించాలని, ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తుల నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర యువజన అధికార ప్రతినిధి తిరువీధుల కిరణ్,రాష్ట్ర నాయకులు గుర్రపు ద్వారక శ్రీను, మంగళగిరి పట్టణ అధ్యక్షులు జొన్నాదుల వెంకటకృష్ణ, జిల్లా యువజన నాయకులు ధనుంజయరావు పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# రాష్ట్రంలో జోరుగా ఇంటింటికీ టిడిపి

• రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి-సంక్షేమం కార్యక్రమం



**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇంటింటికీ టిడిపి - రెండేళ్ళ నమ్మకం, అభివృద్ధి-సంక్షేమం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఆరో రోజుకు చేరుకుంది. ఆరు రోజుల్లో కూటమి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 14.60 లక్షల ఇళ్లను సందర్శించి, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాయి. శనివారం ఒక్కరోజే కూటమి నాయకులు, కార్యకర్తలు సుమారు 2.60 లక్షల కుటుంబాలను కలిశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, అన్ని స్థాయిల నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇంటింటికీ వెళ్లి రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు టిడిపి వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమ పురోగతిని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఎప్పటికప్పుడు నియోజకవర్గాల వారీగా సమీక్షిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతూ కార్యక్రమాన్ని మరింత సమర్థంగా నిర్వహిస్తున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనడం, కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ అత్యధిక చోట్ల కూటమి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొనడంపై లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రభుత్వానికి సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లు

• ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం • మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి వెల్లడి

**మర్రిపాడు (నెల్లూరు), ఆగస్టు 1 ప్రభాతవార్త:** సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్ళలో ముందుకు తీసుకెళుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నకూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తోందని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలో శనివారం సామాజిక పించన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు, విద్యార్థులతో సహపంక్తి భోజనం, రెండేళ్ళ నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభ తదితర కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులకు స్వయంగా పించన్లు అందజేశారు. అనంతరం మంత్రి మర్రిపాడులో మొత్తం రూ.3.95 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. మర్రిపాడు పర్యటనలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి గర్భిణీలను ఆశీర్వదించి సారె అందజేశారు. తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషకాహారం, తొలి రోగనిరోధక శక్తికి మూలమని పేర్కొన్నారు. పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే అందించడం ప్రతి తల్లి బాధ్యత అని సూచించారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఆరోగ్యవంతమైన భావితరం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు.

**విద్యార్థులతో సహపంక్తి భోజనం:** అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాహారం అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.



**ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తున్నాం:** అనంతరం నిర్వహించిన "రెండేళ్ళ నమ్మకం- అభివృద్ధి, సంక్షేమ విజయోత్సవ సభ"లో మంత్రి మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణల ద్వారా యువతను ప్రపంచస్థాయి పోటీలకు సిద్ధం చేయాలన్న లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి పాలన కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 25నెలలు పూర్తయ్యాయని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పిన మాట నిలబెట్టుకునే నాయకత్వమే కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

# సైబర్ క్రైం డిసిపి అరవింద్‌బాబు ఆకస్మిక బదిలీ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాత వార్త:** హైదరాబాద్ సైబర్ క్రైం డిసిపి వి.అరవింద్ బాబు ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ప్రధాని నరేంద్ర మో దిపై మెటా ఇండియా అనే సోషల్ మీడియా సంస్థ అనుచితంగా వీడియోలు, ఫోటోలను ఇన్‌స్టాగ్రాం, ఫేస్ బుక్‌లో వుంచడంపై బిజెపి నేతలు శుక్రవారం అరవింద్ బాబును కలిసి దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు మెటా ఇండియాపై సైబర్ క్రైం పోలీ సులు కేసు నమోదు చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం లేదని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆయనపై సర్కారు వేటు వేసిందని తెలిసింది. అరవింద్ బాబును డిజిపి కార్యాలయానికి బదిలీ చేశారు.

శుక్రవారం రాత్రి ఈ ఉత్తర్వులు జారీ కాగా శనివారం ఆయన స్థానంలో సిసిఎస్ డిసిపికి ఇంఛార్జి బాధ్యతలు అప్పగిం చారు. గ్రూప్ వన్ అధికారి అయిన అరవింద్ బాబు ఏడాది క్రితం సైబర్ క్రైం డిసిపిగా ధార కవిత స్థానంలో నియమితులయ్యారు.



## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు

# రాడార్ స్పీడ్ గన్స్

**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రోజు రోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ఎపి రవాణా శాఖ సరికొత్త వ్యూహాన్ని అమలు చేయబోతోంది. వాహనాల అతివేగానికి కళ్లెం వేసేలా రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులపై అత్యాధునిక రాడార్ స్పీడ్ లేజర్ గన్లను ఏర్పాటు చేస్తోంది. నిర్దేశిత పరిమితి దాటి ప్రయాణించే వాహనాలను ఇవి ఆటోమేటిక్‌గా గుర్తించి చలాన్లు విధిస్తాయి. ఇందుకోసం రూ. 21 కోట్ల రోడ్డు భద్రతా నిధులతో టెండర్లను కూడా రవాణా శాఖ దాదాపు ఖరారు చేసింది. ఇకపై హైవేలపై డేగకన్ను నిఘా ఉంటుంది. జాతీయ రహదారులపై ఇకపై అతివేగంతో వాహనాలు నడపడం కుదరదు. రహదారుల వెంబడి ప్రతి పది కిలోమీటర్లకు ఒకచోట చొప్పున ఈ పరికరాలను ఏర్పాటు చేయడం ద్వారా అతివేగాన్ని సమర్థవంతంగా అరికట్టనున్నారు. రాష్ట్రంలోని 1,000 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న జాతీయ రహదారులపై రాడార్ ఆధారిత లేజర్ స్పీడ్ గన్‌లను ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్‌ను ఖరారు చేశారు. స్పీడ్ లేజర్ గన్‌లతోపాటు 57 బ్రీత్ అనలైజర్లను కొనుగోలు చేయడానికి రవాణా శాఖ రోడ్డు భద్రతా నిధుల నుంచి రూ. 21 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందుకోసం బిడ్లు ఆహ్వానించారు. సాంకేతిక కమిటీ ప్రతిపాదనలను పరిశీలించింది. స్పీడ్ గన్‌ల సరఫరా కోసం మెడికల్ సెన్సార్ ఇండియా లిమిటెడ్‌ఎంపిక అయింది, బ్రీత్ అనలైజర్ల కోసం అదేసంస్థకు చెందిన నిసార్ హార్డ్‌వేం ఎంపికైంది. ప్రభుత్వ ఈమార్కెట్‌ప్లేస్ పోర్టల్‌లో నిర్ణయించిన ధరల ప్రకారం సరఫరాదారులకు చెల్లింపులు జరుగుతాయి. ఈ బ్రీత్ అనలైజర్లను మోటారు వాహన తనిఖీ అధికారులకు అందజేస్తారు. పోలీసు శాఖకు కూడా రూ. 20.60 కోట్ల రోడ్డు భద్రతా నిధులు కేటాయించారు. ఈ నిధులను ఉపయోగించి, ఆ శాఖ 1,300 బ్రీత్ అనలైజర్లు, 78 స్పీడ్ గన్‌లు, 7,000 బ్లింకర్లు, 5,000 బ్రీతింగ్ ఫిల్టర్లు, 5,000 ట్రాఫిక్ కోన్‌లు, 2,500 ఎల్ఈడీ స్టడ్స్, రిఫ్లెక్టివ్ జాకెట్లు, 6,000 సైన్‌బోర్డులు, 5,500 స్ప్రింగ్ పోస్టులు, ఇతర పరికరాలను కొనుగోలు చేస్తోంది. అదనంగా కృష్ణా జిల్లా పోలీసులకు రూ.2 కోట్ల రోడ్డు భద్రతా నిధులు, పార్వతీపురం మన్యం జిల్లా పోలీసులకు రూ.56 లక్షల నిధులు కేటాయించారు. ఈ నిఘా పరికరాలను రహదారి పక్కన ఉండే స్తంభాలకు అమర్చుతారు. ఈ కార్యక్రమం కోసం కోల్‌కతాచెన్నై, విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారులను ఎంపిక చేశారు. ఇచ్ఛాపురం (ఏపీఒడిశా సరిహద్దు) నుంచి టాడా (తమిళనాడు సరిహద్దు) వరకు, విజయవాడ నుంచి గరికపాడు (తెలంగాణ సరిహద్దు) వరకు ఉన్న మార్గాల్లో ప్రతి పది కిలోమీటర్లకు ఒకచోట వీటిని ఏర్పాటు చేస్తారు. ఈ 1,000 కిలోమీటర్ల నెట్‌వర్క్ కోసం మొత్తం 100 స్పీడ్ గన్‌లను కొనుగోలు చేస్తున్నారు. ఏదైనా వాహనం నిర్ణీత వేగ పరిమితిని దాటితే, ఆ ఉల్లంఘనను స్పీడ్ గన్ నమోదు చేస్తుంది. వాహన యజమానికి వెంటనే ఆన్‌లైన్ ద్వారా జరిమానా నోటీసు జారీ చేస్తారు.


## బంగారం వేలం నోటీసు

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL");
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి - పూణె రోడ్డు,
అకుర్ది, పూణె 411035

BAJAJ FINANCE

రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీతలుకు పలుమార్లు నోటీసులు పునరావృతం చేసినప్పటికీ తిరిగి చెల్లింపు చేయడం లో విఫలమయ్యారు లేదా కావలసిన లాభం కేటాయించడం లో విఫలమయ్యారు, ఈ పేర్కొనబడిన కారణం వలన, లోన్ చెల్లింపు కోసం సెక్యూరిటీగా రుణగ్రహీత(లు) అందచేసే గోల్డ్ ఈ కింది నియమాలకు లోబడి "యథాతథంగా" వేలం వేయబడుతుంది: 1. పబ్లిక్ నోటీసు యొక్క పూర్తి వివరాలు యాక్సెస్ చేయడానికి కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. (గోల్డ్ వివరాలు & స్థూల బరువు), 2. All about our Terms and Conditions - Bajaj Finance Limited పై పూర్తి బిడ్డర్ నియమాలు ఉపలబ్ధం ఉన్నాయి 3. వేలం వేసే రోజు లేదా అంతకంటే ముందుగా ఆన్‌లైన్ ద్వారా బిడ్డర్స్ ₹ 25,000/- ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) తప్పనిసరిగా డిపాజిట్ చేయాలి; 4. వేలం వేసే వేదిక వద్ద ఉదయం 10 గంటలకి చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామా తో తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలి. వేలం తేదీ లో ఏదైనా మార్పు గురించి వేలం కేంద్రం లో ప్రదర్శించబడుతుంది. బిడ్ సమర్పణ పైన పేర్కొన్న నియమాలను అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది. ఏవైనా సందేహాల కోసం, wecare@bajajfinserv.in ను సంప్రదించండి.

(10-09-26) అనకాపల్లి - భార్గవి ప్లాజా: PBV8SGL32257448, 33307336, 33869371, 35107488. అనంతపుర్ - కళ్యాణ్‌దుర్గ్ రోడ్: PIV9SGL20927211, 32056963, 34052564, 34153968, 34138071. అనంతపుర్ - సుభాష్ రోడ్: PGA7SGL23170130, 32702646, 33646323, 34018794. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్: PJU6SGL19615301, 33341653. భీమవరం - ప్రకాశ్ చౌక్: PEG7SGL31429482, 31594605, 32058587, 32701470, 33064816. బొబ్బిలి - పెద్ద బజార్ మెయిన్ రోడ్: PKI4SGL30076606, 31562285, 34028271. చిలకలూరిపేట్ - ఎన్ఆర్‌టి సెంటర్: PJU5SGL31070628, 31399915, 32474566, 32675255, 32702989, 33842325. చీరాల - సంత బజార్: PEJ9SGL29622389, 30210514, 30368250, 30408040, 30870176, 30867076, 31030557, 31041572, 33651719, 35114367, 35083132. కడప - భాగ్యనగర్ కాలనీ: PGA9SGL31195692, 31808231, 32161474, 33412215. (11-09-26) గుంటకల్ - వెజిటబుల్ మార్కెట్: PBV9SGL32254851, 33363364. గుంటూరు - అరుండేల్‌పేట్: PEK1SGL34285863. గుంటూరు - కొత్తపేట: P73FSGL32334630. గుంటూర్ - మంగళగిరి: POL8SGL34891436. గుంటూరు - వినుకొండ: PMM3SGL22795895. హిందూపుర్ - ధన లక్ష్మి రోడ్: PEG4SGL30831603, 31027726, 32359537, 33038769, 33097614, 33603041, 33792105. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్: PGH1SGL31071992. కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్: PIW8SGL29507380, 30826032, 31026642, 32482781, 33072004, 34309640. కాకినాడ - సర్పవరం జంక్షన్: PIW2SGL29490896. (12-09-26) కాశీబుగ్గ - కేటీ రోడ్: PEG5SGL19594479, 29843963, 30874592, 33682529, 33898544, 34479644. కావలి - జీఎన్‌టి రోడ్: POL9SGL31058011. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్: PEG6SGL30017405, 30416706, 31285874, 31388370, 32039053, 32102888, 34339017, 34860043, 34865806. నందిగామ - మెయిన్ రోడ్: PLN1SGL23540947, 34329300. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్: PEO1SGL29900615, 31283198, 33431095. నర్సీపట్నం - మెయిన్ రోడ్: PIW7SGL32717471, 34837762. నెల్లూర్ - బీజీఎల్: PNZ6SGL31066721. నెల్లూర్ - కనకమహల్ సెంటర్: P19ISGL35158927. నెల్లూర్ - నవాబ్‌పేట్: PXB4SGL30253317, 30856652, 31248490, 32298674, 32318409, 32465753, 33044875, 34047497, 34014370. నెల్లూర్ - వేదయపాలెం: PXB5SGL32277044, 32472552, 33846895. (15-09-26) ఒంగోలు అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్: PEJ8SGL16804344, 30789025. పార్వతీపురం - ఆర్‌టీసీ బస్ స్టాండ్: PML2SGL34497876, 35104864, 35165244. పెందుర్తి - మెయిన్ రోడ్: POJ5SGL33801983, 33887060, 34822389. పీలేరు - కడప రోడ్: PEG3SGL29622292, 29872904, 34038640. పొన్నూర్ - బస్ స్టాండ్: PLN2SGL31013035. పులివెందుల - అంకలమ్మపేట్: PMM4SGL19770798, 35152140. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్: PGC5SGL29663620, 31206056, 31407245. రాజమండ్రి - ఏవీ అప్పారావు రోడ్: PKD8SGL29682530, 32522155. రాయచోటి - బంగ్లా రోడ్: PBW4SGL21117324, 29440395, 29480389, 30113923, 30190732, 30486218, 34072456, 34831815. (16-09-26): శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్: PBW5SGL22243482. శృంగవరపు - కోట: PBW6SGL30016564, 33355635. సుల్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్: PBW7SGL32253849. తాడిపత్రి - యల్లనూర్ రోడ్: PBW8SGL20674996, 34455892. తగరపువలస - భీమిలి రోడ్: PIW6SGL33058985, 34930298, 34955264. తిరుపతి - బైరాగి పట్టెడ: PMB8SGL29908104, 31432490, 31423516. తిరుపతి - బీజీఎల్: PNQ7SGL33070207, 34054971. తిరుపతి - కొర్లగుంట: PNB1SGL31445632. తిరుపతి - తిలక్ రోడ్: PMB9SGL34862181. (17-09-26): తుని - సినిమా రోడ్: PBW9SGL33606613. విజయవాడ - అజిత్ సింహ్ నగర్: PLB9SGL17105765, 17287828, 18397708, 20464731, 31769216, 33580501, 34252753. విజయవాడ - భవానిపురం: PMB1SGL34352140. విజయవాడ - గవర్నర్‌పేట్: PMB7SGL35079399. విజయవాడ - ఇబ్రాహింపట్నం: PMB6SGL29518761, 29754629, 34255587. విజయవాడ - రామవరపాడు: PMB5SGL18391164. విజయవాడ - సత్యనారాయణపురం: PMB4SGL22240283, 22234945, 31262388. వైజాగ్ - అక్కయ్యపాలెం: PI90SGL29484300, 31067491, 34355992. వైజాగ్ - బీజీఎల్: PNQ5SGL29465434, 29492797, 30210414, 30427268, 30881022, 31041186, 31223618, 31444829, 32503385, 34307703, 34492260. (18-09-26) వైజాగ్ - దాబాగార్డెన్స్: PI55SGL33916571, 33911322, 33905893. వైజాగ్ - ద్వారకానగర్: PI52SGL29525354, 30022754, 32883041, 32879992, 32886607, 33036202, 34488889. వైజాగ్ - గోపాలపట్నం: PB91SGL30494063, 31744030, 31741139, 32459707. వైజాగ్ - కంచర పాలెం: PI54SGL31440321, 32534630, 33447052, 33894458, 34246669, 34512663, 34825450. వైజాగ్ - కూర్మన్నపాలెం: PI57SGL30891667. వైజాగ్ - మధురవాడ: PI93SGL32033598, 32646931, 32644719, 32895874, 33383749, 33311059, 33345720, 34295135. వైజాగ్ - మురళీనగర్: PML1SGL31284569. వైజాగ్ - నాడ్ జంక్షన్: PI94SGL33605903, 34107788, 34127838, 34116858, 34140261. (21-09-26) వైజాగ్ - పాత గాజువాక: PB47SGL30086201, 32642452, 34314958. వైజాగ్ - పెదగంట్యాడ: PMK9SGL31807310, 35193286. వైజాగ్ - పెద్దవాల్తేర్: PI56SGL30043551, 32343407. వైజాగ్ - పెందుర్తి: PI92SGL17367250, 31040684, 34881639. వైజాగ్ - పీఎం పాలెం: POJ8SGL34281939. వైజాగ్ - రవీంద్ర నగర్: PI95SGL29710410, 31091231, 33016055, 34588867, 34558570, 34829524. విజయనగరం - ఫోర్ట్ ఏ జీ రోడ్: PBX1SGL33824851, 34264231, 34324041. విజయనగరం - ఎంజీ రోడ్: PCZ4SGL33023462.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# మాజీ సిఐ నాగరాజుపై సిట్ ప్రశ్నల వర్షం... తెలీదు, గుర్తులేదంటూ సమాధానాలు

**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** సాయికృష్ణ కేసులో నిందితుడు సస్పెండైన సీఐ నాగరాజును కస్టడీలో సిట్ అధికారులు విచారిస్తున్నారు. మూడు రోజులుగా విచారణ జరుగుతున్నప్పటికి సిట్ అధికారులుకు నాగరాజు తగిన రీతిలో సమాచారం అందివ్వడం లేదు. మూడు రోజుల పాటు జరిగిన విచారణలో సీఐ నాగరాజు చాలా ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్లు తెలుస్తోంది. కృష్ణలంక పోలీసుస్టేషన్‌లోని ఇంటరాగేషన్ గదిలో రక్తపు మరకలు ఎందుకున్నాయి, అవి ఎవరివి, ఆ గదికి ఎందుకు పెయింటింగ్ వేయించారని సిట్ ప్రశ్నించగా తనకు తెలియదని సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఆధారాలతో ప్రశ్నలు వేస్తే సిఐ మౌనం వహించినట్లు సమాచారం. మీ ఆదేశాల మేరకే పెయింటింగ్ వేయించినట్టు ఓ కానిస్టేబుల్ చెప్పాడని సిట్ అధికారులు తిరిగి అడగ్గా, ఎందుకు అలా చెప్పాడో ఆ కానిస్టేబుల్నే అడగాలని, తనకు సంబంధం లేని విషయమంటూ దాటవేత ధోరణిని నాగరాజు ప్రదర్శించినట్టు తెలిసింది. టాస్క్‌ఫోర్స్ బృందం మార్కాపురం నుంచి సాయికృష్ణను స్టేషన్‌కు తీసుకొచ్చి కృష్ణలంక స్టేషన్‌కు అప్పగించిన విషయమే తన దృష్టికి రాలేదని, సెంట్రీలకు అప్పగించారంటూ తప్పించుకునే ధోరణిలో నాగరాజు సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. ఆర్ఎంపిని పిలిచి ఇంజెక్షన్ ఎందుకు చేయించారు?: ఆర్ఎంపిని పిలిపించి సాయికృష్ణకు ఎందుకు ఇంజెక్షన్ ఇవ్వాల్సి వచ్చిందని సిట్ అధికారులు ప్రశ్నించగా, అదేమీ తనకు తెలియదని, ఆర్ఎంపిని పిలిచిన కానిస్టేబుల్‌నే అడగాలంటూ నాగరాజు సమాధానాలు ఇచ్చినట్లు తెలిసింది. విచారణకు నాగరాజు సరిగా సహకరించకపోవడంతో ఈ కేసులో ఇప్పటివరకూ సేకరించిన ఆధారాలను చూపిస్తూ ప్రశ్నించగా ఆయన మౌనంగా ఉండిపోయినట్లు సమాచారం.

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు భారత్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముదురుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారతదేశంలో ఇంధన సరఫరాలు, పౌరుల భద్రత, ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ముఖ్యంగా ఇంధన ధరలు పెరుగుదల,సముద్ర మార్గాల్లో రవాణా నిలిచిపోవడం, విదేశీ మారకద్రవ్యంపై భారం పడటం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. హార్మూజ్ జలసంధి దగ్గరవాణా నిలిచిపోవడంతో భారతకు వచ్చే ముడి చమురు సరఫరాకు ఆటంకం ఏర్పడుతోంది.ముడిచమురు ధరలు పెరగడంవల్ల దేశంలో పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెరిగి సామాన్యులపై భారంపడుతోంది. ఎలక్ట్రానిక్స్,వ్యవసాయ ఉత్పత్తులు, రసాయనిక ఎరువుల దిగుమతులపై ప్రభావం పడుతోంది. ఎర్రసముద్రం, సూయజ్ కాలువ మార్గాల్లో దాడులవల్ల నౌకలు ఆఫ్రికా మీదుగా మళ్లు తిరగాల్సి వస్తోంది.దీనివల్ల భారత్ లో రవాణా ఖర్చులు,సమయం భారీగా పెరుగుతున్నాయి.రవాణా సమస్యల వల్ల ముడి సరుకుల కొరతతో ఎంఎస్ఎంఇ రంగాలఉత్పత్తి ఎదుర్కొంటున్నాయి. నౌకాయాన మార్గాలకు బీమా ఖర్చులు కూడా పెరగడం వల్ల ఇంధన ధరలు,దిగుమతి ఖర్చులు పెరిగి,భారత్‌వంటి చమురును దిగుమతి చేసుకునే దేశాలపై ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరుగుతోంది. భారత్ తన మొత్తం ముడి చమురు అవసరాలలో ఏకంగా 85శాతం కంటే ఎక్కువ భాగాన్ని ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. ఇంధన ధరల భారం పెరగడం వల్ల దేశ ద్రవ్యలోటు, కరెంట్ ఖాతాలోటుపై మళ్లీ తీవ్ర ఒత్తిడి పడుతోంది. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ నిరంతరం క్షీణిస్తోంది. రూపాయి విలువ పడిపోవడం వల్ల దేశంలోకి దిగుమతయ్యే ప్రతి వస్తువుధర భారీగా పెరుగుతోంది. దీనివల్ల దేశీయంగా ద్రవ్యోల్బణం అంటే ధరలపెరుగు దల వేగవంతం అవుతుంది.

# సామాన్యులపై పశ్చిమాసియా దెబ్బ

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రధానంగా భారత ఆర్థిక పరిస్థితులను కుదిపేస్తున్నాయి. ఫలితంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ధరల భారం నలువైపుల నుంచి విరుచుకుపడుతోంది.దీంతో భారత కరెన్సీపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. ఉద్రిక్తతలు, ముడిచమురు ధరల పెరుగుదలవల్ల రూపాయిపై ఒత్తిడి పెరుగుతుండటంతో సామాన్య ప్రజలపై ఇంధన ధరలు, విదేశీ విద్య, ప్రయాణ ఖర్చులు దాదాపు 20శాతం వరకు పెరిగాయి. వాస్తవానికి రూపాయి విలువ పడిపోవడం వల్ల దేశంలోని ప్రతి సామాన్య కుటుంబంపై, వారి ఇంటి బడ్జెట్ పై, విదేశీ ప్రయాణాలు, పిల్లల చదువుల ఖర్చులపై దీని ప్రత్యక్ష ప్రభావం చాలా తీవ్రంగా పడుతోంది. రవాణా ఛార్జీలు సైతం పెరుగుదల చోటు చేసుకోవడంతో దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్స్ సహా అన్ని వస్తువుల ధరలు రెక్కలొచ్చాయి. ఫోన్లు, ఏసీలు, టీవీల ధరల్లో 15 శాతం నుంచి 20శాతం వరకు పెరిగాయి.పారాసిటమాల్ సహా 760 రకాల మందుల ధరల పెరుగుదలకు అమాంతం పెంపుదల చోటు చేసుకుంది. గ్యాస్ కొరతతో హోటళ్లలో ఇడ్లీ, దోశ వంటి టిఫిన్ల ధరలు ప్రియమయ్యాయి. ఉదయం తినే టిఫిన్ నుంచి నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మందుల వరకు అన్నింటి ధరలూ అమాంతం పెరిగిపోయాయి. ఎలక్ట్రానిక్, గృహోపకరణాలు, రాగి,అల్యూమినియం వంటి ముడిసరుకుల ధరలు పెరగడం, సెమికండక్టర్ చిప్‌ల కొరతతో ఫోన్ల ధరలు 10 నుండి 20 శాతం వరకు పెరిగాయి. గతంలో రూ.15 వేలకు దొరికిన ఫోన్ ఇప్పుడు రూ.18వేలు దాటింది. ఏసీల ధరలు15శాతం, టీవీల ధరలు 10 శాతం, వాషింగ్ మెషిన్లు, రిఫ్రిజిరేటర్ల ధరలు 8 నుండి 15 శాతం వరకు భారంగా మారాయి. టెలికం సంస్థలు కూడా టారిఫ్‌లను 20శాతం వరకు పెంచాయి. మరోవైపు, అత్యవసర మందుల ధరలు చుక్కలనంటాయి. ఏప్రిల్ 1 నుంచి జ్వరం, మధుమేహం, బీపీకి వాడే 760 రకాల మందుల ధరలు పెరిగాయి. పారాసిటమాల్‌పై ఏకంగా 92 శాతం ధర పెరిగింది. నిర్మాణ రంగంలోనూ ఉక్కు ధర 35 శాతం, సిమెంట్ ధర 10 శాతం పెరగడంతో సొంతింటి కల మరింత ప్రియంగా మారింది. కాగా యుద్ధం తర్వాత ముడి పదార్థాల రేట్లు పెరగడంతో పలు ఉత్పత్తుల ధరలూ భారీగా పెంచుతూ తాజాగా కంపెనీలునిర్ణయించాయి. మరోసారి శనివారం (ఆగస్టు 1) నుండి ఈ ధరలు అమల్లోకి వచ్చాయి. వీటిలో టీవీలు, ఫ్రిడ్జ్‌లు, దుస్తులు, ప్యాసింజర్ వెహికల్స్, కార్ల ధరలూ పెరిగాయి. కొన్ని రకాల ఎలక్ట్రానిక్స్,



ప్యాక్ చేసిన ఆహార ఉత్పత్తులు, గృహోపకరణాల ధరలు 4 నుండి 8 శాతం వరకు పెరుగుదల చోటు చేసుకుంది. అలాగే ప్యాక్ చేసిన టీపొడి, తల నూనె (హెయిర్‌ఆయిల్), రెడీమేడ్ దుస్తులు ధరల్లోకూడా పెరుగుదల చోటు చేసుకుంది. ఇప్పటికే గత కొన్ని నెలలుగా వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరత, బ్లాక్ మార్కెట్ కారణంగా హోటళ్లలో ఆహార పదార్థాల ధరలు పెరిగాయి. ఇడ్లీ,దోశవంటి టిఫిన్ల ధరలు ప్లేటుకు రూ.10 నుంచి రూ.25వరకు పెంచేశారు. ఆన్‌లైన్ ఫుడ్,గ్రాసరీ యాప్‌ల లోనూ ధరలు 6నుంచి 9శాతం వరకు పెరగడంతో వినియోగదారులపై తీవ్రప్రభావం పడుతోంది. ఒకదాని ధర పెరగడం గొలుసుకట్టుగా మరోదానిపై ప్రభావం చూపుతూ అన్ని రంగాల్లోనూ ధరలమంట కొనసాగుతోంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, వర్షపాతంలో హెచ్చుతగ్గులు,పెట్రోల్, డీజిల్ ధరలపెంపు ప్రభావం ద్రవ్యోల్బణాన్ని పెంచడంలో కీలకంగా ఉన్నాయి. భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 4.38 శాతానికి పెరిగింది. ఇది 18నెలల గరిష్టస్థాయి కావడం గమనార్హం. ఆహార ద్రవ్యోల్బణం 5.32శాతానికి పెరుగుదల నమోదైంది. తెలంగాణలోనే అత్యధికంగా 6.36 శాతం ద్రవ్యోల్బణం నమోదైంది. తెలంగాణలో రిటైల్ ద్రవ్యోల్బణం జూన్ నెలలో 6.36 శాతంగా ఉండగా ధరలు ఇక్కడ చాలాఎక్కువగా ఉన్నాయని చెప్పొచ్చు. తెలంగాణలో అధిక ద్రవ్యోల్బణం ఉందంటే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోనే నిత్యావసర వస్తువులు, సేవల ధరలు చాలావేగంగా పెరిగాయన్నమాట. గతేడాది జూలైలో తెలంగాణలో ఒక సామాన్యుడు తన నెలకు సరిపడా సరకుల కోసం రూ.10 వేలు ఖర్చు చేస్తే ఈ ఏడాది అనే నెలలో అదనంగా 6.36 శాతం అంటే రూ. 636అధికంగా ఖర్చుచేశాడనిచెప్పొచ్చు. ధరలు పెరిగిన వస్తువుల్లో చూస్తేవెండి ఆభరణాల్లో అత్యధికంగా 133.2శాతం వృద్ధి నమోదైంది. అల్లంవార్షిక ప్రాతిపదికన 50.41శాతం పెరిగింది. బంగారం, ప్లాటినం, వజ్రాభరణాల ధరలు 36.82 శాతం పెరిగాయి. టమాటా ధరలు 31.92 శాతం పెరిగాయి.కిస్మిస్ ధరలు 20.52శాతం వరకు పుంజుకున్నాయి. ధరలు తగ్గిన వాటిల్లో బంగాళాదుంపలు (20.3 శాతం), బఠానీలు (9.67 శాతం), జీలకర్ర (జీరా) ధరలు గతేడాదితో పోల్చితే తగ్గాయి. మోటార్ కార్లు, స్కూటర్లు, మోటార్ సైకిల్స్ ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. మరోపక్క భారత వ్యవసాయ రంగంపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఆటంకం కలిగిస్తుండగా, దీనికి తోడు ఎల్‌నినో పరిస్థితులు వ్యవసాయ రంగాన్ని అస్తవ్యస్థం చేస్తున్నాయి. ఎరువుల దిగుమతుల్లో 45 శాతం పశ్చిమాసియా నుంచే వస్తోంది. దేశంలో యూరియా నిల్వలు ఉన్నప్పటికీ ఉద్రిక్తతలు కొనసాగడంతో రైతులకు ఎరువుల కొరతతో పాటు, పెరుగుదల కూడా చోటు చేసుకుంది.ప్రధానంగా కాంప్లెక్స్, డిఎపి, సూపర్ ఫాస్ఫేట్, పొటాష్ వంటి ఎరువుల ధరలకు అమాంతం రెక్కలొచ్చాయి.యూరియా యథాతథంగా ఉన్నాకాంప్లెక్స్ ఎరువులపై రూ.300 నుండి రూ.550 వరకు పెంచారు. పరిశ్రమల పైనా కూడా తీవ్ర ఒత్తిడి పెరిగింది. ముడిసరుకుల ధరలు పెరగడం, సరఫరా గొలుసులో అంతరాయాల వల్ల చిన్న,సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. దేశంలో 90శాతం మంది ఉపాధి అసంఘటిత రంగంలోనే ఉంది. ఈపరిస్థితుల వల్ల నిర్మాణ రంగం,రత్నాలు,ఆతిథ్య రంగాల్లోని కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. మరోవైపు, సముద్ర మార్గాల్లో ఆటంకాల వల్ల మరోసారి వైద్యపరికరాల ముడిసరుకు ఖర్చులు 50శాతం పెరిగే అవకాశం ఉంది. మందుల ధరలు ఇప్పటికే 10 నుంచి 15 శాతం పెరగ్గా, మళ్లీ పెరుగుతుండటం సామాన్యుడి ఆరోగ్య భద్రతకు పెద్ద ముప్పుగా మారుతోంది. ఇంధన ధరల పెంపు ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాదు. డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు భారీగా పెరిగాయి. దేశంలో కూరగాయలు, పండ్లు,పాలు,ధాన్యాలు వంటి నిత్యావసర వస్తువులన్నీ లారీలు, వ్యాన్ల ద్వారానే రవాణా అవుతాయి. రవాణా భారం పెరగడంతో సహజంగానే ఆ ప్రభావం వస్తువుల ధరలపై పడుతుంది. ఇప్పటికే అమూల్, మదర్ డెయిరీ సంస్థలు పాల ధరలను లీటరుకు రూ. 2 పెంచగా, దానికి ప్రధాన కారణం రవాణా ఖర్చులేనని పేర్కొన్నాయి. ఇది అంతిమంగా సామాన్యుడి వంటగది బడ్జెట్‌ను అస్తవ్యస్తం చేస్తోంది. పెట్రోల్ ధరల పెంపుతో సొంత వాహనాలు వాడేవారికి నెలవారీ ఖర్చులు పెరుగుతాయి. మరోవైపు డీజిల్ ధరల వల్ల బస్సు ఛార్జీలు, క్యాబ్, ఆటో ధరలు కూడా పెరిగాయి. కేవలం ప్రయాణమే కాదు, స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ యాప్స్, అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి ఈకామర్స్ సంస్థల డెలివరీ చార్జీలు సైతం పెరిగాయి. రైతులు సాగు కోసం వాడే ట్రాక్టర్లు, నీటి పంపులు పూర్తిగా డీజిల్పైనే ఆధారపడి ఉంటాయి. డీజిల్ ధర పెరిగితే వ్యవసాయ పెట్టుబడి వ్యయం పెరిగి, రైతులకు లాభాలు తగ్గడమే కాకుండా ఆహార ద్రవ్యోల్బణానికి దారితీస్తోంది. ●

కర్ణాటక

# కావేరి ఆవిరి!

**ఎ.వి.వి ప్రసాద్**

కావేరీ జలాలు మళ్లీ మరుగుతున్నాయి. కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు కత్తులకు పదును పెడుతున్నాయి. ఈరెండు రాష్ట్రాల మధ్య కావేరి నీటిసమస్య ఈనాటిది కాకపోయినా, రెండు మూడేళ్లకోసారి కొత్త రంగు పులుముకొని రంగప్రవేశం చేస్తూంటుంది. రెండు రాష్ట్రాల్లో, ముఖ్యంగా కర్ణాటకలో తాజాగా మొదలైన ఆందోళనలు చూస్తుంటే సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రులు గాని, ఇతర ప్రజాప్రతినిధులు గాని ఎప్పటికీ ప్రయత్నించరేమో! అనే అభిప్రాయమే కలుగుతుంది. తమిళనాడుకు అన్యాయంగా కావేరీ జలాలను విడుదల చేస్తున్నారంటూ కన్నడిగులు రోడ్డెక్కుతూంటే, తమకు రావాల్సిన నీటివాటా దక్కడంలేదంటూ తమిళులు గర్జిస్తున్నారు. ఈవాదనలు ఏ రాష్ట్రం వైపు నుంచి చూస్తే అదే నిజమనిపిస్తుంది. కానీ సమస్య పరిష్కారానికి అసలు బటన్ ఎక్కడున్నదో ఎవరూ పట్టుకోలేకపోతున్నారు. 'మీరు మా రాష్ట్రానికి రాకండి. ఇక్కడి పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నా' యంటూ కర్ణాటక ముఖ్యమంత్రి డికె శివకుమార్ తమిళనాడు సిఎం విజయ్‌కి సూచించారంటే పరిస్థితులు ఎంతగా క్షీణించాయో అర్థమవుతుంది. గత శుక్రవారం డికె బహి రంగంగానే విజయ్‌ని అలా కోరిన తర్వాత వివా దం మరింత వేడెక్కింది. కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో అప్పటికే ప్రజలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు జరుపుతున్నారు. విజయ్ తాజా చిత్రం 'జన నాయగన్'ను థియేటర్లలో ప్రదర్శిం చకుండా నిలిపివేశారు. కొన్నేళ్ల క్రితం రాజ్ కుమార్ సినిమాలను తమిళనాడులో ప్రదర్శించ కుండా ఇదే విధంగా అడ్డుకున్నారు. దానికికూడా కావేరీ వివాదమే కారణం. కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో ఆందోళనకారులు థియేటర్లను ముట్టడించి విజయ్ కటౌట్లను ధ్వంసం చేయడంతో దాదాపు అన్ని థియేటర్లలో ఆ సినిమా ప్రదర్శన నిలిపివేయడం మరిన్ని ఉద్రిక్తతలకు కారణమైంది. కర్ణాటకలోని తమిళులు కూడా ఇదే విధమైన నిరసన ప్రదర్శించడంతో అది శాంతి భద్రతల సమస్యగా మారి పోలీసులకు కొత్త తలనొప్పిని సృష్టిస్తోంది. దీనంతటికి కావేరీ జలాల రెగ్యులేషన్ కమిటీ (సిడబ్ల్యుఆర్ సి) తాజాగా ఇచ్చిన ఆదేశాలు ఒక కారణమైతే, కొద్ది రోజులుగా కర్ణాటకలో రైతులకు తగినంత సాగునీరు లభించకపోవడం మరో కారణం. వచ్చే రెండు వారాలపాటు రోజూ 3,500 క్యూసెక్కుల కావేరీ జలాలు తమిళనాడుకు విడుదల చేయవలసిందిగా సిడబ్ల్యుఆర్సీ గత గురువారం ఆదేశించింది. అయితే ఈ సంవత్సరం నదిలో నీటి నిల్వలు తగినంతగా లేనందున ఆ ఆదేశాలు అమలు చేయలేమని కర్ణాటక అధికారులు చెప్పడంతో వివాదం ముదిరింది. దానికి కొద్ది రోజుల ముందే రెండు రాష్ట్రాల సరిహద్దులవద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కావేరీ జలాలు విడుదల చేయాలంటూ తమిళనాడులోని కొన్ని ప్రజాసంఘాలు ఆందోళనలు మొదలుపెట్టి అంతర్రాష్ట్ర బస్సులను సరిహద్దులు దాటనివ్వక పోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. వివాదం ముదురుతోందని గమనించిన రెండు రాష్ట్రాల సిఎంలు బెంగళూరులో సమావేశమవ్వాలని తొలుత నిర్ణయించినా, సిడబ్ల్యుఆర్సీ ఆదేశాల తర్వాత వివాదానికి పీటముడి పడడంతో భేటీని వాయిదా వేసుకొన్నారు. అందుకే ప్రస్తుత ఉద్రిక్తతల మధ్య బెంగళూరు రావొద్దంటూ విజయ్‌కి శివకుమార్‌సూచన చేశారు. కానీ వారి భేటీఆగినంత మాత్రాన ఉద్రిక్తతలు చల్లారుతాయా? కన్నడ సంఘాలు 13న రాష్ట్ర బంద్‌కు కూడా పిలుపునివ్వడంతో పరిస్థితి పూర్తిగా అదుపుతప్పినట్లే కనిపిస్తోంది. నదీ వివాదాల చట్టం కిందఏర్పాటైన ట్రిబ్యునల్స్ దశాబ్దాలు గడుస్తున్నా సమస్యను పరిష్కరించలేకపోతున్నాయంటే లోపం ఎక్కడఉన్నదో కనుగొనవలసి ఉంది. ఎగువ భాగంలో ఉన్నకారణంగా కర్ణాటక తమ నీటి అవసరాల కోసం కొత్త ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడం కూడా వివాదాస్పదమవుతోంది. తాజాగా మేకెదాటు ప్రాజెక్టుపై చెలరేగుతున్న వివాదం అటువంటిదే.కర్ణాటక నిర్మించదలచిన ఈ ప్రాజెక్టువల్ల తమ రాష్ట్రానికి వచ్చే కావేరీ జలప్రవాహం తగ్గిపోతుందని తమిళనాడు ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే ఈ ప్రాజెక్టు నీటిని మళ్లించేందుకు కాదనీ, కేవలం నిల్వచేయడానికేననీ కర్ణాటక చెబుతోంది. ఈ వివాదంపై చర్చించాలని కూడా ఇద్దరు సిఎంలుభావించారు. ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు కర్ణాటకకు పొరుగు రాష్ట్రాల ముందస్తు అనుమతి తప్పనిసరి కాదని కేంద్ర జలశక్తి శాఖ ఇటీవల రాజ్యసభలో చేసిన ఓ ప్రకటన వివాదం తీవ్రతను మరింత పెంచింది. కర్ణాటకకు అనుకూలంగా కేంద్రం మాట్లాడుతోందనే విమర్శలు తమిళనాడు నుంచి వినిపించాయి. ఇలా అనేక కారణాలు ఒకేసారి ముసరడంతో రెండు రాష్ట్రాల్లోని ప్రజాసంఘాలు ఆందోళనలు ముమ్మరం చేశాయి. చివరికి ఈవివాదం పార్లమెంటును కూడా కుదుపుతోంది. 2013లో మేకెదాటు ప్రణాళిను బహుళార్థ సాధక జలాశయం, తాగునీటి ప్రాజెక్టుగా పునరుద్ధరించినప్పటి నుంచి మొదలైన వివాదం గతపుష్కర కాలం నుంచి రగులుతూనే ఉంది. కన్నడ ఉద్యమాలకు ఎక్కువగా నాయకత్వం వహించే మాజీ ఎమ్మెల్యే వాట్టాళ్ నాగరాజ్ గతనెల 15నుంచి తీవ్రస్థాయిలో ఆందోళనలుజరుపు తూండడంతో ప్రస్తుతం బంద్‌లు, సినిమాప్రదర్శనల బంద్ దాకా వచ్చింది. అటు,ఇటు నాయకులు సవాళ్లు విసురుకోవడంతో రెండు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోయి సాధారణ ప్రజలు స్వేచ్ఛగా సంచరించే అవకాశాన్ని సైతం కోల్పోతున్నట్లుగాకనిపిస్తోంది. సమస్యకు తాత్కాలిక పరిష్కారం మాత్రమే ఎప్పటికప్పుడు లభిస్తున్నది గాని శాశ్వతంగా సరైనదారి కనుగొనే ప్రయత్నం ఏ సిఎం చేయడంలేదనిపిస్తోంది. కేంద్రం,కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు ఒక స్పష్టమైన అవగాహనతో కావేరీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనకపోతే రెండు రాష్ట్రాల ప్రజలకు అన్యాయం జరుగుతుంది. ఇప్పటికైనా కేంద్రం పూర్తి బాధ్యతతో



సిఎం డికె శివకుమార్

ఇజ్రాయెల్

# సంకీర్ణం తలనొప్పులు..

**గన్ని మోహన్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన గాజా శాంతి ప్రణాళికపై మధ్యప్రాచ్యదేశం ఇజ్రాయెల్లో రాజకీయ విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చాయి. హమాస్ పూర్తి స్థాయిలో నిరాయుధీకరణకు అంగీకరించిన తరువాతే ఇజ్రాయెల్ దళాలుగాజా నుంచి దశలవారీగా ఉపసంహరించుకుంటాయని ట్రంప్ ప్రకటించినప్పటికీ, ఈ ప్రతిపాదన ఇజ్రాయెల్ ప్రభుత్వంలోని కరుడుగట్టిన నేతలకు ఏ మాత్రం సంతృప్తికరంగా లేదు. ఇజ్రాయెల్ప్రభుత్వానికి చెందిన సీనియర్ అధికారులే ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రణాళిక ఇజ్రాయెల్ ప్రధాన లక్ష్యాన్ని పూర్తిగా నెరవేర్చలేదని విమర్శిస్తున్నారు. హమాస్ వద్దఉన్న ఆయుధాలను మాత్రమే కాకుండా, గాజా మొత్తం ప్రాంతాన్ని పూర్తిగా నిరాయుధీకరించి, అక్కడి సాయుధ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించిన తరువాతే తదుపరి శాంతి కార్యాచరణ చర్యలు చేపట్టాలన్నదే ఇజ్రాయెల్ ప్రధాన డిమాండ్ అని వారంతా ముక్తకంఠంతో చెపుతుంటే ఇప్పుడు ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ఈసవాళ్లను అధిగమించడంతలనొప్పిగానే మారుతోంది. అమెరికా పర్యటనలో ఉన్న నెతన్యాహు గాజాతోపాటు ఇరాన్‌పై మెగా భూతల దాడులకు ట్రంప్‌తో కలిసి సమగ్ర చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. నిజానికి ఇరాన్‌పై కాల్పుల విరమణ అనేది సుతరాము నెతన్యాహుకు ఇష్టంలేదు. ఒకదశలో ట్రంప్‌మందలింపులకు కూడా గురైన నెతన్యాహు చివరకు ఇజ్రాయెల్ ప్రజలకే ఓటువేసారు. ఇప్పుడు గాజా ఒప్పందం నెతన్యాహు పీఠం కదిలించే స్థాయివరకూ వచ్చిందంటే ఇజ్రాయెల్‌లోని సంకీర్ణ ప్రభుత్వం ఎన్నికలకు ముందే రద్దవుతుందా అన్న సందేహాలు చుట్టుముడుతున్నాయి. హమాస్ పూర్తిగా నిర్వీర్యం అయ్యే వరకు ఇజ్రాయెల్ సైన్యం 'యెల్లో లైన్'గా పిలిచే భద్రతా సరిహద్దు నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని రక్షణవర్గాలు నెతన్యాహుకు అల్టిమేటమ్ ఇచ్చినట్లు బహుముఖ ప్రచారం జరిగింది,ఈ యెల్లోలైన్ అనేది హమాస్ ఆధీనంలోని గాజా ప్రాంతం,ఇజ్రాయెల్ సైన్యం నియంత్రణలో ఉన్నప్రాంతాలను వేరుచేసే కీలక సరిహద్దుగా భావిస్తారు.ఈప్రణాళికను వ్యతిరేకిస్తున్న వారిలో జాతీయ భద్రతా మంత్రి ఇటామర్ బెన్‌గ్వీర్ మాత్రమేకాదు, మాజీ రక్షణమంత్రి, ఇస్రాయెల్ బీటేనూ పార్టీ నాయకుడు అవిగ్డోర్ లీబర్మన్‌లు కూడా ఉన్నారు. హమాస్‌తో ఎలాంటి ఒప్పందమైనా గతంలో జరిగిన తప్పిదాలనుమళ్లీ పునరావృతం చేయడమేనని ఆయన విమర్శించారు. అక్టోబర్ 7దాడులకు దారితీసిన విధానాలకుమళ్లీ అవకాశం కల్పించేలా ఈ ఒప్పందం ఉందని, హమాస్‌తో చర్చలు జరపడం కంటే ఆ సంస్థను పూర్తిగా నిర్మూలించడమే వీరంతా బెంజమిన్‌కు నూరిపోస్తున్నారు. మరోవైపు, హమాస్ కూడా ట్రంప్ ప్రతిపాదించిన క్రమాన్ని అంగీకరించేందుకుసిద్ధంగాలేదు. హమాస్ సీనియర్ నాయకుడు ఘాజీ హమద్ అల్ జజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఇజ్రాయెల్ దళాలు ముందుగా గాజా నుంచి పూర్తిగా వైదొలగితేనే నిరాయుధీకరణ ప్రక్రియపై ఆలోచిస్తామన్నారు.అంటే,ట్రంప్ ప్రతిపాదించినవిధంగా ముందుగా హమాస్ ఆయుధాలు అప్పగించడం కాకుండా, మొదట ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరణ జరగాలని హమాస్ కోరుతోంది. దీంతో ఇరు పక్షాల మధ్య షరతుల విషయంలో తీవ్ర విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాలు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూను రాజకీయంగా క్లిష్టపరిస్థితిలోకి నెట్టాయి.ఈఏడాది చివర్లో జరగనున్నపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ట్రంప్ మద్దతు నెతన్యాహూకు అత్యంతకీలకంగా మారింది.అలాంటి సమయంలో అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన ప్రణాళికను బహిరంగంగా వ్యతిరేకించడం రాజకీయంగా ప్రమాదకరంగా మారే అవకాశంఉందని నెత న్యాహు ముందే పసిగట్టారు.అయితే మరోవైపు, ఆయన ప్రభుత్వ కూటమిలోని కరుడు గట్టిన ఇజ్రాయెలీ నేతలు ట్రంప్ ప్రతిపాదనను పూర్తిగా తిరస్కరించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో అమెరికాతో సంబంధాలను కొనసాగించడంతో పాటు, దేశీయ రాజకీయ ఒత్తిడిని ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెతన్యాహూ ముందున్న ప్రధానసవాలుగామారింది. గాజాపైట్రంప్ ప్రతిపాదనలు నెతన్యాహూసంకీర్ణ ప్రభుత్వంలోని మితవాద నేతలకు ఎంతమాత్రం ఇష్టంలేదు. ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మంత్రి ఇటామార్ బెన్‌గ్వీర్ ఈ ఒప్పందాన్ని పూర్తిగా విరమించుకోవాలని నెతన్యాహూకుబహిరంగంగా సూచించారు. సామాజిక మాధ్యమంలో స్పందించిన మంత్రి బెన్‌గ్వీర్‌హమాస్ వంటి సంస్థలతో చర్చలు జరపడం సరైనమార్గం కాదని, వారితో వ్యవహరించాల్సింది కేవలం సైనిక చర్యలతోనేనని‌చెప్పారు. 2023అక్టోబర్ 7న జరిగిన ఘోర దాడుల అనంతరం గాజాపై ఇజ్రాయెల్ వైఖరి మరింత కఠినంగా ఉండాలన్నారు.గాజాలో హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడం,అక్కడి పరిస్థితులను పూర్తిగా మార్చడం మాత్రమేఇజ్రాయెల్ అంగీకరించే పరిష్కారమని తెగేసి చెప్పారు. ఈ అంశాన్ని తమ అత్యంత సన్నిహిత మిత్రదేశాలకూ నెత న్యాహూ స్పష్టంగా తెలియజేయాలని బెన్‌గ్వీర్ డిమాండ్ చేశారు. అయితే ట్రంప్‌చేసిన తాజా ప్రకటనపై ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ ఇప్పటివరకు బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. హమాస్‌తో సంబంధం ఉన్న ఏ ఒప్పందమైనా దేశీయ రాజకీయంగా అత్యంత సున్నితమైన అంశంగా మారిన నేపథ్యంలో ఆయన మౌనం ప్రాధాన్యత సంతరించుకుంది. గాజాయుద్ధం కొనసాగుతున్నవేళట్రంప్ ప్రకటించిన ఈశాంతి ప్రతిపాదనపై ఇజ్రాయెల్లో రాజకీయ విభేదాలు మరింత తీవ్రరూపందాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు హమాస్ నిరాయుధీకరణను ముందుకు తీసుకెళ్లాలన్న అంతర్జాతీయ ప్రయత్నాలు కొనసాగుతుండగా, మరోవైపు ఇజ్రాయెల్ ప్రభుత్వంలోనికరుడుగట్టిన ఇజ్రాయెల్ జాతీయవాదులు సైనికచర్యలే శాశ్వత పరిష్కారమని పట్టుబడుతుండటంతో ప్రధాని బెంజమిన్‌కు ఎటు వెళ్లాలనేది ఆయన మౌనం వీడితేకానీ ఆదేశ ప్రజలకు తెలిసేటట్లు లేదు. ●



నెతన్యాహు

# సామాజిక, ఆర్థిక అసమానతలు పెంచుతున్న 'ఏఐ'

**మేకిరి దామోదర్**


అగ్ని మనిషికి నాగరికతను ఇచ్చింది..అదే అగ్ని విధ్వంసానికీ కారణమైంది. అణుశక్తి విద్యుత్‌ను ఇచ్చింది. అణుబాంబునూ సృష్టించింది. ఇప్పుడు కృత్రిమ మేధ కూడా అదే కూడలిలో నిలిచింది. అది మానవాళిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందా? లేక నియంత్రణ లేకుంటే కొత్త అసమానతలు, కొత్త ప్రమాదాలకు కారణం అవుతుందా? అనే ప్రశ్నకు సమాధానం మన చేతుల్లోనే ఉంది. 'ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధ విప్లవం వేగంగా విస్తరిస్తోంది. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు, విద్య నుంచి న్యాయవ్యవస్థ వరకు, పరిశ్రమల నుంచి ప్రభుత్వ పాలన వరకు ప్రతి రంగంలోనూ ఏఐ ప్రభావం పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యధిక యువ సాంకేతిక నిపుణులున్న దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచ ఏఐ నైపుణ్య మానవ వనరుల్లో భారతీయుల వాటా గణనీయంగా ఉందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం దేశంలోని అధిక శాతం ఐటీ,తయారీ, బ్యాంకింగ్, ఆరోగ్య, ఈకామర్స్ సంస్థలు ఏదో ఒక రూపంలో ఏఐ సేవలను వినియోగిస్తున్నాయి. భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏఐ పాత్ర ప్రతి ఏడాది మరింత విస్తరిస్తోంది. అయితే ఏఐ అభివృద్ధి ఎంత వేగంగా జరుగుతుందో, దానికి సంబంధించిన చట్టాలు, నియంత్రణ వ్యవస్థలు అంత వేగంగా అభివృద్ధి చెందడం లేదు. ఈ అంతరమే భవిష్యత్తులో పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది. ఏఐవల్ల పరిశ్రమల్లో ఉత్పాదకత పెరుగుతోంది. యంత్రాల లోపాలను ముందుగానే గుర్తించడం, నాణ్యత నియంత్రణ, సరఫరా గొలుసు నిర్వహణ, ఆరోగ్య నిర్ధారణ, పంటల అంచనా, ఆర్థిక మోసాల గుర్తింపు, భాషా అనువాదం వంటి అనేక రంగాల్లో అద్భుత ఫలితాలు కనిపిస్తున్నాయి. విద్యార్థులకు వ్యక్తిగత అభ్యాసం, రైతులకు వాతావరణ సూచనలు, వైద్యులకు వేగవంతమైన రోగ నిర్ధారణ, ప్రభుత్వానికి మెరుగైన సేవలందించడంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది. అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం 2030నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏఐ సుమారు 15 ట్రిలియన్ డాలర్లకు పైగా అదనపు విలువను సృష్టించే అవకాశముంది. భారతదేశంలో కూడా వచ్చే దశాబ్దంలో లక్షలాది కొత్త సాంకేతిక ఉద్యోగాలకు ఏఐ దోహదం చేస్తుందని నిపుణులు అంచనావేస్తున్నారు.అయితే అదే సమయంలో కొన్ని కీలక ప్రశ్నలు ముందుకొస్తున్నాయి. ఏఐతీసుకునే నిర్ణయాలకుబాధ్యత వహించేది ఎవరు? తప్పు వైద్యసలహా ఇచ్చినా, నిర్దోషిని నేరస్థుడిగా గుర్తించినా, ఉద్యోగ నియామకంలో వివక్ష చూపినా బాధ్యత ఎవరిది? ఆల్గారిథమ్ ఎలా పనిచేసిందో ప్రజలకు తెలియకపోతే పారదర్శకత ఎలా సాధ్యం? ఇవన్నీ సమాధానం కోరుతున్న ప్రశ్నలే. ప్రస్తుతం అమల్లో ఉన్న సమాచార సాంకే తిక చట్టాలు, వ్యక్తిగత డేటా రక్షణ చట్టాలుమాత్రమే ఈ సవాళ్లన్నింటికీ సరిపోవు. అందుకే సమకాలీన అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ఏఐ విధానం, సమగ్రచట్టాలు, స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థ అవసరమని ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.ఏఐ వినియోగం పెరు గుతున్నకొద్దీ సంస్థలు కొత్త ప్రమాదాలను ఎదు ర్కొంటున్నాయి. ఉద్యోగులు తెలియకుండానే కంపెనీకి సం బంధించిన రహస్య సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉన్న ఏఐ వ్యవస్థల్లో నమోదు చేయడం ద్వారా విలువైన మేధో సంపత్తి బయటకు వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వినియోగదారులు ఇచ్చే సమాచారాన్ని ఆధారంగా చేసుకుని అనేక ఏఐనమూనాలు మరింత మెరుగవుతుంటాయి. అంటేసంస్థల అనుభవం,వ్యాపార వ్యూహాలు, సాంకేతిక పరిజ్ఞానం పరోక్షంగా ఇతరులకు చేరే అవకాశం ఉంటుంది.అందుకే ప్రతిసంస్థ తమకు ప్రత్యేకమైన సురక్షిత ఏఐ వాతావరణాన్ని రూపొందించుకోవాలి.ఉద్యోగులకు డేటా భద్రతపై శిక్షణ ఇవ్వాలి. ఏ సమాచారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఏఐలో నమోదు చేయవచ్చో, ఏది చేయకూడదో స్పష్టమైన విధానాలు ఉండాలి. మరోవైపు డీప్‌ఫేక్ సాంకేతికత పెద్ద సామాజిక సమస్యగా మారు తోంది. నకిలీ వీడియోలు, తప్పుడు ఆడియోలు, అసత్య ప్రచారం, ఆర్థిక మోసాలు,



> **భారతదేశం సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే బాధ్యతాయుతమైన ఏఐ చట్టాలు, స్వతంత్ర నియంత్రణ వ్యవస్థ, డేటా భద్రత, డీప్‌ఫేక్ నిరోధక విధానాలు, ఆల్గారిథమ్ పార దర్శకత, పౌర హక్కుల పరిరక్షణను సమన్వయం చేసే సమగ్ర విధానాన్ని రూపొందించాలి. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, వ్యక్తిగౌరవం అనే భారత రాజ్యాంగ మూల్యా లను మరింత బలోపేతం చేసే సాధనంగా ఏఐ నిలవాలి తప్ప, సామాజిక- ఆర్థిక అసమానతలను మరింత పెంచే ఆయుధంగా ఎప్పటికీ మారకూడదు. సాంకేతికతకు మనిషి యజమానిగా ఉండాలి. బానిసగా కాదు. అదే నిజమైన డిజిటల్ భారత నిర్మాణానికి మార్గం.**

ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి.ముఖ్యం గా మహిళలను లక్ష్యంగా చేసుకున్న డీప్‌ఫేక్ కంటెంట్ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇది వ్యక్తిగత గౌరవానికే కాక ప్రజాస్వామ్యానికి కూడా ప్రమాదకరం. అందుకే ఏఐ సంస్థలు, ప్రభుత్వాలు, సామాజిక మాధ్యమ సంస్థలు కలిసి బాధ్యతాయుతమైన నియం త్రణ వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉంది. కృత్రిమ మేధ తటస్థమని చాలా మంది భావిస్తారు. కానీ అది శిక్షణ పొందే డేటాలోనే వివక్ష ఉంటే, అదే వివక్షను మరింత బలపరు స్తుందని ఐక్యరాజ్య సమితి, యునెస్కో తది తర సంస్థల నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఉద్యోగ నియామకాలలో ఉపయోగించే కొన్ని ఏఐ వ్యవస్థలు పురుషులను నాయకత్వ పాత్రలకు, మహిళలను సంరక్షణ, గృహ బాధ్యతలకు ఎక్కువగా అనుసం ధానించే ధోరణి కనబరుస్తున్నాయని పరిశోధనలు వెల్లడించాయి. గతంలో సమాజంలో ఉన్న పక్ష పాతాలు డేటా రూపంలో ఏఐలోకి ప్రవేశిస్తే, అవే భవిష్యత్ నిర్ణ యాల్లోనూ ప్రతిబింబించే ప్రమాదం ఉంది. అలాగే మహి ళలపై డీప్‌ఫేక్‌ల దుర్వినియోగం తీవ్రమవు తోంది. దీనివల్ల వారి వ్యక్తిగత గౌరవం, ఉపాధి అవకాశా లు, మానసిక ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందుకే ఏఐ వ్యవస్థలు రూపొందించే సంస్థలు పారదర్శకత, నిష్పాక్షికత, మానవ హక్కుల పరిరక్షణను తప్పనిసరి ప్రమాణా లుగా పాటించాలి. ఆల్గారిథమ్‌లను స్వతంత్రంగా పరీక్షించే విధానాలు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు, బాధితులకు న్యాయం చేసే చట్టబద్ధ వ్యవస్థలు ఏర్పడాలి. భారతదేశం ఇప్పటికే ఇండియా ఏఐ మిషన్ ద్వారా దేశీయ ఏఐ సామ ర్థ్యాల అభివృద్ధికి చర్యలు ప్రారంభించింది. ఇప్పుడు తదు పరి దశగా బాధ్యతాయుతమైన ఏఐ పాలనకు చట్టబద్ధ మైన రూపురేఖలు రూపొందించడం అత్యంత అవసరం. కృత్రిమ మేధ మనిషిని భర్తీ చేయడానికి కాదు, అతని సామర్థ్యాన్ని విస్తరించడానికి వచ్చిన సాంకేతిక విప్లవం. కానీ దానికి నైతికత, పారదర్శకత, జవాబుదారీతనం, మానవ హక్కుల పరిరక్షణ అనే నాలుగు స్తంభాలు లేకపోతే అదే సాంకేతికత అసమానతలకు, అన్యాయాలకు, సామాజిక విభేదాలకు కారణమవుతుంది. ఆవిష్కరణలను అడ్డుకోవడం పరిష్కారం కాదు. నియంత్రణలేని ఆవిష్కరణలు కూడా శ్రేయస్కరం కావు. అందువల్ల భారతదేశం సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే బాధ్యతాయుతమైన ఏఐ చట్టాలు, స్వతంత్ర నియంత్రణ వ్యవస్థ, డేటా భద్రత, డీప్‌ఫేక్ నిరోధక విధానాలు, ఆల్గారిథమ్ పార దర్శకత, పౌర హక్కుల పరిరక్షణను సమన్వయం చేసే సమగ్ర విధానాన్ని రూపొందించాలి. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, వ్యక్తిగౌరవం అనే భారత రాజ్యాంగ మూల్యా లను మరింత బలోపేతం చేసే సాధనంగా ఏఐ నిలవాలి తప్ప, సామాజిక- ఆర్థిక అసమానతలను మరింత పెంచే ఆయుధంగా ఎప్పటికీ మారకూడదు. సాంకేతికతకు మనిషి

# ఇంట్లో మంటపెడుతున్న ఎల్‌నినో!



ఆగస్టులో సాధారణం కంటే తక్కువ వర్షపాతం

అసాధారణంగా వేడెక్కిన మహాసముద్రాలు

కొన్ని ప్రాంతాల్లో కరవు, మరికొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు

ఐరాస వాతావరణ సంస్థ, భారత్ వాతావరణ సంస్థల అంచనా

**న్యూఢిల్లీ, ఆగస్టు1:**భారత్‌లో నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది తీవ్రమైన వర్షపాత లోటు నుంచి భారీ వర్షాల వరకు హెచ్చుతగ్గులను ఎదుర్కొంటున్న తరుణంలో, మరో కొత్త ముప్పు రాబోతోంది. రాబోయే కొద్ది నెలల్లో ఎల్ నినో మరింత బలపడి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి (యుఎన్) వాతావరణ సంస్థ హెచ్చ రించింది. ప్రపంచ వాతావరణ సంస్థ చేసిన ఈ హెచ్చరికల నేపథ్యంలో, భారత వాతావరణ శాఖ ఇప్పటికే ఆగస్టు నెలలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. ఇది రుతుపవనాల రెండో అర్ధభాగం సాధారణం కంటే బలహీనంగా ఉండే అవకాశం ఉందనే ఆం దోళనలను రేకెత్తిస్తోంది. డబ్ల్యుఎంఒ అంచనా ప్రకారం, ఈ 'సూపర్ ఎల్ నినో' ఆగస్టు–అక్టోబర్ 2026 కాలంలో మరింత బలపడనుంది. అసాధారణంగా వేడెక్కిన మహాసముద్రాలు, సాను కూల హిందూ మహాసముద్ర ద్విధ్రువ ప్రభా వంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. అలాగే, ఇది వర్షపాత సరళిని గణనీయంగా మార్చివేస్తుందని, కొన్ని ప్రాంతాలలో అధిక వర్షాలు కురిస్తే, మరికొన్ని ప్రాంతాలు కరువు ముప్పును ఎదుర్కొనే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

డబ్లుఎంఒ తాజా నివేదిక ప్రకారం ఆగస్టు నుండి అక్టోబర్ 2026 మధ్యకాలంలో ఎల్ నినో అత్యంత తీవ్రరూపం దాల్చనుంది. పసిఫిక్ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2.9డిగ్రీల కంటే ఎక్కువగా పెరిగే అవకాశం ఉం డటమే దీనికి ప్రధాన కారణం. దక్షి ణ ఆసియా ముఖ్యంగా భారత ఉపఖండంలో ఈ కాలంలో వర్షపాతం బాగా తగ్గిపోనుంది. ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే ఎక్కువగా నమోదు కావడం వల్ల తాగునీటి సరఫరా, వ్యవసాయ రంగాలు తీవ్ర ఒత్తిడికి గురవుతాయి.

ఈ ఏడాది భారతదేశ రుతుపవనాల గమనం అసమానంగా సాగింది. రుతుపవనాల పురోగతి దేశవ్యాప్తంగా వారాల తరబడి నిలిచిపోవడంతో, జూన్ నెల ముగిసేసరికి 39.8శాతం వర్షపాత లోటు ఏర్పడింది. ఇది గత శతాబ్ద కాలంలో అత్యంత పొడిగా మారిన జూన్ నెలల్లో ఒకటిగా నిలిచింది.

అయితే, జులై నెలలో అనేక అల్పపీడన వ్యవస్థలు సక్రియంగా మారడంతో వర్షాలు బాగా పుంజుకుని, మధ్య, పశ్చిమ, ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాలలో విస్తారంగా కురి శాయి. వర్షపాతం పుంజుకున్నప్పటికీ, కొన్ని ప్రాం తాలలో అధిక వర్షాలు కురిస్తే, మరికొన్ని ప్రాం తాలు ఇంకా లోటును ఎదుర్కొంటూనే ఉన్నాయి. జులైలో మెరుగుదల కనిపించినప్పటికీ, ఆగస్టులో వర్షపాతం సాధారణ స్థాయికి దిగువన, అంటే లాంగ్ పీరియడ్ సగటు (ఎల్‌పీఏ)లో సుమారు 94శాతం మాత్రమే ఉండే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. రుతుపవనాల ద్వితీయార్థంలో ఎల్ నినో మితమైన నుంచి బలమైన స్థాయికి చేరుకోవచ్చని, ఇది వర్షపాత పంపిణీలో అనిశ్చితిని పెంచుతుందని వాతావరణ శాఖ పేర్కొంది.

ఆగస్టు- అక్టోబర్ మధ్య కీలక ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత క్రమరాహిత్యాలు 2.9 డిగ్రీల సెల్సియస్‌ను దాటవచ్చని, ఇది బలమైన ఎల్ నినోను సూచిస్తున్నట్లు డబ్ల్యుఎంఒ తెలిపింది.

అతి తీవ్రమైన ఉష్ణోగ్రతలు, కార్చిచ్చు లు, రికార్డు స్థాయి సముద్రపు ఉష్ణోగ్రతలతో ఇప్పటికే సతమతమవుతున్న భూమికి ఈ వాతావరణ దృగ్విషయం మరింత ఆందోళన కలిగిస్తోందని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ హెచ్చరించారు. 'ఎల్ నినో కేవలం తలుపు తట్టడం లేదు. నేరుగా ఇంట్లోకి వచ్చేసి మంటలు పెం చుతోంది. ఇది కేవలం ట్రైలర్ మాత్రమే, రాబోయే రోజుల్లో మానవాళి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత భయానకంగా మారనుందని ఐక్య రాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ హెచ్చరించారు.

సాధారణంగా ఎల్ నినో ప్రతి 2 నుండి 7 సంవ త్సరాలకు ఒకసారి సంభవిస్తుంది. ఇది దాదాపు ఒక సంవత్సరం పాటు కొనసాగుతుంది. వాతా వరణ సమాచారాన్ని కేవలం వినడమే కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే ముఖ్యం అని డబ్ల్యుఎంఒ సెక్రటరీ జనరల్ సెలెస్టే సౌలో తెలి పారు. 'వాతావరణ మార్పుల నుంచి ఉపద్ర వాలను నివారించాల్సింది మనుషులే. ప్రభు త్వాలు, ప్రజలు ఇప్పుడే తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి' అని ఆమె సూచించారు.

## కేంద్రం వద్ద 2,530 కి.మీ. రేంజ్ క్షిపణి

### 6, 7 తేదీల్లో పరీక్షించే అవకాశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:**హిందూ మహాసముద్రంలో భారత్ మరో లాంగ్ రేంజ్ క్షిపణి ప్రయోగానికి రంగం సిద్ధంచేస్తోంది. ఈ నెల 6, 7 తేదీల్లో ఈ టెస్ట్ జరిగే అవకాశం ఉంది. దాదాపు 2,530 కిలోమీటర్ల పరిధిని లక్ష్యంగా చేసుకుని ఈ పరీక్ష జరుగనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి భారత అధికారులు ఇప్పటికే గగనతలం, సముద్ర మార్గాలకు వర్తించేలా నోటమ్ (నోటీస్ టు ఎయిర్‌మెన్) హెచ్చరికలను సైతం జారీ చేశారు. ఈ తాజా పరిణామం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భద్రతా నియమాల ప్రకారం ఏదైనా క్షిపణి పరీక్షించే సమయంలో ఆ ప్రాంతంలో ప్రయాణించే పౌర విమానాలు, రవాణా నౌకల భద్రత కోసం ఇలాంటి నోటీసులను జారీ చేస్తుం టారు. ఈ నిర్దేశిత కారిడార్ సాధారణంగా ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపంలో మొదలై ఉంటుంది. డీఆర్‌డీఓ, స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఈ పరీక్షలను సమన్వయం చేయ నున్నాయి. రక్షణమంత్రిత్వ శాఖ దీన్ని వర్గీకృతంగా చూస్తుంది. ఇది లాంగ్ రేంజ్ మిస్సైల్. అగ్నిసిరీస్‌కు చెందినది గానీ, జలాంతర్గామి నుంచి ప్రయో గించే కె-4 బాలిస్టిక్ క్షిపణి ఆధునాతన వెర్షన్ అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. భారత్ వద్ద ఇప్పటికే 5,000 కిలోమీటర్ల వ్యూహాత్మక పరిధి గల అగ్ని 5 వంటి అత్యాధునిక క్షిపణులు అందుబాటులో ఉన్నాయి. సముద్ర ఆధారిత అణు నిరోధక సామర్థ్యాన్ని బలోపేతం చేయ డంలో ఈ తాజా పరిధి చాలా కీలకం కానుంది. హిందూ మహాసముద్ర ప్రాంతం భౌగోళికంగా భారత్ రక్షణకు అత్యంత వ్యూహాత్మకమైనది పొరుగునే ఉన్న చైనా, పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే సవాళ్లను తిప్పికొట్టడానికి ఈ లాంగ్ రేంజ్ క్షిపణులు రక్షణ కవచంలా పనిచేస్తాయి. భూమి, ఆకాశం, జల మార్గాల నుండి పరస్పర దాడులను అడ్డుకోగల న్యూక్లియర్ ట్రయాడ్ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి భారత్ ప్రయ త్నిస్తోంది. ఇందులో భాగంగానే తాజా మిస్సైల్ టెస్ట్ నిర్వహించనుంది.

## 20వేల డాలర్లు చెల్లిస్తేనే వీసాలు

### 50 దేశాలపై అమెరికా 'బాండ్' బాంబ్



**వాషింగ్టన్, ఆగస్టు 1 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏ విషయంలో పిడుగులాంటి వార్త చెప్తారో తెలియని పరిస్థితి నెలకొంది. తాజా గా ఆయన యంత్రాంగం 50 దేశాలపై వీసా బాండ్ బాంబ్ వేసింది. బి–1 (వ్యాపారం), బీ–2 (పర్యాటకం) వీసాల జారీకి శాశ్వత వీసా బాండ్ ప్రోగ్రామ్‌ను తీసుకువచ్చింది. దీనికింద ఆ దేశాల పర్యాటకులు 20 వేల డాలర్ల బాండ్ సమర్పిం చాల్సి ఉంటుంది.యుఎస్ వీసా బాండ్ ప్రోగ్రామ్ తొలుత పైలట్ కార్యక్రమంగా ప్రారంభమైంది. ఇప్పుడు యుఎస్ ప్రభుత్వం దీనికి కొన్ని మా ర్పులు చేసి, విస్తృత స్థాయిలో అమల్లోకి తీసుకు వస్తోంది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. 50 నిర్దేశిత దేశాల నుంచి వ్యాపారం, పర్యాటకం వంటి తాత్కాలిక పనుల కోసం వచ్చే సందర్శకులు కొంత మొత్తాన్ని డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు ఈ నెల 3 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ ప్రోగ్రామ్ వల్ల వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉండిపోయేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపో యిందని అధికారులు గుర్తించారు. దీంతో దీనిని శాశ్వతంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఫెడరల్ రిజిస్టర్ నోటీసు ప్రకారం పైలట్ ప్రోగ్రామ్ కింద ఎంపిక చేసిన దరఖాస్తుదారులు బాండ్ రూపంలో డిపాజిట్ చేసే మొత్తం 5,000డాలర్లు, 10 వేల డాలర్లు, గరిష్ఠ మొత్తం 15 వేల డాలర్లుగా ఉంది. తుది నిబంధనల్లో 5,000 డాలర్ల ఆప్షన్‌ను తొలగించారు. గరిష్ఠ మొత్తాన్ని 20 వేల డాలర్లకు పెంచారు.

**ఈ నిబంధనలు ఎవరికంటే?:** వీసా ఓవర్ స్టే రేటు ఎక్కువగా ఉన్న 50 దేశాల పౌరులకు ఈ నిబం ధనలు వర్తిస్తాయి. ఈ జాబితాలో ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా దేశాలు ఉన్నాయి. భారత్ పేరు లేకపోవడం ఊరటనిచ్చే విషయం. ఈ బాండ్ పరిధిలోకి వచ్చే ప్రయాణికులు కేవలం కమర్షియల్ విమానాల్లోనే అమెరికాకు రాకపోకలు సాగించాలి. ఇక, వీసా తిరస్కరణకు గురైన సం దర్భంలో, నిర్దేశిత గడువులోగా అమెరికాలో పను లు ముగించుకొని వెళ్లిన సమయంలో ఈ బాండ్ మొత్తం రీఫండ్ అవుతుంది. వీసా గడువు దాటి నా అక్కడే ఉంటే ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఫ్రీజ్ చేస్తుంది.

## పేపర్ లీకేజిల కట్టడి బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** దేశంలో పేపర్ లీకేజీలను అరికట్టేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ అమెండ్‌మెంట్ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆమోదించారు. దీంతో ఇకపై ఈ బిల్లు చట్టంగా అమలులోకి రానుంది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్, 2026 పేరుతో రూ పొందిన ఈ బిల్లును ఈ వారంలోనే పార్లమెంట్ ఆమోదించింది. అటు లోక్‌సభలో చర్చ అనం తరం ఆమోదం పొందగా, మరుసటి రోజు రాజ్య సభలో కూడా ఆమోదం లభించింది. దీంతో వెం టనే ఈ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు పంపింది ప్రభుత్వం. ఇటీవల నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన గురించి తెలిసిందే. ఈ ఉద్యమం నేపథ్యంలో కేంద్రం పేపర్ లీకేజీలను అరికట్టేలా కొత్త బిల్లును తీసుకొచ్చింది. ఇదే అంశంలో 2024లో తెచ్చిన బిల్లుకు సవరణలు తెస్తూ కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లును కాంగ్రెస్ సహా అనేక ప్రతిపక్షాలు వ్యతిరేకిం చాయి. ఈ బిల్లు ద్వారా పూర్తిస్థాయిలో పేపర్ లీకేజీలను అరికట్టలేమని ప్రతిపక్షాలు వ్యాఖ్యా నించాయి. పేపర్ లీకేజీలను అడ్డుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందువల్లే కొత్త బిల్లును రూపొందించామని కేంద్రం సమర్థిం చుకుంది. కొత్త బిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే కఠిన శిక్షలు, జరిమానాలు విధిస్తారు. పేపర్ లీకేజీ కేసులను విచారించేందుకు ప్రతి రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తా రు. 90 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి, శిక్షలు విధించేలా ఈ కోర్టులు నిరంతరం పని చేస్తాయి. పాతబిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే వ్యక్తి గతంగా రూ.10లక్షల వరకు జరిమానా విధిం చేవారు.కొత్త బిల్లు ప్రకారం రూ.50 లక్షల వరకు జరిమానావిధిస్తారు. ఒకవేళ సంస్థలు, వ్యవస్థీకృ తంగా నేరానికి పాల్పడితే రూ.10 కోట్ల వరకు జరిమానా విధిస్తారు.గతంలో గరిష్టంగా మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు శిక్ష విధించేవారు. ఇప్పుడు ఐదు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్ష విధి స్తారు. ఇంతకుముందు కేంద్ర దర్యాప్తు సంస్థలు పేపర్ లీకేజీ కేసులపై విచారణ జరిపేది. కానీ, ఇకపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీంలు ఈ కేసుల్ని విచా రిస్తాయి.గతంలో పేపర్ లీకేజీ కేసుల విచా రణకు కాల పరిమితి అంటూలేదు. కొత్తబిల్లు ప్రకారం ఈకేసుల విచారణనురెండునెలల్లో పూర్తి చేయాలి.


AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## సెక్యూరిటైజేషన్ 2002 చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, "ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" 01 ఏప్రిల్ 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" లో విలీనం చేయబడింది. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారిగా, రుణ ఖాతా నిరర్థక ఆస్తి (NPA)గా మారినందున, అధీకృత అధికారి "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002" లోని సెక్షన్ 13(2) కింద, పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారులకు (వీరందరినీ కలిపి "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజులలోపు పూర్తి మొత్తాన్ని జమ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తాకట్టు ఆస్తులు/హామీ ఆస్తుల వేలం ద్వారా ఆ మొత్తం వసూలు చేయబడుతుంది. అందువల్ల, రుణగ్రహీతలైన మీరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని జమ చేయాలని తెలియజేయడమైనది, లేని పక్షంలో, సదరు చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/హామీ ఆస్తులను అమ్మకం కోసం స్వాధీనం చేసుకోవడానికి స్వేచ్ఛగా ఉంటారు.

రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, ఈ నోటీసును స్వీకరించిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, హామీదారు రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా ఉంచిన ఆస్తులలో దేనినీ అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయడం మీకు నిషేధించబడింది మరియు నిరోధించబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) మరియు రూల్ 3(5) ప్రకారం, వేలం నోటీసు ప్రచురణకు ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన మీదట రుణగ్రహీతలు తమ హామీగా ఉంచిన ఆస్తిని విడిపించుకోవడానికి అర్హులు అని, ఆ తర్వాత వేలం ఉనికిలో ఉండదని రుణగ్రహీతల దృష్టికి తీసుకురాడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు/రుణ ఖాతా నం. | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు యొక్క తేదీ మరియు మొత్తం | తనఖా పెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24630000083860, గుడె కృష్ణ (రుణగ్రహీత), గుడె సుబ్బలక్ష్మి (సహ-రుణగ్రహీత), | 05-జూన్-26 రూ. 4,97,565/- నాలుగు లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే 04-జూన్-26 నాటికి | సర్వే నం. 46లో, హుక్కుంపేట గ్రామ పంచాయతీ, హుక్కుంపేట గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, శ్రీ కడియం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉన్న స్థలం మరియు డాబా ఇల్లు D.No. 104-11-430. దీని విస్తీర్ణం 40.33 చదరపు గజాలు లేదా 33.72 చదరపు మీటర్లు. ఈ ఆస్తి ఈ క్రింది సరిహద్దుల మధ్య ఉంది: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య 40.33 చదరపు గజాల లేదా 33.72 చ.మీ. స్థలం మరియు అందులో ఉన్న RCC డాబా ఇల్లు; దీనితో పాటు తలుపులు, ద్వారబంధాలు, సీలింగ్, విద్యుత్ కనెక్షన్, నీటి వసరులు, సాధారణ దారులు మరియు అన్ని సాధారణ అనుబంధ హక్కులు కలిగి ఉంటుంది. |
| (లోన్ ఎ/సి నెం.) 24660000116440, హెచ్. మస్తాన్ (రుణగ్రహీత), ఎస్. తారిధి (సహ-రుణగ్రహీత), | 09-జూన్-26 రూ. 3,42,859/- మూడు లక్షల నలభై రెండు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 09-జూన్-26 నాటికి | చిత్తూరు జిల్లా - చిత్తూరు రూరల్ సబ్-డిస్ట్రిక్ట్ - చిత్తూరు జిల్లా పరిషత్ గంగాధర నెల్లూరు మండలం - వింజం గ్రామ పంచాయతీ - వింజం గ్రామం - అనలకంద్రిగ గ్రామ కంఠం, సర్వే నం. 852 - RCC ఇల్లు మరియు స్థలం. ఈ స్థలం యొక్క కొలతలు: తూర్పు నుండి పడమరకు 15 అడుగులు లేదా 4.575 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 45.4 అడుగులు లేదా 12.75 మీటర్లు. 680 చదరపు అడుగులు లేదా 75.55 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు దానిలో నిర్మించిన 339.90 చదరపు అడుగుల విస్తీర్ణం గల R.C.C. ఇల్లు, అలాగే ఇతర నిర్మాణాలు, అమరికలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌తో సహా. అసెస్‌మెంట్ నం. 521 మొదలైనవి. |
| (లోన్ ఎ/సి నెం.) 22630000054879, పసుపులేటి శ్రీనివాస రావు (రుణగ్రహీత), పసుపులేటి శివ నాగేశ్వర రావు (సహ-రుణగ్రహీత), పసుపులేటి స్వాతి (సహ-రుణగ్రహీత), పసుపులేటి అంజమ్మ (సహ-రుణగ్రహీత) | 12-జూన్-26 రూ. 12,72,811/- పన్నెండు లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల పదకొండు రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | గుంటూరు జిల్లా, తెనాలి రెవెన్యూ డివిజన్, తెనాలి పశ్చిమ ఉప-జిల్లా, తెనాలి మండలం, సంగంజాగర్లమూడి గ్రామ పంచాయతీ, సంగంజాగర్లమూడి గ్రామం, సర్వే నం. 108/7, ఇంటి నం. 4-84 సమీపంలో, 101 చదరపు గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. |
| (లోన్ ఎ/సి నెం.) 22630000058152, సిద్ధ యేసు ప్రసాద్ (రుణగ్రహీత), సిద్ధ పద్మ (సహ-రుణగ్రహీత), సిద్ధ చక్రరావు (సహ-రుణగ్రహీత) | 12-జూన్-26 రూ. 7,29,044/- ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల నలభై నాలుగు రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | కాకినాడ జిల్లా, పిఠాపురం SRO పరిధిలోని గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో, సర్వే నంబర్ 395లో, ఇంటి నంబర్ 7-101 సమీపంలో ఉన్న 119.16 చదరపు గజాల ఖాళీ స్థలం. దీని సరిహద్దుల మధ్య 119.16 చదరపు గజాల ఖాళీ స్థలం, సాధారణ దారులు, నీటి పారుదల మార్గాలు మరియు అన్ని రకాల అనుబంధ హక్కులు కలిగి ఉంటుంది. |
| (లోన్ ఎ/సి నెం.) 22660001284088, N కేశవయ్య (రుణగ్రహీత), N స్వర్ణలత (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 8,05,659/- ఎనిమిది లక్షల ఐదు వేల ఆరు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ సబ్-డిస్ట్రిక్ట్, రామచంద్రాపురం మండలం, నెన్నూరు గ్రామం. సర్వే నంబర్ 11/2, అసెస్‌మెంట్ నంబర్ 320 (పాత ఇంటి నంబర్ 1-320, ప్రస్తుత ఇంటి నంబర్ 1-259, అసెస్‌మెంట్ నంబర్ 288 లోని RCC ఇల్లు. ఈ RCC ఇంటి కొలతలు: తూర్పు-పడమర దిశలలో ఇరువైపులా 23 అడుగులు లేదా 7.015 మీటర్లు, ఉత్తర-దక్షిణ దిశలలో ఇరువైపులా 24 అడుగులు లేదా 7.32 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 550 చదరపు అడుగులు లేదా 61.33 చదరపు గజాలు; ఇంటి ప్లింత్ ఏరియా 552 చదరపు అడుగులు. |
| (లోన్ ఎ/సి నెం.) 23630000020392, రెడ్డిపోగు అయ్యస్వాములు (రుణగ్రహీత), రెడ్డిపోగు ఆయమ్మ (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 12,54,385/- పన్నెండు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | కర్నూలు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు జిల్లా పరిధిలోని ఆస్తి వివరాలు: కర్నూలు నగరం, ధర్మపేట ప్రాంతం, వార్డు నం. 40, సర్వే నం. 77/2 లోని ఇంటి నం. 40/787/6/B (అసెస్‌మెంట్ నం. 1016006371) వద్ద గల 49.00 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఆస్తి గ్రౌండ్ ఫ్లోర్ - 400 చదరపు అడుగులు. |
| (లోన్ ఎ/సి నెం.) 23660002166452, గారిక శ్రీనివాసరావు (రుణగ్రహీత), గారిక వరలక్ష్మి (సహ-రుణగ్రహీత), గారిక పద్మావతి (సహ-రుణగ్రహీత) | 12-జూన్-26 రూ. 10,14,067/- పది లక్షల పద్నాలుగు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | సర్వే నం. 343/2A లోని 96.8 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఆస్తి అసెస్‌మెంట్ నం.858 అనిగండ్లపాడు గ్రామం, అనిగండ్లపాడు గ్రామ పంచాయతీ పరిధి, పెనుగంచిప్రోలు మండలం, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రీ, ఎన్.టి.ఆర్ కృష్ణా జిల్లాలో ఉన్న డోర్ నం. 5-58 గల ఆస్తి హద్దులతో సహా. |
| (లోన్ ఎ/సి నెం.) 24660001395945, గొడపేరు మాలకొండయ్య (రుణగ్రహీత), గొడపేరు లక్ష్మి (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 6,84,617/- రూ. ఆరు లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పదిహేడు మాత్రమే 11-జూన్-26 నాటికి | ఆస్తి నం. 9646/2024, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు ఆర్.డి., కందుకూరు ఎస్.డి. వలేటివారిపాలెం మండలం, లింగపాలెం గ్రామ పంచాయతీ, లింగపాలెం గ్రామం, సవాబుపాలెం రెవెన్యూ గ్రామకంఠం, సర్వే నం. 227/4; తూర్పు-దక్షిణం 40 అడుగులు మరియు పడమర-ఉత్తరం 40 అడుగుల కొలతలతో మొత్తం 177.77 చదరపు గజాల విస్తీర్ణం, అలాగే అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. |
| (లోన్ ఎ/సి నెం.) 24660001343204, పోట్లూరి లక్ష్మయ్య (రుణగ్రహీత), పోట్లూరి శివపార్వతి (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 6,35,229/- రూ. ఆరు లక్షల ముప్పై ఐదు వేల రెండు వందల ఇరవై తొమ్మిది మాత్రమే 11-జూన్-26 నాటికి | ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్‌డి, అమ్మనబ్రోలు ఎస్.డి, నాగులుప్పలపాడు మండలం, కనపర్తి గ్రామం, సర్వే నం. 737లో ఉన్న స్థలం; మొత్తం 242 చదరపు గజాల విస్తీర్ణంలో, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 504 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ఇల్లు. |
| (లోన్ ఎ/సి నెం.) 24660001802442, బొల్ల సుధాకర్ (రుణగ్రహీత), బొల్ల సత్యవేణి (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 7,95,217/- ఏడు లక్షల తొంభై ఐదు వేల రెండు వందల పదిహేడు రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం సబ్-డివిజన్, ఇరగవరం మండలం, కాకుల ఇల్లిందలపర్రు గ్రామం, R.S. నం. 29-10లో, డోర్ నం. 3-179 కలిగిన 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. సరిహద్దులు (అసలు అమ్మకపు పత్రం, డాక్యుమెంట్ నం. 9170/2024 ప్రకారం): పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన మొత్తం 121 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం. |
| (లోన్ ఎ/సి నెం.) 24660001947468, బంటుమిల్లి సతీష్ బాబు (రుణగ్రహీత), బంటుమిల్లి సుశీల (సహ-రుణగ్రహీత), | 11-జూన్-26 రూ. 10,55,169/- పది లక్షల యాభై ఐదు వేల నూట అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | ఏలూరు జిల్లా, పెద్దూరు సబ్-డివిజన్, పెదపాడు మండలం, వట్లూరు పంచాయతీ, వట్లూరు గ్రామం, డోర్ నం. 12-2 వద్ద, R.S. నం. 458/1లో ఉన్న 228.33 చదరపు గజాల విస్తీర్ణం మరియు అందులోని RCC డాబా భవనం మరియు సరిహద్దులు తూర్పు నుండి పడమర మరియు ఉత్తరం నుండి దక్షిణం మొత్తం 228.33 చ.గ. ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో సహా. |
| (లోన్ ఎ/సి నెం.) 24660002356073, పట్నాన మణికంఠ (రుణగ్రహీత), పట్నాన జానకి (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 5,39,734/- రూపాయలు ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల ముప్పై నాలుగు మాత్రమే 11-జూన్-26 నాటికి | రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ నం. 5936/2024 ద్వారా కలిగి ఉన్న ఖాళీ స్థలం ఆస్తి. ఇది విజయనగరం జిల్లా, వంగర మండలం, ఎం.సీతారాంపురం పంచాయతీ, ఎం.సీతారాంపురం (M.S.R. Puram) రెవెన్యూ గ్రామం, పాలకొండ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉంది; ప్రస్తుతం శ్రీ పట్నాన మణికంఠ తండ్రి: మురళి గారికి చెందింది. షెడ్యూల్ ఆస్తి వివరాలు: రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ నం. 5936/2024 కలిగిన ఖాళీ స్థలం; ఈ ఖాళీ స్థలం గ్రామకంఠం సర్వే నం. 79-3 పరిధిలో ఉంది; ఇది విజయనగరం జిల్లా, వంగర మండలం, ఎం.సీతారాంపురం పంచాయతీ, ఎం.సీతారాంపురం (M.S.R. Puram) రెవెన్యూ గ్రామం, పాలకొండ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉంది; కొలతలు: తూర్పు-పడమర 30.11 అడుగులు లేదా 3.35 మీటర్లు, ఉత్తర-దక్షిణం 46 అడుగులు లేదా 14.02 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 56.22 చదరపు గజాలు లేదా 47.22 చదరపు మీటర్లు; దీనికి ఈ క్రింది సరిహద్దులు ఉన్నాయి. |
| (లోన్ ఎ/సి నెం.) 24660002413736, కోడమంచిలి మల్లికార్జునరావు (రుణగ్రహీత), కోడమంచిలి శాంతకుమారి (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 7,81,380/- ఏడు లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల ఎనభై రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | ఆస్తి వివరాలు: డోర్ నం. 6-232, ఆర్‌ఎస్ నం. 251-5, విస్తీర్ణం 144.71 చదరపు గజాలు, చోడెల్ల గ్రామం, ఆలమూరు మండలం ఆలమూరు సబ్-రిజిస్ట్రీ పరిధి; ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా మొత్తం 144.71 చదరపు గజాల విస్తీర్ణం గల ఆస్తి. |
| (లోన్ ఎ/సి నెం.) 23660002279579, షేక్ ముర్తుజా (రుణగ్రహీత), షేక్ దౌలత్ బీ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 7,79,907/- ఏడు లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల ఏడు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | స్థిరాస్తి వివరాలు: సర్వే నం. 368/B, ఇంటి నం. 19-175/2/2, 19వ వార్డు, అసెస్‌మెంట్ నం. 6175, వెల్గోడు గ్రామ పంచాయతీ & గ్రామం, వెల్గోడు మండలం, నంద్యాల జిల్లా బండిఆత్మకూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి; విస్తీర్ణం: 66.10 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం: 445.31 చదరపు అడుగులు. సరిహద్దులు/కొలతలు: తూర్పు-పడమర: 13 అడుగుల 11 అంగుళాలు; ఉత్తర-దక్షిణం: 42.9 అడుగులు మరియు అంగుళాలు; మొత్తం విస్తీర్ణం: 66.10 చదరపు గజాలు. |
| (లోన్ ఎ/సి నెం.) 23660001584292, శ్రీమతి బందారు సుజాత - దివంగత శ్రీ బందారు లక్ష్మణరావు గారి భార్య మరియు చట్టపరమైన వారసురాలు (సహ-రుణగ్రహీత & దివంగత శ్రీ బందారు లక్ష్మణరావు - రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసురాలు), | 16-జూన్-26 రూ. 1,33,244/- ఒక లక్షా ముప్పై మూడు వేల రెండు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | కొండపల్లి గ్రామం, కొండపల్లి గ్రామ పంచాయతీ పరిధి, ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, ఎన్.టి.ఆర్ జిల్లాలోని R.S.No. 293/1లో గల 48.4 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనంతో కూడిన ఆస్తి దీని సరిహద్దులు... |
| (లోన్ ఎ/సి నెం.) 24660000883374, ఓడుగు రమేష్ (రుణగ్రహీత), ఓడుగు సునీత (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 6,55,721/- ఆరు లక్షల యాభై ఐదు వేల ఏడు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | కృష్ణా జిల్లా - మచిలీపట్నం SRO - మచిలీపట్నం మండలం - బందరుకోట, D.No.31/40-A వద్ద గల 81.66 చదరపు గజాల విస్తీర్ణంలోని ఆస్తి మరియు అందులోని RCC భవనం, అలాగే అన్ని రకాల అనుబంధ హక్కులతో కూడిన ఆస్తి దీని సరిహద్దులు... |
| (లోన్ ఎ/సి నెం.) 24630000021458, తిరుమల చిట్టాబతుల (రుణగ్రహీత), చిట్టాబతుల స్నేహ దివ్య శ్రీ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 23,40,407/- ఇరవై మూడు లక్షల నలభై వేల నాలుగు వందల ఏడు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | S.P.S.R నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్ సబ్-రిజిస్ట్రార్ పరిధి, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, వావిలేటిపాడు సర్వే నం. 127-1, 134-2, 126 లలో D.T.C.P నెల్లూరు వారిచే L.P.No. 109/2007/Ro/Nlr ద్వారా ఆమోదించబడిన లేఅవుట్ "సత్యం జి నగర్" I-బ్లాక్ ప్లాట్లు; ఇందులో ప్లాట్ నం. 08; 33.33 అంకణాలు, ప్లాట్ నం. 09; 33.33 అంకణాలు, ప్లాట్ నం. 10; 33.33 అంకణాలు, ప్లాట్ నం. 11; 33.33 అంకణాలు - మొత్తం 133.32 అంకణాలు లేదా 1066.56 చదరపు గజాల స్థలం ఉంది. ఇందులో 'A-షెడ్యూల్'గా 4.44 అంకణాలు లేదా 35.52 చదరపు గజాల అవిభాజ్య వాటా కలిగి ఉండి, "గణపతి నివాస్" నివాస సముదాయంలోని 2వ అంతస్తులో, డోర్ నం. 16/4C-2-223, అసెస్‌మెంట్ నం. 1031132060, ఫ్లాట్ నం. 205 విస్తీర్ణం 1188 చదరపు అడుగుల - కామన్ ఏరియాతో సహా కలిగిన అసంపూర్తి RCC ఫ్లాట్ 'B-షెడ్యూల్'గా ఉంది. ఇది నెల్లూరు రూరల్ మండలం, S.P.S.R నెల్లూరు జిల్లా, వావిలేటిపాడు గ్రామంలో ఉంది. సరిహద్దులు: ఈ సరిహద్దుల మధ్య 133.32 అంకణాలు లేదా 1066.56 చదరపు గజాల విస్తీర్ణం... సంబంధిత ఆస్తిలో 4.44 అంకణాలు లేదా 35.52 చదరపు గజాల అవిభాజ్య స్థల వాటా మరియు దానికి అనుబంధంగా ఉన్న అన్ని వినియోగ హక్కులు 'A' షెడ్యూల్‌లోని "గణపతి నివాస్" నివాస సముదాయంలో, 2వ అంతస్తులో, డోర్ నం. 16/4C-2-223, అసెస్‌మెంట్ నం. 1031132060, ఫ్లాట్ నం. 205 విస్తీర్ణం 1188 చదరపు అడుగుల - కామన్ ఏరియాతో సహా) కలిగిన R.C.C ఫ్లాట్; దీనికి సంబంధించిన తలుపులు, చట్రాలు, కిటికీలు, రాక్‌లు, విద్యుత్ సామాగ్రి, విద్యుత్ మీటర్, సీలింగ్ సామాగ్రి మొదలైనవి; అలాగే ఉమ్మడి మెట్లు, కారిడార్, లిఫ్ట్, ట్రాన్స్‌ఫార్మర్ వంటి సదుపాయాలు; 'A' షెడ్యూల్ స్థలంలో 4.44 అంకణాలు లేదా 35.52 చదరపు గజాల అవిభాజ్య స్థల వాటా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 96 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్థలం, మరియు వీటన్నింటికీ సంబంధించిన వినియోగ హక్కులు. |
| (లోన్ ఎ/సి నెం.) 23630000059218, తుమ్మ దయాకర్ (రుణగ్రహీత), తుమ్మ నిరోష (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 5,55,449/- ఐదు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | 19-06-2023 నాటి డాక్యుమెంట్ నం. 2489/2023 గల నమోదిత సెటిల్‌మెంట్ డీడ్ ప్రకారం, తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట సబ్-రిజిస్ట్రేషన్ పరిధి, సూళ్లూరుపేట మండలం, కోటపోలూరు గ్రామ పంచాయతీ, కోటపోలూరు గ్రామంలోని ఇంటి స్థలం విస్తీర్ణం: 1255.5 చదరపు అడుగులు లేదా 139.5 చదరపు గజాలు లేదా 116.622 చదరపు మీటర్లు లేదా 17 అంకణాలు మరియు 31.5 చదరపు అడుగులు మరియు సర్వే నం. 225లో ఉన్న 208 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC టెర్రస్ భవనం; అసెస్‌మెంట్ నం. 1360 ఈ ఆస్తికి సంబంధించినవి. ఇది నారాయ్య కుమారుడు తుమ్మ దయాకర్ గారికి చెందినది. విద్యుత్ సర్వీస్ నం. 3631246000305. |
| (లోన్ ఎ/సి నెం.) 21630000011572, జి. బాబు (రుణగ్రహీత), పుంగవనం చిత్ర (సహ-రుణగ్రహీత), బి. దళపతి (సహ-రుణగ్రహీత) | 16-జూన్-26 రూ. 8,90,125/- ఎనిమిది లక్షల తొంభై వేల నూట ఇరవై ఐదు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్-జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, చిత్తూరు గ్రామం, సర్వే నంబర్ 275-10 మొత్తం విస్తీర్ణం 1.06 ఎకరాలలో భాగం. చిత్తూరు పట్టణం, టెలిఫోన్ కాలనీ (Seg1); పాత మున్సిపల్ డోర్ నంబర్ 27-1062; ప్రస్తుతం ఖాళీ స్థలం. దీని సరిహద్దులు: తూర్పు-పడమర 48 అడుగులు లేదా 14.630 మీటర్లు, ఉత్తర-దక్షిణం 20 అడుగులు లేదా 6.096 మీటర్లు; మొత్తం 960 చదరపు అడుగులు లేదా 106.67 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం. |
| (లోన్ ఎ/సి నెం.) 23660000565745, తాతితోటి శ్రీనివాసులు (రుణగ్రహీత), మణికాల వాణి (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 3,99,241/- మూడు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | ప్రకాశం జిల్లా - ఒంగోలు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి - కొత్తపట్నం మండలం - కొత్తపట్నం గ్రామ పంచాయతీ ప్రాంతం - అల్లూరు కొత్తపట్నం గ్రామకంఠం, సర్వే నం. 1446. ఈ సరిహద్దుల మధ్య ఉన్న 1307 చదరపు అడుగులు లేదా 18.11 గజాలు (గడీలు) లేదా 145.22 చదరపు గజాలు లేదా 121.405 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం (అన్ని రాకపోకల మరియు సులభతర వినియోగ హక్కులతో సహా). |
| (లోన్ ఎ/సి నెం.) 21660000601332 & 22660001441323, చొప్పల విజయ బాబు (రుణగ్రహీత), చొప్పల అరుణ కుమారి (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 10,13,294/- పది లక్షల పదమూడు వేల రెండు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | సంబంధిత R.S.No.131-2 పరిధిలోని మొత్తం 1 ఎకరం 09 సెంట్ల విస్తీర్ణంలో, 0 ఎకరాల 07 1/4 సెంట్లు అంటే 350.0 చదరపు గజాలు విస్తీర్ణం గల స్థలం మరియు దానిపై ఉన్న డోర్ నం. 3-67/1 కలిగిన R.C.C. భవనం. తూర్పు గోదావరి జిల్లా, మల్కిపురం సబ్-రిజిస్ట్రార్ పరిధిలోని సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామం, గొంది గ్రామ పంచాయతీ ప్రాంతం, R.S.No. 131-2లో ఉన్న ఆస్తి వివరాలు హద్దులు మరియు కొలతలు: మొత్తం 1 ఎకరం 09 సెంట్ల విస్తీర్ణంలో, సర్వే నంబర్ 131-2 కింద ఉన్న 0 ఎకరాల 07 1/4 సెంట్లు (అంటే 350.9 చదరపు గజాలు విస్తీర్ణంలోని జిరాయితీ మెట్ట భూమి మరియు అందులో ఉన్న D.No. 3-67/1 కలిగిన R.C.C. భవనం. |
| (లోన్ ఎ/సి నెం.) 24630000073439, దాసి నాగ రాజు (రుణగ్రహీత), దాసి స్వర్ణ లత (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 6,50,828/- రూపాయలు ఆరు లక్షల యాభై వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది మాత్రమే 15-జూన్-26 నాటికి | కృష్ణా జిల్లా, మొవ్వ SRO పరిధిలోని మొవ్వ మండలం, కోసూరు గ్రామం ప్రాంతంలో, R.S.No. 734-1, D.No. 2-6 వద్ద 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దాని హద్దులు... |
| (లోన్ ఎ/సి నెం.) 24660002510964, కనకమేడల సాయి కుమార్ (రుణగ్రహీత), తలడి భువన శ్రీ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 9,38,243/- తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | పెదవేగి రెవెన్యూ గ్రామం, గర్లమడుగు గ్రామ పంచాయతీ, పెదవేగి మండలం, ఏలూరు సబ్-రిజిస్ట్రీ, ఏలూరు జిల్లా పరిధిలోని డోర్ నం. 4-517 వద్ద, RS నం. 919లో ఉన్న 145.0 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబోయే కట్టడాలు. |
| (లోన్ ఎ/సి నెం.) 24660002698078, డేవిడ్ షరీఫ్ షేక్ (రుణగ్రహీత), షేక్ ముంతాజ్ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 5,27,803/- ఐదు లక్షల ఇరవై ఏడు వేల ఎనిమిది వందల మూడు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | విజయవాడ జిల్లా NTR జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాయకాపురం గ్రామం, బ్లాక్ నం. 29లో ఉన్న ప్లాట్ నం. 791; 36.0 చదరపు గజాల విస్తీర్ణం మరియు అందులోని కట్టడాలు డోర్ నం. 77-29/1-20, పాత అసెస్‌మెంట్ నం. 44551, కొత్త అసెస్‌మెంట్ నం. 158304. ఇది పాత RS నం. 8P, 46, 47, 48, 57, 58, 59, 60P, 63P, 80P, 85 మరియు కొత్త RS నం. 59/1A పరిధిలో ఉంది. |
| (లోన్ ఎ/సి నెం.) 25630000014950, జె. మనోజ్ (రుణగ్రహీత), ఎం. తేజశ్రీ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 5,62,876/- ఐదు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే 15-జూన్-2026 నాటికి | చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్-జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని గిరింపేట గ్రామం గ్రామకంఠం, సర్వే నంబర్ 158/1; చిత్తూరు పట్టణం, గిరింపేట, దుర్గా నగర్ కాలనీ (సెగ్మెంట్-1), ఇంటి నంబర్ 4-1848 పక్కన ఉన్న 88.88 చదరపు గజాల స్థలం. దీని సరిహద్దుల మధ్య కొలతలు: తూర్పు-పడమర దిశలో 25 అడుగులు లేదా 7.625 మీటర్లు మరియు ఉత్తర-దక్షిణ దిశలో 32 అడుగులు లేదా 9.76 మీటర్లు కలిగి, మొత్తం 88.88 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం. |
| (లోన్ ఎ/సి నెం.) 25630000022595, దుపాటి మరియాబాబు (రుణగ్రహీత), దుపాటి మరియమ్మ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 3,91,968/- మూడు లక్షల తొంభై ఒక్క వేల తొమ్మిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే 15-జూన్-2026 నాటికి | పల్నాడు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, వినుకొండ సబ్-జిల్లా, బొల్లాపల్లి మండలం, పేరురుపాడు గ్రామ పంచాయతీ & గ్రామం, సర్వే నం. 31-2, ఇంటి నం. 3-96/B, అసెస్‌మెంట్ నం. 931, విస్తీర్ణం: 93.33 చదరపు గజాలు. విద్యుత్ ఫిక్చర్లు, విద్యుత్ మీటర్లు, చెక్క సామాగ్రి మరియు ఇంటికి సంబంధించిన ఇతర అనుబంధ వస్తువులతో కూడిన RCC డాబా ఇల్లు. దీని సరిహద్దులు: RCC స్లాబ్, 300 చ.అ. తూర్పు-పడమర మరియు ఉత్తర-దక్షిణ దిశలలో మొత్తం 839.97 చదరపు అడుగుల విస్తీర్ణం అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. |
| (లోన్ ఎ/సి నెం.) 23660001018789 & 22660000295824, చలం చర్ల కనకదుర్గ (రుణగ్రహీత), చలం చర్ల శ్యామ్ వెంకట శశిభూషణ్ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 11,29,870/- పదకొండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల డెబ్బై రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం SRO పరిధిలోని ఉంగుటూరు మండలం, బదంపూడి గ్రామ పంచాయతీ, బదంపూడి గ్రామం, R.S. నం. 127/1 లోని D. నం. 4-118 గల స్థలం మరియు అందులోని RCC భవనం విస్తీర్ణం: 144 చదరపు గజాలు / 121 చదరపు మీటర్లు. |
| (లోన్ ఎ/సి నెం.) 21630000019768, పొలిపిల్లి అరుణ్ కుమారి (రుణగ్రహీత), పొలిపిల్లి ముత్యాలు (సహ-రుణగ్రహీత), | 18-జూన్-26 రూ. 5,67,263/- ఐదు లక్షల అరవై ఏడు వేల రెండు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే 18-జూన్-26 నాటికి | రిజిస్ట్రేషన్ నం. 535/2021 గల 08-01-2021 నాటి రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ మరియు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నం. 4359/2021 గల 29-07-2021 నాటి రిజిస్టర్డ్ సవరణ పత్రం ప్రకారం; విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, నెల్లిమర్ల గ్రామం, S నం. 100/4 పరిధిలోని 84 చదరపు గజాల స్థలం SRO నెల్లిమర్ల పరిధి. |
| (లోన్ ఎ/సి నెం.) 22660000957290 & 23660002183169, విభూది అప్పుల రామూర్తి (రుణగ్రహీత), వి. పార్వతి (సహ-రుణగ్రహీత), | 18-జూన్-26 రూ. 4,53,213/- నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల పదమూడు రూపాయలు మాత్రమే 18-జూన్-26 నాటికి | చిత్తూరు జిల్లా - పలమనేరు సబ్-డిస్ట్రిక్ట్ - చిత్తూరు జెడ్.పి. - పలమనేరు మండలం మరియు మండల పరిషత్ - కరిడిమడుగు గ్రామ పంచాయతీ - కరిడిమడుగు గ్రామ ఖాతాలు - నలగంపల్లి గ్రామం - గ్రామకంఠం సర్వే నం. 187. సరిహద్దులు: తూర్పు నుండి పడమరకు 30 అడుగులు లేదా 9.144 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 29 అడుగులు లేదా 8.839 మీటర్ల కొలతలు కలిగిన స్థలం. మొత్తం విస్తీర్ణం 870 చదరపు అడుగులు లేదా 96.66 చదరపు గజాలు. |
| (లోన్ ఎ/సి నెం.) 22660000484689, గంజిమాల గిరీష్ (రుణగ్రహీత), గంజిమాల మాధవి (సహ-రుణగ్రహీత), | 18-జూన్-26 రూ. 2,14,769/- రెండు లక్షల పద్నాలుగు వేల ఏడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 18-జూన్-26 నాటికి | గుంటూరు జిల్లా, తుళ్ళూరు సబ్-రిజిస్ట్రీ, తుళ్ళూరు రెవెన్యూ మండలం, తుళ్ళూరు గ్రామ పంచాయతీ పరిధిలోని తుళ్ళూరు గ్రామంలో ఉన్న ఆస్తి వివరాలు: డోర్ నం. 137/1 అసెస్మెంట్ నం. 2793, బ్లాక్ నం. 1, డి. నం. 40/1B లో 108.9 విస్తీర్ణం కలిగిన స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణం. |
| (లోన్ ఎ/సి నెం.) 22660001436453, కుంచం వెంకటేశ్వర్లు (రుణగ్రహీత), కొండిపోగు జోష్నా కుమారి (సహ-రుణగ్రహీత), | 18-జూన్-26 రూ. 5,70,583/- ఐదు లక్షల డెబ్బై వేల ఐదు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే 18-జూన్-26 నాటికి | తిరుపతి జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్-జిల్లా, గూడూరు మండలం, కందలి గ్రామ పంచాయతీ పరిధి. రెవెన్యూ సర్వే నంబర్ 88, అసెస్‌మెంట్ నంబర్ 362. ఇందులో 20.30 అంకణాలు లేదా 162.4 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు దానిలో నిర్మించబడిన 504 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఇల్లు అందులోని నిర్మాణాలు మరియు అమరికలతో సహా. |

తేదీ : 01.08.2026 స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

02-08pg6fT:02-08pg6fT.qxd 8/2/2026 12:25 AM Page 1



**SPECIAL SUPPLEMENT TO**
**THE TIRUPATI DISTRICT GAZETTE**
**PART-I EXTRA ORDINARY**
**PUBLISHED BY AUTHORITY**
**NOTIFICATION BY GOVERNMENT**

**GAZETTE No. 180/2026 TIRUPATI DISTRICT DATED : 01-08-2026**

================================================================

**Rc.G3/E-86327/2026** **Dated : 31-07-2026**

## ప్రాధమిక ప్రకటన

**ఫారంనెం.6 (ఎ)**

2013వ సంవత్సరము 30 చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో, న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 రూల్ 19 సబ్రూల్ (1) ననుసరించి.

ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములకు ప్రజాప్రయోజనముకై అనగా తిరుపతి జిల్లా సత్యవేడు మండలము, వానెల్లురు గ్రామపరిధిలో పారిశ్రామికవాడ నిర్మాణం కొరకు / ప్రత్యేక ఆర్థికమండలి ఏర్పాటు విషయమై న్యాయపరమైన నష్టపరిహారం పొందేహక్కు పారదర్శకత, పునరావాసం, పునఃస్థాపనం చట్టం వలన భూసేకరణ 11(1) చట్టంలో సెక్షన్ నిబంధనలను అనుసరించి ఇందుకు సంబధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసులు జారీచేయడమైనది.

భూసేకరణవలన నిర్వాసితులైన కుటుంబములు ఏమియులేవు.

శ్రీయుత జిల్లా కలెక్టర్, తిరుపతివారు పైన పేర్కొనిన చట్టములోని సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అదికారి, సూళ్ళూరుపేట వారికి, వారిసిబ్బంది మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణపై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అదికారములను వినియోగించుటకు అదికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 10(ఎ) మరియు రూలు (4) ననుసరించి ఈ భూసేకరణ ప్రక్రియలో సెక్షన్ 4 మేరకు సామాజిక ప్రభావం అంచనా అద్యయనం మినహాయించడమైనదని జిల్లాకలెక్టరు, తిరుపతిజిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఆదేశించడమైనది.

పై చట్టములోని 11 (4) సెక్షన్ ననుసరించి, ఈ ప్రాధమిక ప్రకటన వెలుబడిన తేది నుండి శ్రీయుత జిల్లాకలెక్టర్, తిరుపతి / రెవెన్యూ డివిజనల్ అధికారి, సూళ్ళూరుపేటవారి ముందస్తు అనుమతిలేనిది ఏ వ్యక్తి ప్రకటనలో శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి, సూళ్ళూరుపేటవారు తెలిపిన భూమిని ఏవిదమైన అమ్మకం / కొనుగోలు (క్రయ, విక్రయములు) ఏవిధమైన లావాదేవిలు జరపరాదని తెలియజేయడమైనది.

పైచట్టములోనిసెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైన అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్నయెడల సంబందించినవ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అదికారి, సూళ్ళూరుపేట వారి ఎదుట అబ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూలు**

మండలం – సత్యవేడు గ్రామం : వానెల్లూరు

| క్ర. సం. | స. నెం. | పూర్తి విస్తర్ణం | భూసేకరణ క్రిందవున్న విస్తర్ణం | ఆసక్తిగల వ్యక్తుల పేర్లు మరియు చిరునామా | హద్దులు | | | | చెట్లు, నిర్మాణాల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| 1. | 173/1 | 1.00 | 1.00 | ఎబినయిజర్ బాబు<br>తండ్రి: విజయకుమార్ | 157, 144 | 230, 173/2 | 173/3 | 158 | మామిడి చెట్లు - 100 |
| 2. | 173/2 | 0.77 | 0.77 | ఎబినయిజర్ బాబు<br>తండ్రి: విజయకుమార్ | 173/ 1,3 | 231 | 173/4 | 173/1 | మామిడి చెట్లు - 50, టేకుచెట్లు - 7 |
| 3. | 173/3 | 1.00 | 1.00 | వి.జ్యోతి<br>భర్త: విజయకుమార్ | 144 | 173/2 | 173/4 | 173/1 | బావి- 01 , మామిడిచెట్లు - 100 |
| 4. | 173/4 | 1.00 | 1.00 | ఎస్. నరసమ్మ<br>భర్త: ఎస్.ఎత్తి రాజుల నాయుడు | 144 | 232 | 173/5 | 173/3, 2 | మామిడి చెట్లు -4 , పనసచెట్లు- 1 , టేకుచెట్లు -2 , గొట్టపుబావి -1 |
| 5. | 173/5 | 0.75 | 0.75 | 1. ఎస్. నరసమ్మ<br>భర్త: ఎస్.ఎత్తిరాజుల నాయుడు (173/5)<br>2. బిమల హరిష్<br>తండ్రి: బి.చిన్న ఓబయ్య (173/5A) | 144 | 232 | 233 | 173/4 | గొట్టపు బావి -1 |
| 6. | 230/1 | 0.01 | 0.01 | బిమల హారతి<br>భర్త: పొలి బానుప్రసాద్ | 230/ 20 | 230/2 | 230/ 19 | 158 | |
| 7. | 230/2 | 0.02 | 0.02 | బిమలహరిష్<br>తండ్రి:బి.చిన్న ఓబయ్య | 230/1 | 230/3 | 230/ 18 | 158 | |
| 8. | 230/3 | 0.02 | 0.02 | బిమల హరిష్<br>తండ్రి:బి.చిన్న ఓబయ్య | 230/2 | 230/4 | 230/ 17 | 158 | |
| 9. | 230/4 | 0.04 | 0.04 | బిమల హరిష్<br>తండ్రి: బి.చిన్న ఓబయ్య | 230/3 | 230/5 | 230/ 16 | 158 | |
| 10. | 230/5 | 0.04 | 0.04 | బిమల హరిష్<br>తండ్రి: బి.చిన్న ఓబయ్య | 230/4 | 230/6 | 230/ 15 | 158 | |
| 11. | 230/6 | 0.05 | 0.05 | బిమల హరిష్<br>తండ్రి: బి.చిన్న ఓబయ్య | 230/5 | 230/7 | 230/ 14 | 158 | |
| 12. | 230/7 | 0.15 | 0.15 | బిమల హరిష్<br>తండ్రి:బిచిన్నఓబయ్య | 230/6 | 230/8 | 230/ 13, 12 | 158 | |
| 13. | 230/8 | 0.10 | 0.10 | బిమలహరిష్<br>తండ్రి:బిచిన్నఓబయ్య | 230/7 | 230/9 | 230/ 11 | 158 | మామిడి చెట్లు – 100 టేకు చెట్లు -4 మామిడి చెట్లు - 2, బోరు -1 (స. నెం. 230) |
| 14. | 230/9 | 0.11 | 0.11 | బిమలహరిష్<br>తండ్రి: బి.చిన్న ఓబయ్య | 230/8 | 238 | 230/1 0 | 158 | |
| 15. | 230/ 10 | 0.11 | 0.11 | బిమల హారతి<br>భర్త: పొలి బానుప్రసాద్ | 230/ 11 | 238 | 230/ 21 | 230/9 | |
| 16. | 230/ 11 | 0.09 | 0.09 | బిమల హారతి<br>భర్త: పొలి బానుప్రసాద్ | 230/ 12 | 230/ 1 0 | 230/ 21 | 230/8 | |
| 17. | 230/ 12 | 0.11 | 0.11 | బిమల హారతి<br>భర్త: పొలి బానుప్రసాద్ | 230/ 13 | 230/ 11 | 230/ 21 | 230/7 | |
| 18. | 230/1 3 | 0.07 | 0.07 | బిమల హారతి<br>భర్త: పొలి బానుప్రసాద్ | 230/ 14 | 230/ 12 | 230/ 21 | 230/7 | |
| 19. | 230/ 14 | 0.07 | 0.07 | బిమల హారతి<br>భర్త: పొలి బానుప్రసాద్ | 230/ 15 | 230/ 13 | 230/ 21 | 230/6 | |
| 20. | 230/ 15 | 0.08 | 0.08 | బిమల హారతి<br>భర్త: పొలి బానుప్రసాద్ | 230/ 16 | 230/ 14 | 230/ 21 | 230/5 | |
| 21. | 230/ 16 | 0.07 | 0.07 | బిమల హరిష్<br>తండ్రి: బి.చిన్న ఓబయ్య | 230/ 17 | 230/ 15 | 230/ 21 | 230/4 | |
| 22. | 230/ 17 | 0.08 | 0.08 | బిమల హరిష్<br>తండ్రి: బి.చిన్న ఓబయ్య | 230/ 18 | 230/ 16 | 230/ 20 | 230/3 | |
| 23. | 230/ 18 | 0.07 | 0.07 | బిమల హరిష్<br>తండ్రి: బి.చిన్న ఓబయ్య | 230/ 19 | 230/ 17 | 230/ 20 | 230/2 | |
| 24. | 230/ 19 | 0.08 | 0.08 | బిమల హరిష్<br>తండ్రి: బి.చిన్న ఓబయ్య | 230/ 20 | 230/ 18 | 230/ 20 | 230/1 | |
| 25. | 230/ 20 | 0.74 | 0.74 | బిమల హరిష్<br>తండ్రి: బి.చిన్న ఓబయ్య | 173 | 230/ 21 | 231 | 158, 230/19 , 18,17 | |
| 26. | 231/1 | 0.23 | 0.23 | ఎబినయిజర్ బాబు<br>తండ్రి: విజయకుమార్ | 173 | 231/2 | 231/5 | 230 | మామిడి చెట్లు - 51 |
| 27. | 231/2 | 1.00 | 1.00 | పి.వి.మనోరమ<br>భర్త: కాటయ్య | 231/1 | 231/3 | 231/5 | 230 | టేకు చెట్లు - 14 |
| 28. | 231/3 | 1.00 | 1.00 | కుప్పమ్మ<br>భర్త: వీరాస్వామి | 231/2 | 231/4 | 231/5 | 230 | మామిడి చెట్లు -84 |
| 29. | 231/4 | 0.61 | 0.61 | కాటమ్మ<br>భర్త: చెంగయ్య | 231/3 | 237 | 231/5 | 230 | నీలగిరి చెట్లు - 200 |
| 30. | 231/5 | 0.55 | 0.55 | రమణమ్మ<br>భర్త: కాటయ్య | 173 | 237 | 232 | 231/1, 2,3,4 | |
| 31. | 232/1 | 0.45 | 0.45 | రమణమ్మ<br>భర్త: కాటయ్య | 173 | 236 | 232/2 | 231 | |
| 32. | 232/2 | 1.00 | 1.00 | 1. ఏసురత్నం<br>తండ్రి: అప్పాదొర (232/2)<br>2. ఎస్.నరసమ్మ<br>తండ్రి: ఎస్.ఎత్తి రాజుల నాయుడు (232/2A) | 173 | 236 | 232/3 | 232/1 | మామిడి చెట్లు - 13 |
| 33. | 232/3 | 1.00 | 1.00 | వి.ఆనంద్ | 173 | 236 | 232/4 | 232/2 | |
| 34. | 232/4 | 1.00 | 1.00 | నాగమ్మ<br>భర్త: కుప్పయ్య | 233 | 236 | 232/5 | 232/3 | |
| 35. | 232/5 | 0.75 | 0.75 | మల్లీశ్వరి<br>భర్త: ముని క్రిష్ణయ్య | 233 | 236 | 231 | 232/4 | |
| 36. | 233/1 | 0.20 | 0.20 | 1. బి.చెంచమ్మ<br>భర్త: మధుసుదన్ (233/1)<br>2. ఎస్. నరసమ్మ<br>తండ్రి: ఎస్.ఎత్తి రాజుల నాయుడు (233/1A) | 148 | 232 | 233/2 | 173 | మామిడి చెట్లు - 8 |
| 37. | 233/2 | 0.95 | 0.95 | 1. హెచ్. ఉషా<br>భర్త: రవి (233/2) | 148 | 232 | 233/3 | 233/1 | మామిడి చెట్లు -30, గొట్టపుబావి- 1 |
| | | | | 2. బి. చెంచమ్మ<br>భర్త: మధుసుధన్ (233/2A) | | | | | |
| 38. | 233/3 | 0.87 | 0.87 | ఆర్.ఆస్తిముగం<br>తండ్రి: కాటయ్య | 148 | 232, 234 | 233/4 | 233/2 | మామిడి చెట్లు - 28 |
| 39. | 233/4 | 0.87 | 0.87 | ఆర్. మంజుల<br>భర్త: క్రిష్ణయ్య | 148 | 234 | 233/5 | 233/5 | మామిడి చెట్లు - 27 |
| 40. | 233/5 | 0.87 | 0.87 | రవణమ్మ<br>భర్త: వీరాస్వామి | 148 | 234 | 174 | 233/4 | మామిడి చెట్లు - 28, టేకు చెట్లు - 14 |
| 41. | 234/1 | 0.25 | 0.25 | మల్లీశ్వరి<br>భర్త: ముని క్రిష్ణయ్య | 233 | 235 | 234/2 | 232 | |
| 42. | 234/2 | 1.00 | 1.00 | బి. పుష్పా<br>భర్త: దయానందం | 233 | 235 | 234/3 | 234/1 | నీలగిరి చెట్లు -50 |
| 43. | 234/3 | 1.00 | 1.00 | బి.మునెమ్మ<br>భర్త: మునస్వామి | 233 | 235 | 234/4 | 234/2 | |
| 44. | 234/4 | 1.00 | 1.00 | 1.మల్లీశ్వరి<br>భర్త: ముని క్రిష్ణయ్య (234/4)<br>2. నాగేశ్వరి<br>భర్త: విజయన్ (234/4B) | 233, 174 | 235 | 234/5 | 234/3 | |
| 45. | 234/5 | 1.00 | 1.00 | నాగేశ్వరి<br>భర్త: విజయన్ | 174 | 235 | V.No. 257 | 234/4 | |
| 46. | 235 | 4.57 | 4.57 | 1. ఎం. కాటయ్య<br>తండ్రి: ఎం. వీరస్వామి లేట్<br>2. వళ్ళమ్మ<br>భర్త: కిష్టయ్య | 234 | 175 | రాళ్ల కుప్పం గ్రామం | 236 | మామిడి చెట్లు - 229 |
| 47. | 236/1 | 1.59 | 1.59 | సాకలి సిద్ధమ్మ<br>భర్త: మారిముత్తు | 232 | 243 | 236/2 | 237 | |
| 48. | 236/2 | 1.58 | 1.58 | కె.ఎల్లమ్మ<br>భర్త: కె.కుమార్ | 232 | 243 | 236/3 | 236/1 | |
| 49. | 236/3 | 1.60 | 1.60 | 1. వి.వసంతమ్మ<br>భర్త: చిన్నకాటయ్య (236/3)<br>2. లక్ష్మి<br>భర్త: చిరంజీవి (236/4, 236/5) | 232 | 243 | 235 | 236/2 | టేకు చెట్లు - 400 |
| 50. | 237/1 | 0.42 | 0.42 | కాటమ్మ<br>భర్త: చెంగయ్య | 231 | 237/2 | 237/5 | 238 | నీలగిరి చెట్లు -40 |
| 51. | 237/2 | 1.00 | 1.00 | నాగమ్మ<br>భర్త: రవి | 237/1 | 237/3 | 237/5 | 238 | నీలగిరి చెట్లు -150 |
| 52. | 237/3 | 1.00 | 1.00 | కళ్యాణి<br>భర్త: సుబ్రమణ్యం | 237/2 | 237/ 4, 6 | 237/5 | 238 | |
| 53. | 237/4 | 0.77 | 0.77 | నాగేశ్వరి<br>భర్త: విజయన్ | 237/3 | 242 | 237/6 | 238 | |
| 54. | 237/5 | 1.00 | 1.00 | వి.కస్తూరి<br>భర్త: గోవిందస్వామి | 231 | 242 | 236 | 237/1, 2, 3, 6 | |
| 55. | 238/1 | 0.99 | 0.99 | యం.ఇంద్ర<br>భర్త:రామయ్య | 230 | 28/ 2, 5, 4 | 237 | 188 | మామిడి చెట్లు - 100 , టేకు చెట్లు - 1 |
| 56. | 238/2 | 0.34 | 0.34 | రత్నమ్మ<br>భర్త: స్టిబన్ | 238/1 | 241 | 238/ 3, 5 | 239 | నీలగిరి చెట్లు - 700 |
| 57. | 238/3 | 0.08 | 0.08 | యమ్.అంజల<br>భర్త: కాటయ్య | 238/5 | 241 | 238/4 | 238/2 | |
| 58. | 238/4 | 0.94 | 0.94 | రత్నమ్మ<br>భర్త: స్టిబన్ | 238/1 | 241 | 237, 238/6 | 238/3 | మామిడి చెట్లు - 30 గొట్టపుబావి - 1 |
| 59. | 238/5 | 0.91 | 0.91 | యమ్.అంజల<br>భర్త: కాటయ్య | 238/1 | 238/3 | 238/4 | 238/2 | మామిడి చెట్లు - 38 , మామిడి చెట్లు - 2 |
| 60. | 239/1 | 1.00 | 1.00 | పార్వతి<br>భర్త: కణ్ణన్ | 158, 160 | 239/2 | 239/3 | 160 | మామిడి చెట్లు -20 , బావి - 01 |

# తిరుమల సమాచారం

## శ్రీవారి హుండీ ఆదాయం రూ.134 కోట్లు



**తిరుమల, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డీకాసులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి వరుసగా జులై మాసంలోనూ కానుకల రూపంలో హుండీ ఆదాయం రూ.134 కోట్లకు పైగానే నమోదైంది. దేశవిదేశాల్లోని భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి సాధారణ రోజుల్లోనూ తిరుమలకు భారీగా తరలి వస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. ఇందుకు నిదర్శనంగా గత నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే రోజువారీగా దాదాపు రూ.4 కోట్లు పైమాటగానే చేకూరింది. భక్తుల రద్దీతో బాటు మొక్కుబడుల రూపంలో కానుకలు హుండీకి భారీగానే చేరాయి. జులైలో వరుసగా 21న రూ.5.18 కోట్లు, 5న రూ.5.05 కోట్లు, 13న రూ.5.03 కోట్లు, 30న రూ.4.81 కోట్లు, 31న రూ.4.46 కోట్లు, అలాగే 17న ఆణివార ఆస్థానం రోజున రూ.5.31 కోట్లు వరుసగా హుండీకి రాబడి చేకూరింది. ఇక మిగిలిన రోజుల్లో సరాసరి రూ.4.50 కోట్ల వరకు ఆదాయం రావడం విశేషం. గత నెలలో సరాసరి 24.50లక్షలకు పైగానే భక్తులకు స్వామివారి దర్శనం చేసుకున్నారు.



## శ్రీవారి పుష్కరిణి మూసివేత

**• సెప్టెంబర్ 10న తిరిగి పున:ప్రారంభం**

**తిరుమల, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు చేపట్టేందుకు నెలరోజులపాటు పుష్కరిణిని తిరుమల తిరుపతి దేవస్థానం మూసివేసింది. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో ఆగస్టు 1వ తేదీ నుండి 31వతేదీ వరకు నెలరోజుల పాటు పూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేస్తారు.

నెల రోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. సెప్టెంబర్ 10వ తేదీ వరకు పుష్కరిణిలో స్నానాలకు అనుమతించరు. భక్తులకు స్నానాల కోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు, నీటికొళాయిలు ఏర్పాటు జరిగింది. నెలరోజులు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్నచిన్న మరమ్మతులను పూర్తిచేస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపడతారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు.



## తిరుమల శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజ లందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం బిజెపి జాతీయ కార్యదర్శి రితురాజ్ సిన్హా, తమిళనాడు మంత్రి వినోద్, ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఎమ్మెల్సీ పద్మశ్రీ ఉదయాస్థమాన సేవలో క్రీడాకారిణి పివి సింధు కుటుంబంతో వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల ఆలయంలో 23నుండి శ్రీవారి పవిత్రోత్సవాలు

**తిరుమల, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల ఆలయంలో ఏడాది పొడవునా జరిగే పలు రకాల ఉత్సవాలు, కైంకర్యాలు, సేవల వల్ల తెలిసీతెలియక జరిగిన పొరబాట్లను సరిదిద్దుకునేందుకు ఉత్సవమూర్తులకు నిర్వహించే పవిత్రోత్సవాలు ఈ ఏడాది వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 23నుండి 25వరకు పవిత్రోత్స వాలు వైభవంగా నిర్వహించేలా నిర్ణయించారు. ఆగస్టు 22న అంకు రార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ సేవలో పాల్గొనా లని భావించే భక్తులకు ఈ నె 21వ తేదీన గురవారం ప్రత్యేకంగా టికెట్లను ఆన్‌లైన్‌లో జారీ చేయనుంది. ఆ టికెట్‌ను ఇద్దరు గృహస్థ భక్తులకు కలిపి రూ.5 వేలు చెల్లించి కొనుగోలు చేయవచ్చు. టికెట్లు పొందిన భక్తులు పవిత్రోత్సవాలు జరిగే మూడు రోజులు శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి జరిగే స్నపన తిరుమంజనంలో, చివరి రోజున పూర్ణాహుతిలో పాల్గొనే అవకాశం కల్పించారు. పవిత్రోత్సవాల టిక్కెట్లు పొంది సేవలో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో ఆయా రోజుల్లో ఉదయం 7గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌కు చేరుకోవాలి. భక్తులు ఏదైనా ఫొటో గుర్తింపు కార్డును చూపితే ఆలయం లోపలకు అనుమతిస్తారు. ఈ ఏడాది వినూత్నంగా భక్తులకు వరుసగా మూడు రోజులు తిరుమలేశుని దర్శించుకునే అవకాశం కలగడంతో పెద్దసంఖ్యలో భక్తులు సద్వినియోగం చేసుకుంటారని టిటిడి అంచనా వేస్తోంది.

## నిందితుడు అరెస్ట్

**• రూ.7 లక్షల విలువైన బంగారు నగలు, నగదు స్వాధీనం**



**తిరుమల, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో ఇటీవల జరిగిన గొలుసు అపహరణ, గృహ చోరీ ఘటనలను పోలీసులు ఛేదించారు. ఈ కేసుల్లో ఒక నిందితుడిని అరెస్ట్ చేసి, ఘర్షణ పడిన బాలుడిని జువెనైల్ జస్టిస్ చట్టం ప్రకారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండి సుమారు రూ.7లక్షల విలువైన బంగారు నగలు, ఒక గిల్ట్ చైన్ రూ.500లు నగదు స్వాధీనం చేసుకున్నారు. చోరీ ఘటనలపై తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుమల పోలీసులు వేగంగా దర్యాప్తు చేశారు. తమిళనాడు తిరువళ్లూరు జిల్లాకు చెందిన ఎన్.సురేష్ కుమార్ (25)ను అరెస్ట్ చేశారు. విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన 16యేళ్ల బాలుడిని జువెనైల్ జస్టిస్ చట్టం ప్రకారం అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో నిందితుడు ఎన్.సురేష్ కుమార్ గతంలో కూడా పలు నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు.



మట్టికుండలతో స్వర్ణముఖి పవిత్ర జలాలను ఊరేగింపుగా తెస్తున్న ఆలయాధికారులు, పాలకులు, అర్చకులు, వేదపండితులు

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సహస్రఘటాభిషేకం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం లోకకళ్యాణార్థం సహస్రఘటాభిషేకం నిర్వహించారు. కరువు కాటకాలు, ఎవరికైనా ప్రాణాపాయస్థితిలో ఉన్నపుడు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సక్రమంగా వర్షాలు కురవక వేసవితో జనం తల్లడిల్లుతున్న తరుణంలో వేదపండితులు, అర్చకుల సూచనలతో ఆలయాధికారులు మృత్యుంజయునికి సహస్రఘటాభిషేకం నిర్వహించారు. శనివారం ఉదయం స్వర్ణముఖి నది నుంచి రుత్వికులు మట్టికుండల్లో నీటిని మోసుకొని వచ్చి మృత్యుంయ లింగానికి అభిషేకించారు. మృత్యుంజయస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పసుపు గంధంతో ముస్తాబు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను వరుణ దేవుని స్తుతిస్తుండగా ఆలయ అభిషేక ప్రధాన గురుకుల్ డాక్టర్ స్వామినాదన్ గురుకుల్ హోమాలు నిర్వహించారు. కలశ స్థాపన గావించి పూజలు జరిపారు. పూర్ణాహుతి తరువాత మృత్యుంజయ స్వామి ఆలయ ద్వారాన్ని మట్టిగోడతో మూసివేసారు. స్వర్ణముఖి నుంచి తెచ్చిన జలాలతో లింగాన్ని ఆలయ పై కప్పు నుంచి నింపారు. ఈ గోడ నాని కరుగుతుండగా వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తారనే నమ్మకం ఉంది. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఆలయ ఇఒ బికె వెంకటేశులు, ధర్మకర్తల మండలి సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, లక్ష్మమ్మ, డిప్యూటి ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ శ్రీనివాసులు రాజు, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ పాల్గొన్నారు.

## చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పాతబస్తీ (వన్‌టౌన్) పరిధిలో చోరీ కేసును పోలీసులు ఛేదించారు. బంగారం దుకాణంలో చోరీకి పాల్పడ్డ ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. దుకాణంలో పనిచేసే వారే రాజస్థాన్‌కు చెందిన గణపత్‌సింగ్, ఇంద్రసింగ్, దిలీప్‌సింగ్ దొంగతనం చేసినట్లు గుర్తించి వారిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.14.35 లక్షలు, 302 గ్రాముల బంగారం, 685 గ్రాముల వెండి ఆభరణాలు విజయవాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## కుప్పం హాకింగ్స్ విద్యార్థుల అద్భుతం

**• బయోమెట్రిక్ సాఫ్ట్‌వేర్ విధానంతో ఓటింగ్ ప్రాజెక్ట్**



ప్రాజెక్ట్ వివరాలు వెల్లడిస్తున్న స్కూల్ ఛైర్మన్ హాఫీజ్

**కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కుప్పంలోని హాకింగ్స్ స్కూల్ విద్యార్థులు ఓ అద్భుతానికి శ్రీకారం చుట్టారు. బయోమెట్రిక్ సాఫ్ట్‌వేర్ విధానంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించే ప్రాజెక్టును విజయవంతంగా ప్రదర్శించారు. తద్వారా బోగస్ ఓట్లు నియంత్రించడంతో పాటు ఎవరి ఓటు హక్కువారు పొందే అవకాశం ఉందని నిరూపించారు. శనివారం పాఠశాలలో విద్యార్థులు టా్యబ్‌లతో డెమో ప్రాజెక్టును ప్రదర్శించి మన్ననలు పొందారు. ఈ ప్రాజెక్టులో భాగంగా తొలుత ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులైన విద్యార్థుల వివరాలు పొందుపరుస్తారు. ఆయా అభ్యర్థులకు ఓట్లు వేసే ఇతర విద్యార్థుల బయోమెట్రిక్ నమూనాలను ముందేసేకరించి ట్యాబ్‌లో నిక్షిప్తం చేస్తారు. అనంతరం విద్యార్థులు ఓటు వేసే సమయంలో ట్యాబ్‌లో బయోమెట్రిక్ తీసుకుని ఓటు వేసే విధానంను అనుసరించారు. ఇక్కడ వేసిన విద్యార్థే మరో ఓటు వేసేందుకు అవకాశం ఉండదు. దీన్ని ట్యాబ్ తిరస్కరిస్తుంది. ఇలా విద్యార్థులు ఈ ప్రాజెక్టును ఆలోచనాత్మక ంగా రూపొందించారు. ఈసందర్భంగా హాకింగ్స్ స్కూల్ ఛైర్మన్ ఎస్‌డి హాఫీజ్ మాట్లాడుతూ 'నీ ఓటు.. నీ భ ద్రత్ణ అనే నినాదంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఈ విధానం అమలు చేస్తే ఎన్నికల సమయంలో దొంగ ఓట్లకు చెక్ పెట్టవచ్చని పేర్కొన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ల వివరాలు బయోమెట్రిక్ విధానంకు లింక్ చేసి విజయవంతంగా ఓటింగ్ ప్రక్రియను చేపట్టవచ్చన్నారు. ఈ ప్రాజెక్టును కేంద్ర ఎన్నికల కమీషన్ దృష్టికి సైతం తాము తీసుకెళ్ల నున్నట్లు చెప్పారు. ఈ విధానం అమలు చేయాలంటే ఎన్నికల ముందు ఓటర్ల బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ షబ్బీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీధి దీపాల నిర్వహణలో అలసత్వం వద్దు

**విద్యుత్ పొదుపు అందరి బాధ్యత: ఎస్‌పిడిసిఎల్ సిఎండి**

**తిరుపతి, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో వీధి దీపాల నిర్వహణలో అలసత్వాన్ని విడనాడాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సూచించారు. తొమ్మిది జిల్లాల్లోని కార్పొరేషన్లు/ మునిసిపాలిటీల పరిధిలో వీధి దీపాల విద్యుత్ సర్వీసులు, 13,568, పంచాయితీల పరిధిలో 41,918 సర్వీసులున్నాయని తెలిపారు. వీధి దీపాల నిర్వహణకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసినప్పటికీ పలు ప్రాంతాల్లో నిర్వహణా లోపం కారణంగా పగటిపూట వీధిదీపాలు వెలుగుతూ విద్యుత్ వృధా అవుతోందన్నారు. వీధిదీపాల నిర్వహణ పూర్తిగా ఆయా ప్రాంతాల్లోని విద్యుత్‌శాఖ సిబ్బంది సమన్వయంతో ఈ సమస్యను అధిగమించాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టాలని క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బందికి సూచనలు జారీ చేస్తున్నా, అవి పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. వారితో విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పగటి పూట విద్యుత్ దీపాలు వెలుగుతున్నట్లు తెలుస్తోందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపు తమ బాధ్యతగా భావించినపుడే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది కూడా నిరంతరం వీధి దీపాల నిర్వహణా తీరును పర్యవేక్షి స్తూ, విద్యుత్ వృధాను అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఈ అంశంలో నిరక్ష ్యం వహించినట్లయితే సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని

## ఎల్ఎమ్ కుటుంబానికి రూ.1.10కోటి బీమా



**తిరుపతి, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని చిత్తూరు రూరల్ డివిజన్, రెడ్డిగుంట సబ్‌డివిజన్ పరిధిలో విధుల నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన అసిస్టెంట్ లైన్ మ్యాన్ ఎన్.జ్ఞానశేఖర్ కుటుంబానికి రూ.1.10 కోటి ప్రమాద బీమా మొత్తాన్ని శనివారం అందించారు. ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధుల తరపున ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి రూ.1.10 కోట్ల చెక్కును జ్ఞానశేఖర్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సిబ్బంది విధి నిర్వహణలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ శాలరీ ప్యాకేజి కింద మంజూరు చేసిన ప్రమాద బీమా సొమ్ముతో వారి కుటుంబానికి ఆర్థిక భద్రత చేకూరుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు కె.గురవయ్య, పి.అయూబ్ ఖాన్, కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎం.మురళీ కుమార్, సిహెచ్ రామచంద్ర రావు, జనరల్ మేనేజర్ ఎం.శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునిచంద్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్‌పి సతీష్ బాబు, రీజనల్ మేనేజర్లు పి. సురేష్‌బాబు, ఎంవిఎస్ ప్రవీణ్‌కుమార్, చీఫ్ మేనేజర్ జి. దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు



**తిరుపతి, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరగాయకుడు, తెలుగువారి మదిలో చిరస్థాయిగా నిలిచిన ఘంటసాల ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఘంటసాల విగ్రహాన్ని రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుభ్రం చేసి అనంతరం పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఘంటసాల అభిమాని బుజ్జమ్మని సత్కరించారు. ఘంటసాల తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గాయకుడని కొనియాడుతూ నగరంలోని భవానీనగర్ కూడలిలో ఉన్న ఘంటసాల విగ్రహానికి గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు కెవిన్ రాజా, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, కస్పా పద్మనాభం, ఉపాధ్యాయుడు తిరుమలయ్య, శాంబోలు హరినాథ్, ఆదిస్వామి తదితరులు పుష్పాంజలి ఘటించారు.

## అదృశ్యమైన విద్యార్థి తల్లిదండ్రులకు అప్పగింత

**తిరుమల, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటి నుండి అలిగి వెళ్ళిన విద్యార్థిని పోలీసులు తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు. తిరుమలలో ఉన్న విద్యార్థిని సురక్షితంగా పట్టుకుని చేర్చారు. మూడు రోజుల క్రితం తిరుపతికి సమీపంలోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న జయంత్ అదృశ్యమయ్యాడు. విద్యార్థి ఇంటి దగ్గరే ఫోన్ వదిలేసి వెళ్లడంతో సిసి ఫుటేజ్ ద్వారా వెదికారు. చివరగా అలిపిరి ప్రాంతంలోని సిసి కెమెరాలు కనబడటంతో తిరుమలలో గాలించారు. తిరుమలలో ఉన్న అతనిని పోలీసులు గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి తండ్రి వద్దకు చేర్చారు.

## కాణిపాకంలో టిడిపి, వైకాపా నాయకుల సత్యప్రమాణం



కాణిపాకం ఆలయం వద్ద మోహరించిన టిడిపి, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలను అదుపుచేస్తున్న పోలీసులు

**కాణిపాకం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కర్ణాటక ప్రజలను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు కించ పరుస్తూ మాట్లాడారని గత రెండు, మూడు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై చిత్తూరు తెలుగుదేశం, వైఎస్ఆర్‌సిపి పార్టీలకు చెందిన నాయకులు శనివారం సత్యప్రమాణా లకు నిలమైన కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో సత్య ప్రమాణం చేశారు. కర్ణాటక ప్రజలను చిత్తూరు ఎమ్మెల్యే గురజల జగన్మోహన్ నాయుడు కించపరిచే విధంగా వైఎస్ఆర్‌సిపి తప్పుడు ప్రచారం చేస్తోందని తెలుగుదేశం నాయకులు చేస్తున్న ఆరోపణలకు వైఎస్ఆర్‌సిపికి ఎలాంటి సంబంధం లేదని వైకాపా నాయకులు శనివారం సత్యప్రమాణం చేశారు. ఈ మేరకు టిడిపి తరపున బిసి సంక్షేమ సంఘ దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జి పి.షణ్ముగం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర మొదలియార్ సంఘ నాయకులు జ్ఞాన జగదీష్‌లు కాణిపాకంలో సత్యప్రమాణాలు చేశారు.

ఈ సందర్భంగా షణ్ముగం, జ్ఞాన జగదీష్‌లు వేరు వేరుగా పెద్ద ఎత్తున తమ మంది మార్బలంతో సాయంత్రం 4 గంటలకే కాణిపాకం ఆలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాణిపాకంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు చిత్తూరు వెస్ట్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆలయంలోని ప్రధాన తలుపులు, గేట్లను మూసివేసి సాయంత్రం 5 గంటలకల్లా భక్తులను ఆలయం వెలుపలికి పంపివేశారు. అనంతరం టిడిపి తరపున ప్రమాణం చేస్తున్న షణ్ముగం, వైఎస్ఆర్‌సిపి తరపున ప్రమాణం చేస్తున్న జ్ఞానజగదీష్‌లను పోలీసులకు ఆలయంలోనికి అనుమతించారు. అనంతరం వారు టిక్కెట్లు కొనుగోలు చేసి ఆలయ పుష్కరిణిలో మునిగి గణనాథుడి ఎదుట ఇరువురు సత్యప్రమాణం చేశారు. అనంతరం ఇరువురు వెలుపలికి రాగా ఇరు వర్గాలు దాడులు చేసుకోవడానికి దూసుకురావడంతో సుమారు 20 నిముషాల పాటు ఆలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సిఐ శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో భారీగా మోహరించిన పోలీసులు ఇరు వర్గాలను అక్కడి నుండి పంపివేశారు.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 61. | 239/2 | 0.38 | 0.38 | వి.కస్తూరి<br>భర్త: గోవిందస్వామి | 239/1 | 240 | 239/3 | 160 | నీలగిరి చెట్లు - 80 |
| 62. | 239/3 | 1.00 | 1.00 | అమృతమ్మ<br>భర్త: కుప్పయ్య | 158 | 240 | 239/4 | 239/ 1, 2 | నీలగిరి చెట్లు - 200 |
| 63. | 239/4 | 0.66 | 0.66 | వి.కస్తూరి<br>భర్త: గోవింద స్వామి | 158 | 240 | 238 | 239/3 | నీలగిరి చెట్లు - 800 |
| 64. | 180 | 12.40 | 12.40 | 1. పి.బాబు<br>తండ్రి: పళని (180/1, 180/2)<br>2. కె. యుగంధర్,<br>తండ్రి: సుబ్రమణ్యం రాజ (180/3A, 180/4A)<br>3. ఎం.ఇందిరా<br>భర్త: ఎం.రమణయ్య (180-4)<br>4. కె.సుమతి<br>భర్త: ఉదయప్రకాష్ (180/5ఎ) | V.No. 257 | 181 | V.No. 256 | 179 | నీలగిరి చెట్లు - 50<br>బోరు – 01<br>రేకుల షెడ్డు – 01 |
| | | | | 5. వి.రవి<br>తండ్రి: వి.ఏసురత్నం (180/5A)<br>6. కె. శకుంతలమ్మ<br>భర్త: కె.క్రిష్ణయ్య (180/5B)<br>7. చదలవాడ కిన్నెర<br>(చదలవాడ లక్ష్మణరావు<br>(180/3ఏ, 180/4 ఏ 2)<br>8. భూపతిరాజు రవికుమార్<br>S/o భూపతిరాజు శ్రీరామమూర్తి రాజు<br>(180/4 ఏ1) | | | | | |
| 65. | 181 | 13.81 | 13.81 | 1. కె. యుగంధర్,<br>తండ్రి: సుబ్రమణ్యం రాజ (181/1)<br>2. గీత భర్త: సుధాకర్ ('181-1/P')<br>3. పద్మ భర్త: సదమయ్య ('181-1P')<br>4. రేణుక భర్త: బాలాజి ('181/2/1')<br>5. కె. పవన్ కళ్యాన్<br>తండ్రి: కె. ఉదయ్ ప్రకాష్ ('181/2ఎ')<br>6. హెచ్. కళ్యాణి భర్త: ఐలేష్ ('181/3/1')<br>7. నిరోష భర్త: ఎకంబురం ('181/3/2')<br>8 బి.భరణి బాస్<br>తండ్రి: బి.చొక్క లింగం (181-4)<br>9.పరియాల్ గుప్తా<br>S/o హరిష్కుమార్గుప్తా (181/1)<br>10.వి.సిరి (వారణాసి దేవేంద్రరెడ్డి)<br>(181/2 ఏ) | 180 | 182 | V.No. 256 | 179, 178 | నీలగిరి చెట్లు - 70<br>బోరు – 01<br>రేకుల షెడ్డు – 01<br>మామిడి చెట్లు: 70 |
| | Total | 68.27 | 68.27 | | | | | | |

Dr. VENKATESWAR SALIJAMALA, I.A.S
COLLECTOR & DISTRICT MAGISTRATE
TIRUPATI

# కామన్వెల్త్‌లో భారత్‌కు రెండు స్వర్ణాలు



ప్రీతి పవార్



జైస్మిన్

## బాక్సింగ్‌లో పవర్ చూపిన ప్రీతి, జైస్మిన్

**న్యూఢిల్లీ:** 2026 గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బాక్సర్లు పవర్ పంచ్ చూపి రెండు స్వర్ణ పతకాలను సాధించారు. శనివారం జరిగిన ఈ పోటీల్లో బాక్సింగ్ స్టార్ ప్రీతిపవార్ ఘన విజయం సాధించి దేశానికి తొలి స్వర్ణాన్ని, మరో స్టార్ జైస్మిన్ ఇంకో స్వర్ణాన్ని అందించారు. మహిళల 54 కేజీల బ్యాంకమ్వెయిట్ కేటగిరీ ఫైనల్లో కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నాపై 5-0తో ఏకగ్రీవ నిర్ణయంతో ఘనవిజయం సాధించింది. 22 యేళ్ల ప్రీతి రింగ్లో మొదటి రౌండ్ నుంచే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. కచ్చితమైన పంచ్‌లు విసురుతూ, వేగవంతమైన ఫుట్‌వర్క్‌తో ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా మ్యాచ్‌ను తన గుప్పిట్లోకి తెచ్చుకుంది.

తొలి రౌండ్లోనే ఐదుగురు జడ్జిల నుంచి 10-8తో ఆధిపత్యం సాధించిన ఆమె, చివరి వరకు అదే జోరును కొనసాగించి ఏకపక్ష విజయాన్ని అందుకుంది. ఈ టోర్నీలో ఒక్క రౌండ్ కూడా ఓడిపోకుండా ప్రీతి ఫైనలకు చేరుకోవడం విశేషం. తొలి రౌండ్లో స్కాట్లాండ్‌కు చెందిన నియామ్ హ్యూస్టన్ను, క్వార్టర్స్లో ఆస్ట్రేలియాకు చెందిన టీనా రహీమీని ఓడించిన ఆమె, సెమీఫైనల్లో జాంబియా బాక్సర్ కేథరిన్ మ్వాపేపై 5-0తో విజయం సాధించి గోల్డ్ మెడల్ బౌట్‌కు అర్హత సాధించింది. అలాగే ఉత్తర ఐర్లాండ్‌కు చెందిన మైఖేలా వాల్ష్‌ను 5-0 ఏకగ్రీవ నిర్ణయంతో ఓడించి, భారత క్రీడాకారిణి జైస్మిన్ 57 కేజీల బాక్సింగ్ విభాగంలో రెండో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. జైస్మిన్ స్పష్టమైన పంచ్‌లతో మొదటి రౌండ్ నుంచే బౌట్‌ను తన నియంత్రణలోకి తీసుకుని, మూడు రౌండ్ల పాటు జరిగిన ఈ పోటీలో వాల్ష్‌పై నిరంతరం ఒత్తిడి కొనసాగించింది. ఐదుగురు న్యాయమూర్తుల్లో ముగ్గురు 29-28 స్కోరు, ఇద్దరు 30-27 స్కోరుతో తీర్పునిచ్చారు.

జైస్మిన్ అద్భుతమైన సంయమనాన్ని, వ్యూహాత్మక అవగాహనను ప్రదర్శించి వాల్ష్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టింది. పదునైన పంచ్‌లను విసరగలగడం, ప్రత్యర్థి ముందడుగులను అడ్డుకోగలగడం వంటి ఆమె సామర్థ్యమే అగ్రస్థానాన్ని దక్కించుకోవడంలో కీలక పాత్ర పోషించింది.





### కామన్వెల్త్ పారా అథ్లెటిక్స్‌లో..

# సోమన్‌కు స్వర్ణం

## శుభమ్‌కు రజతం

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ గేమ్స్ పారా అథ్లెటిక్స్‌లో భారత్ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. శనివారం జరిగిన పురుషుల ఎఫ్57 షాట్‌పుట్ పోటీలో సోమన్ రాణా, శుభమ్ జుయల్ చిరస్మరణీయమైన స్వర్ణ, రజత పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ ఫలితంతో గ్లాస్గో గేమ్స్‌లో పారా అథ్లెటిక్స్‌లో భారతదేశం మూడవసారి డబుల్ పోడియం సాధించగా, ఈ వారం ప్రారంభంలో జరిగిన మహిళల ఎఫ్57 పోటీ తర్వాత షాట్ పుట్ ఈవెంట్లలో ఇది దేశానికి రెండవది. ప్రపంచ పతక విజేత సోమన్ రాణా, తొలి ప్రయత్నంలో 13.38 మీటర్ల త్రోతో తన ఆధిపత్యాన్ని చాటుకుని, రెండవ ప్రయత్నంలో దానిని 13.40 మీటర్లకు మెరుగుపరిచాడు. మిగిలిన నాలుగు త్రోలలో అతను ఆ మార్కును అధిగమించలేకపోయినప్పటికీ, అది అతనికి స్వర్ణపతకాన్ని కైవసం చేసుకోవడానికి సరిపోయింది. ఈ విజయంతో భారతదేశానికి ఈ క్రీడల్లో పారా అథ్లెటిక్స్‌లో మూడవ స్వర్ణ పతకం కూడా లభించింది. అలాగే స్వదేశీయుడైన శుభమ్ జుయల్ పటిష్టమైన, నిలకడైన సిరీస్ ఆడి రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. జుయల్ 13.08 మీటర్లతో ప్రారంభించి, తన మూడవ ప్రయత్నంలో 13.27 మీటర్లకు మెరుగుపడ్డాడు. 13.16 మీటర్లు మరియు 12.88 మీటర్ల త్రోల తర్వాత, ఈ భారత ఆటగాడు తన చివరి ప్రయత్నంలో 13.28 మీటర్ల త్రోతో ఈపోటీలో తన అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి రజత పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. పురుషుల ఎఫ్57 ఫలితంతో, పారా క్రీడలపోటీలో భారత్ రికార్డు స్థాయిలో 7 పతకాలను (మూడు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్యాలు) సాధించి తన ప్రచారాన్ని ముగించింది.

### కామన్వెల్త్ ట్రిపుల్ జంప్‌లో..

# ప్రవీణ్ రజతం

## సెల్వ కాంస్యం





**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ గేమ్స్ పురుషుల ట్రిపుల్ జంప్ ఈవెంట్‌లో భారత్ చిరస్మరణీయమైన డబుల్ పోడియంను సాధించింది. శనివారం జరిగిన పోటీ ఫైనల్‌లో జాతీయ రికార్డు హోల్డర్ ప్రవీణ్ చిత్రవేల్ రజత పతకాన్ని గెలుచుకోగా, యువ జంపర్ సెల్వ ప్రభు తిరుమరన్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రవీణ్ 16.58 మీటర్ల అత్యుత్తమ ప్రదర్శనతో రజత పతకాన్ని కైవసం చేసుకోగా, సెల్వ 16.52 మీటర్ల సీజన్‌బెస్ట్ జంప్‌తో మూడవ స్థానంలో నిలిచాడు. ప్రవీణ్, ఈ ఈవెంట్‌లో 16.05 మీటర్లతో ప్రారంభించి, ఆ తర్వాత 15.64 మీటర్లు, 16.31 మీటర్ల ప్రయత్నాలు చేసి, తన నాలుగో జంప్‌లో 16.58 మీటర్ల అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. అతని చివరి జంప్‌ను ఫౌల్‌గా ప్రకటించారు. ఈలోగా, సెల్వా 15.87 మీటర్లతో ప్రారంభించి, క్రమంగా మెరుగుపడి, తన తొలి మూడు ప్రయత్నాలలో 16.17 మీటర్లు మరియు 16.43 మీటర్లు నమోదు చేశాడు. నాలుగో రౌండ్‌లో ఫౌల్ అయిన తర్వాత, అతను తన ఐదవప్రయత్నంలో ఈ సీజన్‌లోనే అత్యుత్త మమైన 16.52 మీటర్లు సాధించి కాంస్య పతక స్థానానికి చేరుకున్నాడు.

# నేడే హైవోల్టేజ్ పోరు




## పాకిస్థాన్‌తో భారత్ ఢీ




**న్యూఢిల్లీ:** ఏషియన్ లెజెండ్స్ లీగ్ 2026 టోర్నీలో భాగంగా హైవోల్టేజ్ పోరుకు రంగం సిద్ధమైంది. ఈ నెల 2వ తేదీ ఆదివారం నాడు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్, పాకిస్థాన్ సమరం జరగనుంది. ఇండియన్ రాయల్స్, పాకిస్థాన్ పాంథర్స్ జట్ల మధ్య జరిగే ఈ ఆరో మ్యాచ్ జాంబియాలోని లుసాకా నగరంలో ఉన్న లోటస్ స్పోర్ట్స్ క్లబ్ గ్రౌండ్‌లో జరగనుంది. భారత కాలమానం ప్రకారం ఈ హైవోల్టేజ్ పోరు సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమ వుతుంది. ఇండియన్ రాయల్స్ జట్టు శిఖర్ ధావన్ కెప్టెన్సీలో దినేష్ కార్తీక్, సురేష్ రైనా, హర్భజన్ సింగ్, యూసుఫ్ పఠాన్, అంబటి రాయుడు, రిషి ధావన్, స్టువర్ట్ బిన్ని వంటి స్టార్ స్థాయి ఆటగాళ్లతో ఎంతో బలంగా మైదానంలోకి దిగుతోంది. తమ తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టైగర్స్ జట్టును 19 పరుగుల తేడాతో ఓడించి ఇండియన్ రాయల్స్ విజయంతో బోణీ కొట్టింది.

మరోవైపు మహమ్మద్ హాఫీజ్ సారథ్యంలో ఉమర్ అక్మల్, షోయబ్ మాలిక్, వహాబ్ రియాజ్, సోహైల్ తన్వీర్, సైద్ అజ్మల్ వంటి వెటరన్ ఆటగాళ్లతో కూడిన పాకిస్థాన్ పాంథర్స్ జట్టు తమ మొదటి మ్యాచ్‌లో ఏషియన్ స్టార్స్ చేతిలో 85 పరుగుల భారీ తేడాతో పరాజయం పాలైంది. దీంతో టీమిండియాతో జరగనున్న ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి టోర్నీలో తిరిగి పుంజుకోవాలని పాకిస్థాన్ జట్టు తీవ్రంగా శ్రమిస్తోంది. కాగా ఆసియా ఖండానికి చెందిన రిటైర్డ్ దిగ్గజ క్రికెటర్లు పాల్గొంటున్న ఎషియన్ లెజెండ్స్ లీగ్ సీజన్ 2 జూలై 30న ప్రారంభమై ఆగస్టు 10న ముగియనుంది.

ఈ టోర్నమెంట్లో మొత్తం 19 టి20 మ్యాచ్‌లు జరగనున్నాయి. గతేడాది జరిగిన తొలి సీజన్లో భారత్ ఫైనల్ చేరుకుని రన్నరప్‌గా నిలిచింది. మైదానంలో మళ్లీ పాత రోజులను గుర్తుచేస్తూ తలపడనున్న భారత్, పాకిస్థాన్ జట్ల పోరు ఈ లీగ్‌కే ప్రతిష్టాత్మకంగా నిలవనుండటంతో ఇరు దేశాల అభిమానులలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# తైపే ఓపెన్‌లో.. ఫైనల్‌కు తన్వీ



**న్యూఢిల్లీ:** తైపే ఓపెన్ 2026లో భారత క్రీడాకారిణి తన్వి శర్మ తన అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తూ, దూసుకెళ్లింది. శనివారం ఐదో సీడ్ అయిన హువాంగ్ యుహసున్‌పై వరుస గేమ్‌లలో తిరుగులేని విజయంతో మహిళల సింగిల్స్ ఫైనల్‌కు చేరుకుంది. ప్రపంచ 34వ ర్యాంకర్, తైపే అరీనాలో కేవలం 33 నిమిషాల్లోనే హువాంగ్‌ను 21-17, 21-11 తేడాతో ఓడించి టైటిల్ పోరులో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. థాయ్‌లాండ్‌కు చెందిన నాలుగో సీడ్ సుపనిదా కటెథాంగ్‌పై క్వార్టర్‌ఫైనల్‌లో కష్టపడి గెలిచిన మ్యాచ్‌లో, మధ్యలో ఊపు కోల్పోయి తిరిగి పుంజుకోవాల్సి వచ్చింది. దానికి భిన్నంగా, సెమీఫైనల్‌లో తన్వి ప్రశాంతమైన ప్రదర్శన కనబరిచింది. ఆమె ఆరంభం నుంచే ఆట వేగాన్ని తన నియంత్రణలో ఉంచుకుని హువాంగ్‌కు పుంజుకునే ఏ అవకాశాన్నీ ఇవ్వలేదు. మరో సెమీఫైనల్‌లో ఉన్నతి హుడా, గుయెన్ థుయ్ లిన్ చేతిలో ఓడిపోవడంతో టోర్నీ నుండి నిష్క్రమించింది. ఇక పురుషుల సింగిల్స్ పోరు క్వార్టర్ ఫైనల్స్‌లో ముగిసింది, ఇందులో కిరణ్ జార్జ్ జపాన్‌కు చెందిన నాలుగో సీడ్ యుడై ఒకిమోటో చేతిలో 21-12, 21-10 తేడాతో ఓడిపోయాడు. అంతకుముందు, హెచ్ఎస్ ప్రణయ్ రౌండ్ ఆఫ్ 16లో నిష్క్రమించాడు. పురుషుల డబుల్స్ ఈవెంట్ తొలి రౌండ్‌లోనే భార్గవ్ రామ్ అరిగేల, విశ్వ తేజ్ గోబ్బూరులు నిష్క్రమించడంతో, ఈ టోర్నమెంట్‌లో భారత డబుల్స్ ప్రయాణం కూడా ముగిసింది.



## వాణిజ్య ఎల్పీజి సిలిండర్

# ధర రూ.192 తగ్గింపు

## విమాన ఇంధన ధరలు లీటరుకు రూ.5 పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశవ్యాప్తంగా హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాణిజ్య సంస్థలు వినియోగించే 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం రూ.192 మేర తగ్గించింది. అదే సమయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరలను లీటరుకు రూ.5 పెంచుతూ ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరలను ప్రకటించాయి. తాజా సవరణల ప్రకారం ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,930 నుంచి రూ.2,738కుతగ్గింది. మరోవైపు విమాన ఇంధనం ధర లీటరుకు రూ.110నుంచిరూ.115కు పెరిగింది. ఇది వరుసగా జూలై 1న కూడా సిలిండర్‌పై రూ.183.50 తగ్గింపు ప్రకటించారు. మరోవైపు జూలైలో తగ్గించిన ఏటిఎఫ్ ధరలను ఇప్పుడు అదే స్థాయిలో మళ్లీ పెంచడం గమనార్హం. ఫిబ్రవరి చివర్లో మధ్యప్రాచ్యంలో ప్రారంభమైన ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ ఇంధన ధరలు భారీగా పెరగడంతో జూన్ నెలలో కమర్షియల్ ఎల్పీజీ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఫిబ్రవరిలో రూ.1,740.50 ఉన్న 19 కిలోల సిలిండర్ ధర జూన్ నాటికి రూ.3,113.50కు చేరి మొత్తం రూ.1,373 పెరిగింది.

అయితే జూలై, ఆగస్టు నెలల్లో వరుసగా ధరలు తగ్గడంతో వ్యాపార వర్గా లకు కొంత ఉపశమనం లభించింది. అదేవిధంగా 5 కిలోల మార్కెట్ ధర ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.808.50 నుంచి రూ.762కు తగ్గించారు. ప్రతి నెల మొదటి తేదీన అంతర్జాతీయ ఎల్పీజీ ధరలు, విదేశీ మారకపు విలువల ఆధారంగా ఈ ధరలను సవరించగా, రాష్ట్రాల వారీగా విధించే వ్యాట్ వంటి స్థానిక పన్నుల కారణంగా ధరల్లో స్వల్ప తేడాలు ఉండనున్నాయి.

## వొడాఫోన్ ఐడియాకు

# రూ.26.83 కోట్ల జరిమానా నోటీసు




**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియాకు కేంద్ర టెలికాం శాఖ రూ.26.83 కోట్ల లిక్విడేటెడ్ డ్యామేజెస్ చెల్లించాలని నోటీసు జారీ చేసింది. 2022లో నిర్వహించిన స్పెక్ట్రం వేలంలో కేటాయించిన స్పెక్ట్రానికి సంబంధించి కనీస నెట్‌వర్క్ విస్తరణ బాధ్యతలను పాటించలేదనే ఆరోపణల నేపథ్యంలో ఈ నోటీసు జారీ చేసినట్లు సంస్థ శనివారం వెల్లడించింది. శుక్రవారం అందిన ఈ నోటీసును ప్రస్తుతం పరిశీలిస్తున్నామని, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష కొనసాగుతోందని వొడాఫోన్ ఐడియా బిఎస్ఇకి సమర్పించిన నివేదికలో పేర్కొంది. టెలికాం శాఖ జారీ చేసిన నోటీసులో, 2022 స్పెక్ట్రం వేలానికి సంబంధించిన స్పెక్ట్రం కేటాయింపుపై విధించిన కనీస నెట్‌వర్క్ విస్తరణ నిబంధనలను పాటించలేదనే ఆరోపణలతో రూ.26.83 కోట్ల లిక్విడేటెడ్ డ్యామేజెస్ చెల్లించాలని ఆదేశించినట్లు కంపెనీ తెలిపింది. ఈ ఉల్లంఘన 2022 స్పెక్ట్రం వేలానికి సంబంధించిన నోటీస్ ఇన్వైటింగ్ అప్లికేషన్స్‌లో పేర్కొన్న నెట్‌వర్క్ విస్తరణ నిబంధనలకు సంబంధించినదని, స్పెక్ట్రం కేటాయింపు అనంతరం ఆయా బాధ్యతలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. ఈ నోటీసు కారణంగా కంపెనీ కార్యకలాపాలపై లేదా ఆర్థిక పరిస్థితిపై ఎలాంటి ప్రతికూల ప్రభావం లేదని వొడాఫోన్ ఐడియా స్పష్టం చేసింది. ఈ అంశంపై నోటీసును పూర్తిగా పరిశీలించి, చట్టపరంగా తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కంపెనీ తన ప్రకటనలో తెలిపింది.

# మెగా కంపెనీల షేర్లకు లాభాలు తక్కువే

## జులై నెలపై మార్కెట్ నిపుణుల అంచనాలు




**ముంబయి,ఆగస్టు 1:** బిఎస్ఇ 500 సూచీలోని సగానికి పైగా కంపెనీల షేర్లు మార్కెట్ రాబడిని అధిగమించలేకపోయాయి. బిఎస్ఇలో నమోదైన మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో 87 శాతం వాటా కలిగిన ఈ కంపెనీల్లో చాలా వరకు షేర్లు 1 శాతం కంటే తక్కువ లాభాన్నే నమోదు చేశాయి. జులైలో మొత్తం 280 షేర్లు 22 శాతం వరకు పతనమయ్యాయి. అదే సమయంలో బిఎస్ఇ సెన్సెక్స్, బిఎస్ఇ500, బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీలు 1 నుంచి 2 శాతం మధ్య లాభాలను నమోదు చేశాయి. బిఎస్ఇ స్మాల్‌క్యాప్ సూచీ మాత్రం 0.1 శాతం తగ్గింది. ఇక నిఫ్టీ50, నిఫ్టీ మిడ్‌క్యాప్100, నిఫ్టీ స్మాల్‌క్యాప్100, నిఫ్టీ500 సూచీలు జూలైలో 1.4 శాతం నుంచి 2.1 శాతం వరకు పెరిగాయి. భారీగా నష్టపోయిన షేర్లుజూలైలో మార్కెట్ విలువ 15 నుంచి 20 శాతం వరకు క్షీణించిన ప్రముఖ కంపెనీల్లో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, బంధన్ బ్యాంక్, థర్మాక్స్, తేజాస్ నెట్‌వర్క్స్, సుజ్లాన్ ఎనర్జీ, జీఈ వెర్నోవా టీ అండ్ డీ ఇండియా, సీమెన్స్ ఎనర్జీ ఇండియా, గుజరాత్ ఎనర్జీ ఉన్నాయి. ఈ నెలలో కల్యాణ్ జ్యువెలర్స్ ఇండియా షేరు ధర ఏకంగా 63 శాతం ఎగిసింది. ఈక్లెర్క్స్ సర్వీసెస్, సీఈ ఇన్ఫో సిస్టమ్స్, లోధా డెవలపర్స్, హెచ్ఈజీ, ఇన్ఫో ఎడ్జ్ (ఇండియా), ఎల్‌టీఎం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, పర్సిస్టెంట్ సిస్టమ్స్ షేర్లు 26 నుంచి 46 శాతం వరకు పెరిగాయి. మొదటి త్రైమాసిక ఫలితాలు అంచనాలకు మించి రావడం, గ్లోబల్ ఎఐ ట్రేడ్ అమ్మకాల నేపథ్యంలో ఐటీ రంగంలో మళ్లీ కొనుగోళ్లు పెరగడం వల్ల ఎంపిక చేసిన షేర్లు లాభపడ్డాయి. గతనెలలో రంగాల వారీగా చూస్తే బీఎస్ఈ ఐటీ సూచీ 16 శాతం పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత కన్స్యూమర్ డ్యూరబుల్స్ 9.4 శాతం, రియాల్టీ 8.4 శాతం, ఆటో 5.9 శాతం లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, మెటల్ సూచీలు 1.6 నుంచి 3 శాతం వరకు పెరిగాయి. బలహీనంగా నిలిచిన రంగాల్లో బిఎస్ఇ క్యాపిటల్ గూడ్స్ సూచీ 7.1 శాతం, పవర్ సూచీ 6.4 శాతం క్షీణించి అత్యంత బలహీన రంగాలుగా నిలిచాయి.

బిఎస్ఇ టెలికమ్యూనికేషన్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు కూడా 3 శాతం వరకు తగ్గాయి. తాజా ఎన్ఎస్‌డీఎల్ డేటాచూస్తే జులై 2026లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు రూ.15,412 కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. గత నాలుగు నెలలుగా అమ్మకాల వైపు ఉన్న ఎఫ్‌పీఐలు ఈసారి కొనుగోళ్లకు మళ్లడం విశేషం. మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.32,839 కోట్ల నికరంగా పెట్టుబడులు పెట్టారు.

# జీఎస్టీ వసూళ్లు రూ.2.11 లక్షలకోట్లు

## రిఫండ్లు రూ.30 వేల కోట్లకు పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 1: కేంద్రం జూలై నెలకు సంబంధించిన గూడ్స్ జీఎస్టీవసూళ్ల వివరాలు వెల్లడించింది. జూలైలో రూ.2.11 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు ప్రకటించింది. ఇందులో సెంట్రల్ జీఎస్టీ (సీజీఎస్టీ) వసూళ్లు రూ.39,835 కోట్లు, స్టేట్ జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ) వసూళ్లు రూ.47,881 కోట్లుకాగా ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (ఐజీఎస్టీ) వసూళ్లు రూ.1.23 లక్షలుగా ఉన్నాయి. ఏడాది ప్రాతిపదికన చూస్తే గతేడాది ఇదే నెలకు సంబంధించి జీఎస్టీ వసూళ్లలో 15.4 శాతం పెరుగుదల ఉంది. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు కావడం ఇది రెండోసారి. చివరగా గత ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.2.43 లక్షల కోట్లు వచ్చాయి. ఈ వివరాల్ని కేంద్ర ఆర్థిక శాఖ శనివారం, ఆగష్టు 1న విడుదల చేసింది. జూలై నెలకు సంబంధించి రీఫండ్‌లు కూడా 13.1 శాతం పెరిగి, రూ.29,968 కోట్లకు చేరాయి. విదేశీ దిగుమతుల ద్వారా జీఎస్టీ రెవెన్యూ 28.8 శాతం పెరిగింది. వరుసగా జీఎస్టీ వసూళ్లు పెరుగుతుండటం దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సంకేతం అని నిపుణులు అంటున్నారు.

జీఎస్టీ వసూళ్లలో హరియాణా అత్యధిక వృద్ధి సాధించింది. అదే సమయంలో గుజరాత్ రెండో స్థానంలో, తెలంగాణ కూడా భారీ వృద్ధి (19 శాతం) నమోదు చేసింది. కేంద్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, జూలైలో స్థూల (గ్రాస్) జీఎస్టీ వసూళ్లు రూ.2.11 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే నెలలో ఇవి రూ.1.83 లక్షల కోట్లు ఉండగా, ఈసారి సుమారు 15 శాతం వృద్ధి నమోదైంది. రిఫండ్‌లను సర్దుబాటు చేసిన తర్వాత నికర (నెట్) జీఎస్టీ వసూళ్లు రూ.1.81 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది జూలైలో ఇవి రూ.1.57 లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయి. నెలవారీ ప్రాతిపదికన కూడా జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. జూన్‌లో రూ.1.95 లక్షల కోట్లు ఉన్న గ్రాస్ జీఎస్టీ వసూళ్లు జూలైలో 8.4 శాతం పెరిగి రూ.2.11 లక్షల కోట్లకు చేరాయి. అదే విధంగా నెట్ జీఎస్టీ వసూళ్లు రూ.1.62 లక్షల కోట్ల నుంచి రూ.1.81 లక్షల కోట్లకు పెరిగి 11.6 శాతం వృద్ధి నమోదు చేశాయి. జూలైలో దిగుమతులకు సంబంధించిన జీఎస్టీ వసూళ్లు దేశీయ ఆదాయాన్ని మించి వేగంగా పెరిగాయి. దేశీయ లావాదేవీల నుంచి వచ్చిన గ్రాస్ జీఎస్టీ ఆదాయం 10.1 శాతం పెరిగి రూ.1.45 లక్షల కోట్లకు చేరగా, దిగుమతులపై వసూలైన గ్రాస్ జీఎస్టీ 28.8 శాతం పెరిగి రూ.66,511 కోట్లకు చేరింది. రిఫండ్‌లను మినహాయించిన తర్వాత దేశీయ నెట్ జీఎస్టీ ఆదాయం 10.5 శాతం పెరిగి రూ.1.27 లక్షల కోట్లకు చేరింది.

## 5.9 కోట్లకు పైగా ఆదాయపు పన్ను

# రిటర్నులు దాఖలు




**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** ప్రస్తుత అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి గతనెలాఖరునాటికి దేశవ్యాప్తంగా 5.9 కోట్లకు పైగా ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలైనట్లు ఆదాయపు పన్ను శాఖ వెల్లడించింది. గణాంకాలను పరిశీలిస్తే ఐటీఆర్1 (సహజ్) దాఖలు సంఖ్యలో స్వల్ప తగ్గుదల కనిపించింది. గత యేడాది ఇదే సమయానికి 3.3 కోట్ల ఐటీఆర్1లు దాఖలవగా, ఈసారి ఆ సంఖ్య 3.15 కోట్లకు పరిమితమైంది. మరోవైపు ఐటీఆర్2 దాఖలు సంఖ్య గత ఏడాదితో పోలిస్తే దాదాపు సమాన స్థాయిలోనే కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖ సోషల్‌మీడియాలో స్పందిస్తూ, పన్ను చెల్లింపుదారులందరికీ ధన్యవాదాలు. జూలై 31 నాటికి 2026 అసెస్‌మెంట్ ఇయర్‌కు 5.9 కోట్లకు పైగా ఐటిఆర్‌లు దాఖలయ్యాయి. మీ విశ్వాసం, సమయానికి పన్ను రిటర్నులు దాఖలు చేయడం భారత ఆర్థికాభివృద్ధికి శక్తినిస్తోందని పేర్కొంది. ఐటిఆర్1 దాఖలు సంఖ్య తగ్గడానికి కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు పరిమితి పెరగడం ఒక కారణమై ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. దీంతో కొంతమంది పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేయాల్సిన అవసరం తగ్గినట్లు విశ్లేషిస్తున్నారు. ఐటిఆర్3 మరియు ఐటిఆర్4 దాఖలుకు గడువు ఆగస్టు 31 వరకు ఉండటంతో, రాబోయే వారాల్లో మొత్తం ఐటిఆర్ దాఖలుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఐటీఆర్1 (సహజ్) అనేది చిన్న, మధ్యతరహా పన్ను చెల్లింపుదారుల కోసం రూపొందించిన సరళమైన రిటర్న్ ఫారం. వార్షిక ఆదాయం రూ.50 లక్షలవరకు, జీతం, ఒక ఇంటినుంచి వచ్చే ఆదాయం, రూ.5,000 వరకు వ్యవసాయ ఆదాయం ఉన్న భారతీయ నివాసితులు దీనిని ఉపయోగించవచ్చు. ఇక ఐటీఆర్2 మూలధన లాభాలు వంటి ఇతర వనరుల నుంచి ఆదాయం పొందే వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు దాఖలు చేసే రిటర్న్ ఫారం. ఆడిట్ అవసరం లేని వ్యక్తులు ఐటిఆర్1, ఐటిఆర్2లను జూలై 31లోపు దాఖలు చేస్తే వడ్డీ లేదా ఆలస్య రుసుము లేకుండా రిటర్నులు సమర్పించే అవకాశం కల్పించబడింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

2 -8Pg9th cheli:2 -8Pg9th cheli.qxd 8/1/2026 10:27 PM Page 1



# స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం..






స్నేహానికన్న మిన్న లోకాన లేదురా.. కడదాకా నీడలా నిను వీడిపోదురా... అంటూ కవులు రాసిన కవితాసుధ స్నేహానికి ఉన్న విశిష్టతను ఎన్ని విధాలుగా కొనియాడినా కూడా.. ఆ స్నేహబంధంలోని మధురానుభూతి వర్ణించడం శక్యం కానిది. స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని ఇతివృత్తంగా తీసుకుని నిర్మించిన అనేక చలన చిత్రాలు ఘన విజయాలను సాధించి, కనకవర్షాన్ని కురిపించడానికి ప్రధాన కారణం సమాజంలో స్నేహ బంధంపై ఉన్న ఉన్నతమైన భావనే. కృష్ణ-కుచేలులు, కర్ణ-దుర్యోధనులు, అన్నదమ్ములైనా స్నేహితులుగా కడదాకా జీవితాన్ని సాగించిన రామ-లక్ష్మణులు మన పురాణ, ఇతిహాస పాత్రలలో స్నేహానికి నిలువెత్తు ఉదాహరణలు.

1930లో యునైటెడ్ స్టేట్స్‌కు చెందిన హాల్‌మార్క్ గ్రీటింగ్ కార్డుల వ్యవస్థాపకుడు జాయిస్ సి. హాల్ మొదట సారిగా 'ఫ్రెండ్‌షిప్ డే' భావనను ప్రతిపాదించారు. అయితే, దీని వెనుక వ్యాపార దృక్పథం ఉండటంతో ఈ ప్రతిపాదన అంతగా ప్రాచుర్యం చెందలేదు. 1935వ సంవత్సరం ఆగస్టు మొదటి శనివారం రోజున అమెరికా ప్రభుత్వం చేతిలో హతమైన తన స్నేహితుడిని మర్చిపోలేని మరో స్నేహితుడు, ఆ తర్వాతి రోజైన ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడని ఒక ప్రచారంలో ఉన్న కథనం చెబుతుంది. దీనికి చలించిపోయిన అమెరికా ప్రభుత్వం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఇంటర్నేషనల్ ఫ్రెండ్షిప్ డే'గా ప్రకటించిందని కొందరు తెలిపారు. 1958లో పరాగ్వేకు చెందిన వైద్యుడు, మనస్తత్వవేత్త డాక్టర్ ఆర్టెమియో బ్రాచో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఆలోచనను ప్రతిపాదించిన తర్వాత 'ఫ్రెండ్‌షిప్' డే' జరుపుకునే సంప్రదాయం గణనీయంగా పెరిగిందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. నియమ నిబంధనలు, ప్రణాళికలు, ఎల్లలు లేనిదే...స్నేహం స్నేహం అనేది ఇలా ఉండాలి, అలా ఉండకూడదు అనే నిర్ధిష్టమైన నియమ నిబంధనలు, ప్రణాళికలు, అంచనాలు ఏమి స్నేహితుల మధ్య ఉండవు. స్నేహానికి వయసుతో, కులమతాలతో, స్థితిగతులతో, లింగభేదంతో, ఎల్లలతో సంబంధం ఉండదు. ఎవరి మధ్యనైనా స్నేహం చిగురించవచ్చు. అలా చిగురించిన స్నేహాన్ని ఎలాంటి వ్యత్యాసాలను, తారతమ్యాలను చూపించి మాన్పించలేము. ఒకసారి ఏర్పడ్డ స్నేహం చిన్నచిన్న కష్టాలు, కలతలు, అపార్థాలు వచ్చినా కూడా తిరిగి మరింత పటిష్ఠమై జీవితాంతం కొనసాగుతూనే ఉంటుంది. అందుకే తల్లిదండ్రులు కులమతాల తారతమ్యాలు, స్థితిగతుల వ్యత్యాసా లను చూపి స్నేహాన్ని వదులుకోమన్నా కూడా వదలకుండా కొనసాగించిన అనుభవాలు, జ్ఞాపకాలు మన మధ్యనే ఎన్నో ఉన్నాయి. స్నేహబంధం ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క బంధంలా తన రూపాన్ని మార్చుకుని ప్రవర్తించగల శక్తివంతమైనది. ఒకసారి గురువులా మారి మంచిని బోధించి మంచి మార్గాన్ని చూపిస్తుంది. మరొకసారి తల్లిదండ్రుల్లా మారి మంచి చెడులను విశ్లేషించి వివరంగా చెప్పి, మందలించి మన బాగోగులను చూస్తుంది. కష్ట సమయంలో కలత చెందిన మనసుకు ప్రశాంతతను కలిగించి ధైర్యాన్ని ఇచ్చే దివ్య ఔషధంగా మారుతుంది. మన సంతోషంలో నవ్వుగా మారి మనల్ని నవ్విస్తుంది. బాధలో దుఃఖంగా మారి మన దుఃఖంలో సగపాలు పంచుకుంటుంది. చివరికి ఎంత త్యాగానికైనా సిద్ధపడే మరువలేని అనుబంధంగా మారుతుంది ఈ స్నేహం.

కంటికి దూరమైనా మనసుకు దగ్గరుండేదే... స్నేహం.. బాల్యంలో, ప్రాథమిక విద్యలో, తెలిసీ తెలియని వయసులో ప్రారంభమైన స్నేహం కాటికి వెళ్లే వరకు మనతోనే నడుస్తుంది. మరి ఇన్ని సంవత్సరాల జీవిత ప్రయాణంలో మన కంటికి దగ్గరగా లేకపోయినా, మన మనసుకు దగ్గరగా ఉంటూ, అండగా ఉంటూ, మనకు ధైర్యం చెప్పేదే స్నేహం. బాధకైనా, సంతోషానికైనా, విషయం తెలిసిన వెంటనే, ఎంత దూరాన ఉన్నా కూడా సమయం చూడకుండా మన ముందుండే ఆత్మీయ బంధమే ఈ స్నేహం. బాల్యంలో పరిచయమైన స్నేహితులందరూ వృద్ధాప్య ఛాయలు వచ్చినా కూడా, ఎన్ని పనులున్నా ఆపు కుని "పూర్వ విద్యార్థుల స్నేహితుల కలయికలు" ఏర్పాటు చేసుకునే ఉన్నతమైన సంప్రదాయాన్ని సమాజంలో మనం తరచుగా చూస్తూనే ఉంటాం. అదే స్నేహానికి ఉన్న విడదీయ లేని అనుబంధం. అలాంటి కలయికలు సమాజానికి ఎంతో స్ఫూర్తినిస్తాయి. మనసు విప్పి మాట్లాడుకునే ఆత్మీయ బంధమే... స్నేహం ఈ సృష్టిలో బాల్యం నుండి యుక్తవయసు వరకు ధైర్యంగా, ఆప్యాయంగా మనసులోని సంతోషాలను, బాధలను వ్యక్తపరచుకునే ఆత్మీయ బంధం అమ్మ. యుక్తవయసులో మన చుట్టూ కుటుంబ బంధాలు ఎన్ని ఉన్నా కూడా, మనం ఎవరికీ చెప్పుకోలేని బాధలను మొట్టమొదటిగా ధైర్యంగా, ఏమీ దాచుకోకుండా వ్యక్తపరచు కునే బంధం ఈ సృష్టిలో ఏదైనా ఉందంటే, అది తప్ప కుండా స్నేహమే అవుతుంది. మన సంతోషంలో సంతోషమై, బాధలో బాధై, మన అడుగులో అడుగై నడిచేదే ఈ స్నేహం.దేవుడు కుటుంబాన్ని సృష్టిస్తే... మనిషి స్నేహితుడిని సృష్టించుకున్నాడు. విశిష్టతను కలిగి ఉన్న ఈ స్నేహబంధానికి గుర్తుగా జరుపుకునే 'స్నేహితుల దినోత్సవం' .

**- ననుబోలు రాజశేఖర్**

**చిట్కా:**

★ మనం తినే ఆహారములో వీలైనంత ఎక్కువగా క్యారెట్ తీసుకుంటే కళ్ల జబ్బులను నివారించవచ్చు. ★ తలలో చుండ్రుపోయి మెదడు చల్లబడాలంటే తలస్నానంచేసే ముందు మంచి నిమ్మకాయలతో తలరుద్దు కొని అరగంట తర్వాత స్నానము చేయాలి. మైదా పిండి గోధుమ పిండికీ పురుగు పట్టకుండా ఉండాలంటే నాలుగు స్పూన్‌ల ఉప్పును శుభ్రమైన బట్టలో మూటకట్టి పిండి డబ్బాలో వేయండి ★ ఇంట్లో కొడిగుడ్డును వ్రేలాడదీసిన యెడల ఆ ఇంటికి ఏ దోషాలు తగలక పోవడమేకాక సమస్త శుభములు కలుగును. □

# తలపై బోనం 'అమ్మ' ధ్యానం





**ఆషాఢమాసం ఆరంభంతోనే అమ్మవారి ఆలయాలు శోభాయమానంగా ముస్తాబవుతాయి. పూజలు, హోమాలు, అలంకారాలు, భక్తుల సందడితో ప్రతి ఆలయం కోలాహలంగా ఉంటుంది. ఇక ఈ మాసంలో చెప్పుకోదగినది హైదరాబాద్, సికింద్రాబాద్ బోనాలు ఉత్సవం. ఈ బోనాల ఉత్సవం అమ్మవారి ఆలయాలతో పాటు వీధి వీధిన ఎంతో వేడుకగా జరుగుతుంది. పంటపొలాలను రక్షించుకునేందుకు ఊరి ప్రజలంతా కలిసి సామూహికంగా జరుపుకునేది బోనాల పండుగ. ఈ పండుగను కొన్ని ప్రాంతా లలో పెద్ద పండుగ అని కూడా అంటారు.**

ఊరి మధ్యలో ఉండే బొడ్రాయి ఊరికి నాభి స్థానంలో ఉంటుంది. ఊరి చివరలో పంటపొలాలకు వెళ్లే దారిలో పోచమ్మ, చెరువు గట్టు మీద కట్ట మైసమ్మ,పచ్చికబయళ్ల వద్ద ఉప్పలమ్మ ఆలయాలు ఉంటాయి. బోనాల ఊరేగింపు ఊరి మధ్యలో ఉండే బొడ్రాయి దగ్గర ప్రారంభమై, పోచమ్మ ఆలయానికి చేరుకుని కట్టమైసమ్మ ఆలయం దిశగా సాగిపోతుంది. ఇలా ఆ ఊరే గింపు డప్పుశబ్దాలు, పూనకాలతో గ్రామదేవత దగ్గరికి వెళుతుంది. అక్కడ బలి కార్యక్రమం ఉంటుంది. గ్రామదేవతలు శక్తి ఆరాధనకు ముందరి ఆదిమదేవతా రూపాలు. కాలక్రమేణా గ్రామదేవతకో స్పష్టమైన రూపాన్ని, భావాన్ని నిర్మించారు. ఆ భావజాలం బలపడుతూ దాని చుట్టూ అనేక క్రతువులు, నమ్మకాలు వచ్చి చేరాయి. అలా గ్రామదేవతల వ్యవస్థ బల పడింది. గ్రామదేవతకు సంబంధించిన ఆలయం ప్రాంగణంలో వేపచెట్టు ఉంటుంది. హైదరాబాద్‌లోని గోల్కొండ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఒక్కో ప్రాంతానికి ఒక్కో చెరువు ఉండేది. గ్రామదేవతలు కూడా ఉండేవారు. ఈ గ్రామదేవతలు పోచమ్మ, ఎల్లమ్మ, కట్టమైసమ్మ లను కలిపి చేసే పండుగే బోనాల పండుగ. ప్రస్తుతం మచ్చుకైనా చెరువులు కనిపించడం లేదు. గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. అయినా బోనాలు ఉత్సవాలు జరుగుతున్నాయి. మారుతున్న నగర జీవనంతో పాటు బోనాల పండుగ నిర్వహణ రీతులలో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్త కుండకు సున్నం పసుపు రాసి కుంకుమ తో బొట్టుపెడతారు. తెల్లని వస్త్రంలో నవధాన్యాలు పోసి చిన్న ముల్లెగా కట్టి ఆ గుడ్డ నాలుగు అంచులను పైకి ఒత్తిగా పేనుతారు. మట్టి మూతలో నూనె పోసి ఆ వత్తిని అందులో పెడతారు. బోనం ఎత్తే ముందు వత్తిని వెలిగిస్తారు. కుండలో అమ్మవారి కోసం చేసిన ప్రత్యేక భోజనం పెడతారు. కింది కుండలో నీరు,పై ముంతలో నైవేద్యం ఉంటుంది. ఆ నీటితో అమ్మవారికి అభిషేకం చేసి, నైవేద్యాన్ని అర్పించి కల్లుతో సాక పెడతారు. కొందరు నైవేద్యంగా తీపి వంటకాలనే పెడుతున్నారు. బోనాలకు పెళ్లయి అత్తవారింట్లో ఉన్న కూతురిని, అల్లుడిని ఇంటికి ఆహ్వానిస్తారు. ఇంటి గుమ్మానికి మామిడి తోరణాలు వేపాకు మండలు అలంకరిస్తారు. ముంగిట్లో కల్లాపి చల్లి చక్కటి ముగ్గురు పెడతారు. ఎవరి తాహతును బట్టి వారు అమ్మవారికి కోడినో, పొట్టేలునో హారం ఇస్తారు. హారంగా ఇచ్చిన మాంసంతో కూర, బగారా అన్నం వండి అమ్మవారికి బోనంగా సమర్పి స్తారు. కల్లుతోగాని, సారాతోగాని సాక పెడతారు. కొత్తగా తల్లిదండ్రు లయిన దంపతులు అమ్మవారికి తొట్టెలను సమర్పిస్తారు. బోనాల ఊరేగింపులో కాళ్లకు ఘల్లుఘల్లు మనే గజ్జెలు, దవడలకు నిమ్మ పండ్లు, ఒళ్లంతా బండారు పూసుకుని వచ్చే పోతురాజుల నృత్యాలు ప్రత్యేకంగా ఉంటాయి. ఒకప్పటి బైండ్ల పూజారి ప్రతిరూపమే ఈ పోతురాజు. గ్రామదేవతల సోదరుడు పోతురాజు. ఇక ఆడపడుచులు, కొత్తకోడళ్లు నూతన వస్త్రాలు ధరించి నగలు అలంకరించుకుని బోనం ఎత్తుకుంటారు. తలపై బోనాలతో గుంపులు గుంపులుగా బయలుదేరతారు. గుంపుకు ముందు డప్పులు, బ్యాండుమేళం ఉంటుంది. వీరితో పాటు పూనకంతో ఊగిపోతూ పోతురాజులు నృత్యం చేస్తుండగా, నెత్తిమీద బోనం పెట్టుకుని రెండు చేతుల్లో వేపమండలు పట్టుకుని కొందరు మహిళలు లయబద్ధంగా పూనకంతో ఊగిపోతూ ఊరేగింపుతో పాటు కదులుతుంటారు. ఈ సందడితో కలిసి యువకులు కూడా ఉత్సాహంగా తీన్‌మార్ డాన్సులు వేస్తుంటారు. ఇలా కోలాహలంగా సాగుతూ ఆలయానికి చేరుతారు. ఎల్లమ, పోచమ్మ ఆలయాలకు చేరుకుని బోనం సమర్పించిన అంతే ఉత్సాహంగా ఇళ్లకు చేరుకుని ఇంటిల్లిపాది పండుగ చేసుకుంటారు. □

# నువ్వుల లడ్డు విరగకుండా !



**ఈ లడ్డూలు చలిలో** ఆరోగ్యాన్నీ, రుచినీ ఇస్తాయి. వీటిల్లో క్యాల్షియం, ఐరన్, పొటాషి యం, పీచు ఉంటాయి. కాబట్టి పిల్లల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి కోసం పావు కప్పు పల్లీలు, మూడోవంతు కప్పు తెల్ల నువ్వులు, పావు కప్పు కొబ్బరిపొడి, అర కప్పు బెల్లం తురుము, పావుచెంచా యాలకులపొడి, రెండు చెంచాల నెయ్యి తీసుకోవాలి. మందపాటి అడుగున్న కడాయిలో మొదట నువ్వులు , తర్వాత పల్లీలు దోరగా వేయించుకోవాలి. వాటిని చల్లారనిచ్చి.. ఈ లోపు కొబ్బరి పొడిని బంగారు రంగు వచ్చేంతవరకూ వేయించు కోవాలి. పల్లీల పొట్టు తీసి బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక పాత్రలో యాలకుల పొడి, పల్లీల పొడి, నువ్వులు వేసి కలపాలి. స్టౌపై కడాయి పెట్టి దానిలో బెల్లం తురుము వేసి నాలుగు చెంచాల నీళ్లు పోసుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగే సమయానికి నువ్వులు, పల్లీలు, కొబ్బరి, యాలకుల పొడి వేసుకొని బాగా కలపాలి. చేతికి నెయ్యి రాసుకుని పొయ్యిమీద పెట్టండి. పాకం ముదిరి చక్కని లడ్డూలు వేయించిన జీడిపప్పు పలుకులు కలిపినా కూడా కరకలాడుతూ రుచిగా ఉంటాయి. □

# 'కొరియన్ కనకరాజు' ట్రైలర్ లాంచ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లాంచ్ చేసిన వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ, యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ 'కొరియన్ కనకరాజు' హైలీ ఎంటర్టైనింగ్ థ్రిల్లింగ్ ట్రైలర్‌మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరికొత్త అవతార్‌లో కనిపిస్తున్న 'కొరియన్ కనకరాజు' పై రోజు రోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో అదరగొట్టారు. అమాయకమైన రాయలసీమ యువకుడిగా, భయంకరమైన కొరియన్ గ్యాంగ్‌స్టర్ ఆత్మ ఆవహించిన వ్యక్తిగా ఆయన చూపించిన వేరియేషన్స్ హైలైట్‌గా నిలిచాయి. మనోజ్‌రెడ్డి కటసాని సినిమాటోగ్రఫీ రాయలసీమ, కొరియా లొకేషన్స్‌ను గ్రాండ్‌గా ప్రజెంట్ చేసింది. ఎస్. థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రతి సీన్‌కు అదిరిపోయే ఎనర్జీని తీసుకొచ్చింది. సత్య జి ఎడిటింగ్ ట్రైలర్‌ను ఫాస్ట్‌పేస్డ్‌గా, ఎంగేజింగ్‌గా నిలబెట్టింది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణ విలువలు ప్రతి ఫ్రేమ్‌లో ఉన్నతంగా కనిపిస్తున్నాయి. 'కొరియన్ కనకరాజు' ట్రైలర్... హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌లతో కూడిన పూర్తి వినోదాన్ని అందించే థియేట్రికల్ ఎంటర్‌టైనర్‌గా సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం ప్రేక్షకులకు పూర్తి వినోదాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ: ట్రైలర్ మీ అందరికీ నచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఒక మంచి కామెడీ ఎంటర్‌టైనర్‌తో మిమ్మల్ని అలరించాలని ఈ సినిమా చేశాం. ఆగస్టు 7న థియేటర్లలో ఈ సినిమాను ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాను. మా టీమ్ అందరికీ థ్యాంక్యూ. ఈ సినిమా మా అందరికీ ఒక బ్యూటిఫుల్ జర్నీ. ప్రేక్షకులకు కూడా అదే స్థాయిలో మంచి ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని ప్రయత్నించాం. రీతికా నాయక్ మాట్లాడుతూ: ట్రైలర్‌కు మీరు ఇచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమా షూటింగ్‌ను చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. మీరు కూడా థియేటర్ లో అంతే ఫన్నీ ఎక్స్‌పీరియన్స్‌ను పొందుతారు. మా డైరెక్టర్ గారికి, ప్రొడ్యూసర్‌కి థ్యాంక్యూ.

# తెర

## 'ది ప్యారడైజ్' టీజర్ ఆగస్టు 6న రిలీజ్



నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక 'పాన్‌వరల్డ్' చిత్రం 'ది ప్యారడైజ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన స్పందన లభించింది. పోస్టర్, టైటిల్ గ్లింప్స్‌తో పాటు, చిత్రం లోని మొదటి పాట 'ఆయా షేర్' బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో, ప్రతిష్టాత్మకంగా రూపొంది స్తున్నారు. SLV సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తు న్నారు.తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఆగస్టు 6న విడుదల చేయను న్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ అప్‌డేట్‌తో సినిమాపై నెలకొన్న ఆసక్తి మరింత పెరిగింది. 1 నిమిషం 35 సెకన్ల నిడివి గల ఈ టీజర్‌లో సినిమా వరల్డ్ తో పాటు కథలోని ఎమో షనల్ ఇంటెన్సిటీని చూపించబోతు న్నారు. మేకర్స్ ఎలాంటి సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నారో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తు న్నారు. నాని రగ్గడ్ లుక్, రా విజువల్ వరల్డ్, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల యూనిక్ స్టయిల్... ఇవన్నీ కలిసి ది ప్యారడైజ్ పై భారీ అంచనాలు క్రియేట్ చేశాయి.ఈ చిత్రంలో మోహన్ బాబు, కాయదు లోహర్, రాఘవ్ జుయాల్, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు, తనికెళ్ల భరణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, సీహెచ్ సాయి సినిమాటోగ్రఫీ నిర్వహిస్తు న్నారు. నవీన్ నూలి ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తు న్నారు.పాన్ వరల్డ్ సినిమాగా రూపొందు తున్న 'ది ప్యారడైజ్' తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# 'క్రేజీ కల్యాణం' సినిమా టీజర్ రిలీజ్



నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'క్రేజీ కల్యాణం'. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్‌మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొంది స్తున్నారు. ఈ రోజు ఈ సినిమా టీజర్‌ను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ నందిని రెడ్డి చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమం లోలిరిక్ రైటర్ గోరటి వెంకన్న మాట్లాడుతూ నాకున్న పరిమితులతో చూస్తే నేను సినిమాల్లో ఎక్కువ పాటలు రాసినట్లే లెక్క. ఇది చాలా మంచి సినిమా. ఎలాంటి అశ్లీలత లేకుండా హాయిగా అందరూ చూడొచ్చు. అనుపమ చక్కగా నటించింది. ఈ సినిమాలో ఎవరూ నటించినట్లు లేదు జీవిం చారు. రైటర్ శ్రీనివాస రవీంద్ర మాట్లాడుతూ డైరెక్టర్ భద్రప్ప నాకు ఈ కథ చెప్పినప్పుడు ప్రతి పాత్రలో క్రేజీనెస్ ఉందని అనిపించింది. డీవోపీ శ్యామ్ దూపాటి మాట్లాడుతూ మా మూవీ టీజర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నాం. నటుడు కిరీటి దామరాజు మాట్లాడుతూ ఈ సినిమాతో ఒక టాలెంటెడ్ టెక్నీషియన్‌గా మా డైరెక్టర్ భద్రప్ప టాలీవుడ్ కు రాబోతున్నారు. నటి మోనిక మాట్లా డుతూ ఈ టీమ్‌తో కలిసి వర్క్ చేయడం బ్యూటి ఫుల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. ప్రేక్షకులకు కావాల్సినంత ఎంటర్ టైన్ మెంట్ మా మూవీలో ఉంటుంది. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ నందిని రెడ్డి రాకతో మా ఈవెంట్ ఇంకా పెద్ద ఈవెంట్ అయ్యింది. ఇలాంటి మంచి మూవీలో నాకు అవకాశం కల్పించిన డైరెక్టర్ భద్రప్పకి, ప్రొడ్యూసర్, ప్రొడ్యూసర్ జగన్మోహన్‌కి, మా వేణు ఊడుగులకి థ్యాంక్స్. హీరో అఖిల్ రాజ్ మాట్లాడుతూ ఈ రోజు మా మూవీ టీజర్ లాంఛ్ చేసి మమ్మల్ని ఎంకరేజ్ చేసిన నందిని రెడ్డికి థ్యాంక్స్ చెబుతున్నాం.ఈ టీజర్ లాగే సినిమా కూడా మీ అందరికీ బాగా నచ్చుతుం దని నమ్ము తున్నా. అనుపమని పక్కా తెలంగాణ క్యారెక్టర్‌లో చూడబో తున్నారు. డైరెక్టర్ భద్రప్ప గాజుల మాట్లా డుతూ మన ఇండస్ట్రీ బంగారం నందిని రెడ్డి మా మూవీ టీజర్ లాంఛ్‌కు పిలవగానే వచ్చారు. ఆమెకు థ్యాంక్స్ చెబుతున్నాం. నందిని చేతుల మీదుగా మా మూవీ టీజర్ లాంఛ్ కావడం సంతోషంగా ఉంది.

# నేను రెడీ' మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ : హీరో హవీష్



యంగ్ హీరో హవీష్ కథానాయకుడిగా, కమర్షియల్ హిట్ చిత్రాల దర్శకుడు త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫుల్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ' ఇప్పటికే టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్‌తో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని పెంచింది. హార్నిక్స్ ఇండియా లిలిశ బ్యానర్‌పై కోనేరు సత్యనారాయణ, నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కావ్యా థాపర్ కథానాయికగా నటిస్తున్నారు. తొలి పాట 'కొంచెం కొంచెం' కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మెరుపులే మెరుపులే సాంగ్ లాంచ్ చేశారు. డైరెక్టర్ వివి వినాయక్ ఈ ఈవెంట్ కి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హీరో హవీష్ మాటాడుతూ: 'తప్పకుండా మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుందని నమ్ముతు న్నాను. ఈ ఈవెంట్‌కు వచ్చిన డైరెక్టర్ వి.వి. వినాయక్‌కి ధన్యవాదాలు. దర్శకుడు వి.వి. వినాయక్ మాట్లాడుతూ: ఇక్కడి ఎనర్జీ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. కేఎల్ యూనివర్సిటీకి వస్తున్నప్పుడు నాకు రామోజీ ఫిల్మ్ సిటీకి వచ్చిన అనుభూతి కలిగింది. సత్యనారాయణ ని చూస్తుంటే రామోజీరావుని చూసినట్లే అనిపించింది. ఈ యూనివర్సిటీ ఎంత అద్భుతంగా ఉందో, సినిమా కూడా అంతే బాగుం టుందని నమ్ముతున్నాను. దర్శకుడు త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ: "హవీష్‌కి చాలా గ్యాప్ తర్వాత ఒక కథ నచ్చింది. అదే 'నేను రెడీ'. ఇది ఆయన రీఎంట్రీ మూవీలా, కాలర్ ఎత్తుకునే సినిమా అవుతుంది. త్వరలోనే ఈ సినిమా థియేటర్లలోకి వస్తుంది. ఈ సినిమాలో యష్ మాస్టర్‌తో ఇంట్రడక్షన్ సాంగ్ చేయించాం. 'ధమాకా'లో రవితేజ పాట ఎంత పెద్ద హిట్ అయిందో, ఈ పాట కూడా అంత పెద్ద హిట్ కావాలని

# కార్తి, ఎస్ జె సూర్య 'సర్దార్ 2' టీజర్ రిలీజ్



హీరో కార్తి తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'సర్దార్'కి సీక్వెల్ సర్దార్ 2'తో ప్రేక్షకులు ముందుకు రానున్నారు. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్2 కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్, ఐవీ ఎంటర్‌టైన్ మెంట్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ ఫిమేల్ లీడ్స్‌గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన రాగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. 'శాంతం... శాంతం... శాంతమే ప్రశాంతం... ఒక పొడుపు కథ చెబుతాను... 'అంటూ ఎస్.జే. సూర్య పవర్‌ఫుల్ వాయిస్‌తో టీజర్ ప్రారంభమవు తుంది. 'ఇద్దరు గూఢచారులు... ఒకడు తండ్రి, ఒకడు కొడుకు... వాళ్ల టార్గెట్ నేనే. ఇప్పుడు గెలవబోయేది మంచి విలనా... చెడ్డ హీరోనా?' అంటూ ఎస్.జే. సూర్య చెప్పే డైలాగ్స్ టీజర్‌కే హైలైట్‌గా నిలిచాయి. ఎస్.జే. సూర్య పాత్ర చుట్టూనే కథలో కాన్ఫ్లిక్ట్ ఉండబోతుందనే ఆసక్తిని మేకర్స్ క్రియేట్ చేశారు.టీజర్ లో ఖిసర్దార్‌ఖి ప్రపంచాన్ని భారీ స్థాయిలో ప్రజెంట్ చేశారు. విజువల్స్, యాక్షన్ సీన్స్ హాలీవుడ్ స్టైల్ ఫీల్‌ను తీసుకొస్తున్నాయి. కార్తి డబుల్ రోల్‌లో అదరగొట్టారు. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లో ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ మెస్మరైజ్ చేస్తోంది. ప్రతి షాట్‌ను స్టైలిష్‌గా డిజైన్ చేసిన తీరు టీజర్‌కు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ కూడా కీలక పాత్రల్లో కనిపించారు. సామ్ సీఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు అదనపు బలం చేకూర్చి, ప్రతి యాక్షన్ బ్లాక్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది.గ్రాండ్ విజువల్స్, రిచ్ సినిమాటోగ్రఫీ, అద్భుతమైన నిర్మాణ విలువలు సినిమాను అంతర్జాతీయ స్థాయి స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా నిలబెట్టేలా కనిపిస్తున్నాయి.

# 'చైనా పీస్' ఇక 'సీక్రెట్ సోల్జర్' సెప్టెంబర్‌లో రిలీజ్



నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ఆకట్టుకునే ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.ఇంతకుముందు 'చైనా పీస్' పేరుతో ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిత్రం, ఇప్పుడు 'సీక్రెట్ సోల్జర్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) యూ/ఏ 16+ సర్టిఫికెట్ జారీ చేసింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని 2026 సెప్టెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ రగుతు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్‌గా పనిచేశారు.

2-8Pg8exHMNWJQE:2-8Pg8exHMNWJQE.qxd 8/1/2026 11:57 PM Page 1



# అర్హత కలిగిన వయోజనులు ఓటుహక్కు కోల్పోవద్దు

## 'సర్'పై మంత్రులు పొన్నం, అజారుద్దీన్, పార్లమెంట్ ఇన్‌చార్జి మల్లు రవి సమీక్ష



శనివారం గాంధీభవన్‌లో హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో ఓటరు సవరణ ప్రక్రియపై సమీక్ష చేస్తున్న మల్లు రవి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** అర్హత కలిగిన వయోజనులు ఓటుహక్కు కోల్పోకుండా నియోజకవర్గ ఇన్‌చార్జులు, బిఎల్‌ఎలు సమన్వయంతో పని చేయాలని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పిలుపు నిచ్చారు. శనివారం గాంధీ భవన్‌లో హైదరా బాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు శాసనసభ నియోజక వర్గాల్లో ఓటరు సవరణ ప్రక్రియపై హైదరాబాద్ పార్లమెంట్ సర్ ఇన్‌చార్జి మల్లు రవి అధ్యక్షతన సమీక్ష జరిగింది. అందులో హైదరాబాద్ మంత్రి అజారుద్దీన్, పోటీ చేసిన అభ్యర్థులు, ఇతర ముఖ్య నేతలు ఓటరు సవరణపై బాధ్యతగా పాల్గొం టున్నారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పక్షాన కుటుంబ గుర్తింపు కార్డు ప్రభుత్వం జాప్యం లేకుండా ప్రారంభిం చిందని, ఇతర ఆధార పత్రాలు మాపెట్టి ఎన్యూమరేషన్ ఫారాలు నింపాలని ఆయన సూచించారు. కార్యకర్తల భాగస్వామ్యం తో అధికారులతో సహకరిస్తూ ఎన్నికల కమిషన్ చర్యలకు ప్రతిస్పందిస్తూ అర్హత ఉన్న ఏ ఒక్క ఓటు పోకుండా జాగ్రత్త గా వ్యవహరించాలని కోరారు.కొన్ని రాజకీయ పార్టీల ఉద్దేశ్యంలో ఓటు తొలగించాలని భావిస్తూ ఉండచ్చు అలాంటి వారికి అవకాశం ఇవ్వకుండా లౌకిక ఓటర్లను జాబితాలో చేరేలా చూసుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామిక పార్టీ అని అర్హత కలిగిన ఏ ఒక్క ఓటు పోకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తుందని అన్నారు. హైదరాబాద్ లో నేతలంతా ఐక్యంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ఓటు హక్కులు భంగం కలగకుండా ఉండడానికి అప్రమత్తతో వ్యవహరించాలనికోరారు.ఓటరు సవరణ ప్రక్రియ లో హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో మరింత పుంజుకోవాలని చెప్పారు. నియోజకవర్గ ఇంచార్జి లు ఎప్పటికప్పుడు బిఎల్ఏ ల సమన్వయం చేసుకుంటూ అర్హత కలిగిన ఒక ఓటు కూడా పోకుండా జాగ్రత్తగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు..ఆగస్టు 10 వ తేదీ వరకు ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసి ఆన్లైన్ అయ్యేలా చూసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. గుర్తించిన అనమాలిస్ ఓటర్ల తో మాట్లాడి వారి ఓటు ఎక్కడ ఫైనల్ చేసుకుంటారో చూసుకునేలా చర్యలు తీసుకోవాలనీ అన్నారు.




విద్వత్సభ సంహిత దశాబ్ది దీపిక ప్రత్యేక సంచికను ప్రారంభిస్తున్న అభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామీజీ, ఎం.హనుమంతరావు, చంద్రశేఖరశర్మ, వెంకటరమణశర్మ తదితరులు

## ఆగమ సలహాదారులుగా సిద్ధాంతుల సేవల వినియోగానికి కృషి

### దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు

### తెలంగాణ దశమ విద్వత్సభను ప్రారంభించిన పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 1, ప్రభాతవార్త :** వేదం, జ్యోతిషం, పంచాం గం, సిద్ధాంతం, ఆగమం, ధర్మశాస్త్ర సంప్రదాయాల పరిరక్షణకు విశేషంగా కృషిచేస్తున్న రెండురోజుల తెలంగాణ విద్వత్సభ దశాబ్ది మహోత్సవాలు శనివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. పుష్పగిరి జగద్గురు శంకరాచార్య అభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామిజీ జ్యోతిప్రకాసనంచేసి మహోత్సవాలను ప్రారం భించారు. తెలంగాణ విద్వత్సభ అధ్యక్షుడు యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి, కార్యదర్శి దివ్యజ్ఞాన సిద్ధాంతి, కోశాధికారి మరుమాముల వెంకటరమణశర్మలు విద్వత్సభ పదేళ్ల ప్రస్థానాన్ని వివరించారు. ఈ సందర్భంగా స్వామీజి కరకమలాలమీదుగా జ్యోతిష, పంచాంగ, సిద్ధాంత, ఆగమ, ధర్మశాస్త్ర అంశాలపై విద్వన్మూర్తుల పరిశోధనాత్మక వ్యాసాలతో రూపొందించిన విద్వత్సభ సంహిత దశాబ్ది దీపిక తెలంగాణ విద్వత్సభ విశిష్ట సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామిజీ అనుగ్రహభాషలో శాస్త్ర ప్రమాణాలతో పండుగలు, వ్రతాలు, ఉత్సవాల తేదీలను నిర్ణయించడం సమాజంలో సందేహాలను తొలగిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని అనేకమంది సిద్ధాంతులు, ఆగమ ధర్మశాస్త్ర పండితులు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలకు స్వచ్ఛందంగా సేవలందించడానికి సిద్ధంగా ఉన్నారని, ఆలయ ఉత్సవాలు, ప్రతిష్ఠలు, సంప్రోక్షణలు, పూజా విధానాలు, ఆగమ సంప్రదాయాలు, పండుగల నిర్వహణ వంటి అంశాలలో శాస్త్రబద్ధమైన సలహాలు అందించేందుకు వీరిని ఆగమ సలహాదారులు, ఆస్థాన సిద్ధాంతులుగా ఆలయాలవారీగా నియ మిం చాలని స్వామిజీ ప్రభుత్వానికి సూచించగా దేవాదాయ, ధర్మాదాయశాఖ కమి షనర్ ఎం.హనుమంతరావు సానుకూలంగా స్పందిస్తూ ఈ ప్రతిపాదనను తప్పక పరిశీలిస్తామని హామీనిచ్చారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ బసవరాజు శ్రీనివాస్, దేవాదాయశాఖ కమిషనర్ ఎం.హనుమంత రావు, ముఖ్యమంత్రి ప్రజావాణి నోడల్ అధికారి కె.విద్యాసాగర్, ప్రభుత్వ ఉన్నతాధికారులు, పెద్దసంఖ్యలో విద్వాంసులు పాల్గొన్నారు.

## ఆదాయంలో సరికొత్త ఆల్‌టైమ్ రికార్డు

### ఒక్క జులైలోనే రూ.77,865 కోట్ల వసూళ్లు

### 22 శాతం వృద్ధితో దేశంలోనే రెండో స్థానంలో తెలంగాణ

### వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆదాయంలో సరికొత్త ఆల్‌టైమ్ రికార్డును సృష్టించింది. జులై నెలలో రూ 77,865 కోట్ల రాబడిని సాధించి గత రికార్డులను అధిగమించింది. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎమ్. రఘునందన్‌రావు శనివారం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఒక్క నెలలో వచ్చిన గరిష్ట ఆదాయంగా కొత్త చరిత్ర నమోదు చేసిందన్నారు. దీంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో నమోదైన రూ.77,598 కోట్ల రికార్డును చెరిపేసిందని చెప్పారు. జులై 2025లో వచ్చిన వసూళ్లతో పోలిస్తే, ఈసారి అదనంగా రూ.1,241 కోట్లు సమకూరినట్లు వెల్లడించారు. ఈ ఆదాయంలో కేవలం జీఎస్టీ రూపంలోనే రూ.4,452 కోట్లు వచ్చిందని వివరించారు. గతేడాది అదే జులై నెలతో (73,638 కోట్లు)తో పోలిస్తే జీఎస్టీ వృద్ధిలో ఏకంగా 22 పెరుగదల కనిపిస్తోంది. దేశంలోనే జీఎస్టీ వృద్ధి రేటు విషయంలో హర్యానా తర్వాత తెలంగాణ రెండో స్థానంలో నిలిచినట్లు ఆయన తెలియచేశారు. అదే అఖిల భారత స్థాయిలో సగటు వృద్ధి 10 శాతం మాత్రమే ఉంది. ఇందుకు భిన్నంగా తెలంగాణలో వృద్ధి రేటు భారీగా పెరగడం వాణిజ్య పన్నుల శాఖల్లో చేపట్టిన సంస్కరణ వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. అలాగే జూలై నెలలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో సరఫరా లేకుండానే బోగస్ బిల్లులతో రూ.300 కోట్ల మేర ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ పొందేందుకు యత్నించిన 165 మంది. పన్ను చెల్లింపుదారులను గుర్తించి, వారి రిజిస్ట్రేషన్లను సస్పెండ్ చేయడం వంటి చట్టపరమైన చర్యలు చేపట్టామన్నారు. సక్రమంగా పన్ను చెల్లించే వారిని గౌరవిస్తూనే, ఉద్దేశపూర్వ కంగా పన్ను ఎగవేసే వారిపై చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా ఆర్థిక కార్యకలాపాలు పెరగడం, కొత్త పెట్టుబ డులు రావడం, కార్యకలాపాల్లో అధునాతన సాంకేతికత అమలు చేయడం, పన్ను ఎగవేతలను అరికట్టడం వల్ల ఈ రికార్డు సాధ్యమైందని తెలిపారు.

## అయోధ్య విరాళాల దోపిడీపై బిజెపిని ఎండగట్టాలి

### విహెచ్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** అయోధ్య రామాలయం విరాళాల చోరీపై వీహెచ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో శనివారం వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. భక్తులు ఇచ్చిన విరాళాలు ఎ విధంగా చోరీ జరిగిన తీరును నాటకం రూపంలో నిరసన వ్యక్తం చేశారు. కాషాయం దుస్తులు వేసుకొన్న ఒక వ్యక్తి విరాళాలు నిండిన హుండితో పరారై భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చేసిన తీరుపై ఈ నాటక ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ ఆలయాల్లో భక్తుల విరా ళాలకు భద్రత లేకుండా పోయిందనీ ఆవేదన చెందారు. అయోధ్య రామాలయం విరాళాల చోరీతో భక్తుల మనోభ ావాలు దెబ్బతిన్నాయనీ ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ ఆవరణలో విరాళాల చోరీపై రాహుల్ గాంధీ పప్పు యాదవ్ ప్రదర్శన అద్భుతంగా ఉందనీ తెలిపారు. పార్లమెంట్‌లో పప్పు యాదవ్ అయోధ్య లో జరిగిన దొంగతనం చేసిన డ్రామా సన్నివేశాలు ప్రజలకు బాగా అర్థం అయ్యాయనీ తెలిపారు.పార్లమెంట్ స్పీకర్ ఓం బీర్ల నాటకాన్ని వ్యతిరేకించారనీ ప్రజల సమస్యలు పార్లమెంటు లో చర్చ జరగలేదనీ అందుకే ఇక్కడ ఇలాంటి సన్నివేశాలు పార్లమెంట్ వెలుపల ఆవిష్కృత మవుతున్నాయని అభిప్రాయపడ్డారు. దేశ వ్యాప్తంగా అయోధ్య విరాళాల పై భక్తులు ప్రశ్నించాలనీ కోరారు .ప్రతీ గుడి ముందు భక్తులు మౌనదీక్షకు కూర్చోవాలనీ పిలుపునిచ్చారు.రాముని కి అన్యాయం జరిగిందనీ అయినా మోడీ, అమిత్ షా మాట్లాడటంలేదని విమర్శించారు.విరాళాల చోరీ అంశంపై కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు గ్రామ గ్రామన తిరిగుతా అని తెలిపారు. సిట్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పరిధిలో ఉంటుందనీ దాన్ని నమ్మలేము సిట్ పై మాకు నమ్మకం లేదనీ సిబిఐ ఎంక్వరీ కావాలనీ డిమాండ్‌చేశారు.అయోధ్య రాముని గుడి లో అన్ని రకాలుగా దొంగతనాలు జరిగాయనీ చెప్పారు. అయోధ్యలో వేసిన విరాళాలు లెక్క చెప్పడం లేదనీ రాముడి పేరుతో బిజెపి చేస్తున్న దోపిడీని ప్రజల్లో లోతుగా తోసుకెళ్లాలనీ అన్నారు.




## అడ్మిషన్ షెడ్యూల్ త్వరలోనే విడుదల

## నీట్‌లో తెలంగాణ నుంచి అర్హత సాధించిన వారి జాబితా రిలీజ్ చేసిన హెల్త్ వర్సిటీ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2026కి సంబంధించి తెలంగాణ స్టేట్ ర్యాంకులను కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ శనివారం ప్రకటించింది. నీట్‌లో అర్హత సాధించిన వారికి రాష్ట్రంలో వారు సాధించిన ర్యాంకులను హెల్త్ యూనివర్సిటీ ప్రకటించింది. 2026-27 విద్యా సంవత్సరం కోసం నీట్ యుజి-2026లో అర్హత సాధించిన తెలంగాణ అభ్యర్థుల ర్యాంకుల వారీ జాబితాను విడుదల చేసినట్టు హెల్త్ యూనివర్సిటీ ప్రకటించింది. యూనివర్సిటీ వెబ్ సైట్‌లో అభ్యర్థులు తమ రాష్ట్ర ర్యాంక్‌ను సరిచూసుకోవచ్చని, జాబితాను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన కౌన్సెలింగ్, ప్రవేశ ప్రక్రియలో పాల్గొననున్న వైద్య విద్యార్థులందరికీ వైద్య, ఆరోగ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఎక్స్ వేదిక ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి నీట్‌కి హాజరైన వారిలో అర్హత సాధించిన 38వేల మందికి స్టేట్ ర్యాంకులను హెల్త్ యూనివర్సిటీ ప్రకటించింది. నీట్ యూజీ-2026లో అర్హత సాధించిన వేలాది మంది విద్యార్థులు ఎంబీబీఎస్ అడ్మిషన్ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దేశవ్యాప్తంగా 15 శాతం అఖిల భారత కోటా (ఏఐక్యూ) సీట్ల భర్తీకి సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) త్వరలో ప్రకటించనుంది. ఆ తరువాత తెలంగాణలో 85 శాతం రాష్ట్ర కోటా సీట్ల భర్తీకి కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం (కేఎన్ఆర్ యూహెచ్ఎస్) నోటిఫికేషన్ జారీ చేయనుంది. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధిక ఎంబీబీఎస్ సీట్లు కలిగిన రాష్ట్రాల్లో ఒకటిగా ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్, కేంద్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను కలిపి ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 10 వేలకుపైగా ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉండనున్నాయి.



మస్కట్ నుంచి క్షేమంగా స్వగ్రామానికి చేరిన శంకర్

## మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో మస్కట్ నుండి క్షేమంగా స్వగ్రామానికి శంకర్

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిళ్ల గ్రామానికి చెందిన ఉప్పుల శంకర్ ఉపాధి కోసం మస్కట్ వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో సురక్షితంగా స్వగ్రామానికి చేరుకున్నాడు. గత జూలై 6న హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా నిర్మాణ సంస్థలో ఉద్యోగం కల్పిస్తామని చెప్పి శంకర్‌ను మస్కట్‌కు పంపించారు. అయితే అక్కడికి వెళ్లిన తర్వాత నిర్మాణ పనికి బదులుగా ప్యాకింగ్ పనిలో చేర్చారని, సరైన వసతి, ఆహారం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు శంకర్ తెలిపాడు. అనంతరం కంపెనీ నుంచి బయటకు వచ్చి గాబ్రా ప్రాంతంలో ఉన్న తెలుగువారి ఆశ్రయం పొందాడు. తన పరిస్థితిని గ్రామానికి చెందిన మిత్రుడు, కాంగ్రెస్ నాయకుడు శివకు తెలియజేయగా, ఆయన ద్వారా హుస్నాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్న రాజు, నాయకులు బంక చందు, వి. వెంకటరమణ, అక్కు శ్రీనివాస్‌లు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు అందించారు. ఎంబసీ అధికారులు శంకర్‌ను కలిసి వివరాలు సేకరించి, కంపెనీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేయించి స్వదేశానికి పంపించే ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో శంకర్ జూలై 31న క్షేమంగా స్వగ్రామానికి చేరుకున్నాడు. స్వగ్రామానికి చేరుకున్న అనంతరం శంకర్ మాట్లాడుతూ, తనను సురక్షితంగా భారత్‌కు తీసుకురావడంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

### టిపియుఎస్ ధర్నాలో ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంకు లక్ష్మణ్‌తో పాటు బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్.రెడ్డి, మల్క కొమురయ్య, అంజిరెడ్డిలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయుల సమ స్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారని ఆరోపించారు. పదవీ విరమణ పొందిన ఉపా ధ్యాయులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించక పోవటంతో అనేక ఆర్థిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు నిర్లక్ష్యం చేసిన తమిళనాడు, కేరళ, అసోం, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో ప్రభు త్వాలకు ఉపాధ్యాయులు బుద్ధి చెప్పారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా ఉద్యోగ ఉపాధ్యా యులను విస్మరిస్తున్న రేవంత్ ప్రభుత్వానికి కూడా అదే పరిస్థితి ఏర్ప డుతుందని హెచ్చరిం చారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సం ఘం (తపస్) రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తెల్కల పల్లి పెంటయ్య, సెక్రటరీ జనరల్ కానుగంటి హన్మంతరావు, కోశాధికారి భాస్కర్, డాక్టర్ సూరం విష్ణువర్ధన్‌రెడ్డి, పర్వతం సంధ్యారాణి, తదితరులు పాల్గొనగా, వేలాది మంది ఉపాధ్యాయులు వివిధ జిల్లాల నుంచి తరలి వచ్చారు.




ధర్నాలో డిమాండ్ల బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న టిపియుఎస్ నేతలు

## వర్సిటీల నియామకాల్లో సామాజిక న్యాయం పాటించాలి

### జెఎన్‌టియు రిజిస్టర్‌గా ప్రొ.జయలక్ష్మిని కొనసాగించాలి

### పిసిసి చీఫ్ మహేష్‌కు జాజుల శ్రీనివాస్‌గౌడ్ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని యూనివర్సిటీల నియా మకాల్లో రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించేలా చూడాలని, జేఎన టియు యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ జయలక్ష్మి మ్నే కొనసాగించాలని పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. శనివారం హైదరాబాదులోని మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బీసీ ప్రతినిధుల బృందం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేకించి విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలర్, రిజిస్టర్, రెక్టార్, డైరెక్టర్, ప్రిన్సిపల్ పోస్టుల నియామకాలలో జనాభా దామాషా ప్రకారం 60 శాతం పోస్టులను బీసీలకు కేటాయించాలని మహేష్ కుమార్ గౌడ్‌కు జాజుల శ్రీనివాస్ గౌడ్ వినతి పత్రం సమరినపంచారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన జరిగిన తర్వాత కులాల లెక్కల దామాషా ప్రకారం అన్ని రంగాలలో వాటా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ, అవి అమలుకు నోచుకోవడం లేదన్నారు. పైగా అక్కడో ఇక్కడో అవకాశాలు దొరికిన బీసీలను ఎలాంటి కారణాలు లేకుండా తొలగించాలని కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.

## పోటీ పరీక్షలపై మాట్లాడే అర్హత కెటిఆర్‌కు లేదు

### మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనీల్




**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** పోటీ పరీక్షలపై మాట్లాడే అర్హత కెటిఆర్‌కు లేదని, ఆత్మహత్య చేసుకొన్న ప్రవళిక కుటుంబాన్ని అవహేళన చేసింది కెటిఆరే అని మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనీల్ అన్నారు. గాంధీ భవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి కావాలంటే పోటీ పరీక్షలు రాయాలా? ఇంటర్వ్యూకు అటెండ్ అయితేనే సిఎం అవ్వాలా అని ప్రశ్నించారు. పోటీ పరీక్షల గురించి మాట్లాడే కనీస అర్హత కెటిఆర్ కు ఉందా? నీ హాయాంలో పేపర్ లీక్‌లకు నువ్వు బాధ్యత ఎందుకు వహించ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక కుంటుంబాన్ని అవహేళన చేసింది కెటిఆర్ కాదా. నీ సొంత చెల్లి చేస్తున్న ఆరోపణలకు సమాచారం చెప్పు కెటిఆర్ అని సవాల్ విసిరారు..బాసర ఐఐటీ క్యాంపస్ ను సర్వనాశనం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆరోపించారు. ఇంజి నీరింగ్ విద్య స్కిల్స్‌లో మన విద్యార్థులు వెనకబడ్డారని మాత్రమే సీఎం అన్నారనీ అన్నారు. విద్యా వ్యవస్థను బిఆర్ఎస్ నిర్వీర్యం చేసిందనీ మేము సంస్కరణలు తీసుకొస్తుంటే విమర్శలా అని ఆవేదన చెందారు. విద్యార్థులకు చేసిన అన్యాయానికి కెటిఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఇంటర్ అడ్మిషన్ల గడువు 15 వరకు పెంపు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూని యర్ కాలేజీల్లో 2026-27 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రంలో చేరడానికి గడువును మరోసారి పొడిగించారు. ఈ నెల 15 వరకు అడ్మిషన్ల స్వీకరణకు తుది గడువుగా ఇంటర్ బోర్డు ప్రకటించింది. జూనియర్ కాలేజీల్లో జనరల్, వొకేషనల్ విభాగాలలో రెండేళ్ల ఇంటర్మీ డియట్ కోర్సు ను అందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్, కోపరేటీవ్, టి.జి. రెసిడెన్షియల్, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్, బి.సి. సంక్షేమ రెసిడెన్షియల్, మైనారిటీ రెసిడెన్షియల్, కె.జి. బి.వి, టి.జి. మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలు, కాంపోజిట్ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ 2026-27 విద్యా సం వత్సరానికి ఇంటర్ అడ్మిషన్లకు ఈ నెల 15 వరకు అవకాశం కల్పించాలని ఇంటర్ బోర్డు సెక్రటరీ శనివారం ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడతలో భాగంగా మే 8 నుంచి 31 వరకు దరఖాస్తులను స్వీకరిం చారు. తరగతులను జూన్ 1 నుంచి ప్రారంభించారు. మొదటి విడత అడ్మి షన్ల ప్రక్రియను జూన్ 3)తో ముగించారు. జులై 1 నుంచి రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను 31 వరకు పొడిగించారు. ఇపుడు మరోసారి అడ్మిషన్ల గడువును పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అడ్మిషన్ల సందర్భంగా ప్రిన్సిపాళ్లు ఇంటర్నెట్ మార్క్స్ మెమోల ఆధారంగా తాత్కాలిక ప్రవేశాలు కల్పించడానికి అనుమతి ఇచ్చారు. మొదటివిడతలో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 82వేల మంది చేరినట్టు తెలిసింది.




ఐఎస్‌డబ్ల్యు అదనపుఎస్‌పి ప్రకాశ్‌రావు పదవీవిరమణ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానిస్తున్న ఒఎస్‌డి కమలాసన్‌రెడ్డి

## ఐఎస్‌డబ్ల్యు అదనపుఎస్‌పి ప్రకాశ్‌రావు పదవీవిరమణ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో కీలకమైన ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యు)లో సుదీర్ఘకాలంపాటు పనిచేసిన అదనపు ఎస్‌పి ప్రకాశ్‌రావు శనివారం పదవీవిరమణ చేశారు. ఈ సందర్భంగా కమాండ్ కంట్రోల్‌లో జరిగిన కార్యక్రమంలో ఐఎస్‌డబ్ల్యు ఒఎస్‌డి కమలాసన్ రెడ్డి ఆయనను సన్మానించారు. అనంతరం కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ ఐఎస్‌డబ్ల్యు వంటి కీలకమైన విభాగంలో ప్రకాశ్‌రావు చాలాకాలంపాటు పనిచేసి సమర్థవంతంగా సేవలందించారని కొనియాడారు. విధినిర్వహణలో ప్రకాశ్‌రావు ఎంతో అంకితభావంతో ఉండేవారని ఆయన కొనియాడారు. ఎన్నో క్లిష్ట సందర్భాల్లో ఆయన ధైర్యంగా ఉన్నారని ఒఎస్‌డి తెలిపారు. పోలీసు శాఖలో క్రమశిక్షణ కలిగిన అధికారుల్లో ప్రకాశ్‌రావు ఒకరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్‌పి చక్రవర్తిసహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యలో లక్ష్యాల సాధనకు జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

## పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్‌నికోలస్ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** 2026-27 విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యా శాఖలో అనుకున్న లక్ష్యాలను సాధించడం కోసం జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. జిల్లాలకు నియమించ బడిన ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఆయా జిల్లాలను పర్యటించి, పరిశీలన జరిపి తగిన నివేదికలను ఎప్పటికప్పుడు విద్యా శాఖ కార్యదర్శికి సర్పించాలని పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యా శాఖ కార్యదర్శి జులై 25న ఎస్‌సీఈఆర్‌టీలో పాఠశాల విద్యాశాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు నిర్దేశిత కాలపరిమితిలోగా లక్షి త ఫలితాలను సాధించేందుకు క్షేత్రస్థాయిలో పాఠశాల విద్యాశాఖ కింద ఉన్న అన్ని కార్యకలాపాల అమలును క్షేత్రస్థాయి అధికారులతో కలిసి క్రమం తప్పకుండా పర్యవేక్షి ం చడానికి, సమీక్షి ంచడానికి జిల్లాలకు ప్రత్యేక అధికా రులను నియమించడం జరిగిందని పేర్కొన్నారు.

అధికా రులు క్రమం తప్పకుండా జిల్లాలను క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షలు జరిపి అందుకు తగిన నివేదికలను ఎప్పటికప్పుడు విద్యాశాఖ కార్యదర్శికి సమర్పించాలని సూచించారు. పాఠశాల విద్యలోని అడిషనల్ డైరెక్టర్ల స్థాయి నుంచి జేడీలు, ఆర్‌జేడీల వరకు పలువురి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు.

**జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులు**

హైదరాబాద్ -ఎం. రాధా రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి- రమణ కుమార్, మహబూబాబాద్-ఎస్. విజయలక్షి మ్ బాయి, మహబూబ్‌నగర్, వనపర్తి-ఎస్. శ్రీనివాస చారి, సంగారెడ్డి- జి. రమేష్, రంగారెడ్డి - కె. లింగయ్య, యాదాద్రి భువనగిరి -కె. సత్యనారాయణ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి - శ్రీనివాస్ రెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి - పి. రాజీవ్, వికారాబాద్, నారాయణపేట్ -ఎం. సోమిరెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ -పి. మదన్ మోహన్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ - ఎ. ఉషారాణి, జనగాం, సూర్యాపేట, నల్గొండ -బి. వెంకట నరసమ్మ, ములుగు, హనుమకొండ -జనార్ధన్ రావు, నిర్మల్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల -నాంపల్లి రాజేష్, కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట- పి. రేవతి రెడ్డి, జోగులాంబ గద్వాల్, నాగర్‌కర్నూల్ -మీరాజుల్లా ఖాన్‌లను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ప్రత్యేక అధికారులు విద్యార్థుల నమోదు, జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలు, డ్రాప్‌బాక్స్ విద్యార్థుల స్థితి, ఎఫ్‌ఎల్ఎన్ కార్యక్రమం, ఏఎక్స్ఎల్ ల్యాబ్స్, ప్రీప్రైమరీ విద్య, ఉపాధ్యాయ శిక్షణ, ఎఫ్ఆర్ఎస్, అపార్ అండ్ ఆధార్, పీఎంశ్రీ కార్యక్రమాలు, భవిత కేంద్రాలు, పాఠ్య పుస్త కాలు, నోట్‌బుక్స్ పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, అల్పాహారం, పాల పంపిణీ, సెంట్రలైజ్డ్ కిచెన్లు, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాలు, తెలంగాణ ఓపెన్ స్కూల్స్, ఉల్లాస్ (వయోజన విద్య), సమగ్ర శిక్ష సివిల్ వర్క్స్‌లను ప్రత్యేక అధికారులు తమ జిల్లాల్లో క్రమం తప్పకుండా